www.aakshitha.com

People's voice

# ఆక్షిత

జాతీయ దినపత్రిక

AKSHITHA NATIONAL DAILY

AKSHITHA TV
ప్రతిక్షణం... ప్రజాపక్షం

epaper.aakshitha.com

akshithanews    akshithatelugudaily

గురువారం 10, జూలై 2025 | సంపుటి : 15 సంచిక : 247 | పేజీలు : 8 , + ట్యాబ్ 8 వెల :రూ.5.00 | Nalgonda, Ranga Reddy, Hyderabad, Khammam, Warangal, Mahabub Nagar, Karim Nagar, Amaravathi, Uttarandhra | చీఫ్ ఎడిటర్ : యం.దాస్



9493408587
AKNR'S Technologies
Software Training with Placement
#109 1st Floor, Annapurna Block, Adithya Enclave, Ameerpet, Hyderabad.
E-mail: aknrstek2021@gmail.com
Data Science/AI | Agents-AI | Service Now
Data analytics/Ai | Agentic-AI | SAP FI/CO
Gen-AI | SQL DBA / Power Bi | Devops, AWS, Azure




# తెలంగాణ హక్కులను తాకట్టు పెట్టం

- ములాఖత్‌లతో కృష్ణా జలాల వాటాకు తిలోదకాలు
- జగన్‌తో అంటకాగి ప్రయోజనాలు దెబ్బతీసిన కేసీఆర్
- బేసిన్లు లేవు..భేషజాలు లేవంటూ కొంపముంచిన గులాబీ బాస్
- ఉత్తమ్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్‌లో సిఎం రేవంత్ వ్యాఖ్యలు
- పదేళ్లలో ప్రాజెక్టులు పూర్తి చేయకపోవడంతోనే సమస్యలన్న ఉత్తమ్

వివరాలు 2లో..



గత పదేళ్లలో కేసీఆర్ అనుసరించిన విధానాల వల్ల తెలంగాణకు నీటి వాటాల్లో తీరని నష్టం జరిగిందని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. కేసీఆర్ నిర్ణయాలు కృష్ణా పరివాహక ప్రాంతాల రైతులకు మరణ శాసనంగా మారాయి. జగన్‌తో అంటకాగడం వల్ల పరయోజనాలు దెబ్బతీసారని అన్నారు. మాజీ సీఎంలు కేసీఆర్, జగన్ అనుబంధం ఎలాంటిదైనా తెలంగాణకు తీరని నష్టం జరిగిందని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. తెలంగాణ ప్రజలకు మరణశాసనం రాసే అధికారం కేసీఆర్‌కు ఎవరూ ఇవ్వలేదని చెప్పారు. గత ప్రభుత్వం వాదించి ఉంటే హైదరాబాద్‌కు తాగునీరు సాధించేవాళ్లమని అన్నారు.





# నేనూ కష్టపడి చదివి పైకి వచ్చా

మీరూ తల్లిదండ్రులకు పేరు తెండి
పుట్టినరోజు సందర్భంగా విద్యార్థులకు సైకిళ్లు పంపిణీ
మోడీ గిఫ్ట్ అని పేర్కొన్న కేంద్రమంత్రి బండి సంజయ్

వార్త 2లో

# నమీబియా పర్యటనలో మోడీ

ఆ దేశ అత్యున్నత పురస్కారం ప్రదానం

2





వార్త 2లో

# పారదర్శకంగా మైనింగ్ ప్రక్రియ

మైనింగ్ ఆదాయంపై పూర్తి అకౌంటబులిటీ
కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి వ్యాఖ్య

# ఫలించిన రేవంత్ కృషి

## యూరియా సరఫరాకు ఒకే

న్యూఢిల్లీ, అక్షిత ప్రతినిధి :

యూరియా కోటా పెంచాలని ఇటీవల ఢిల్లీ పర్యటనలో తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి చేసిన విజ్ఞప్తిపై కేంద్ర ప్రభుత్వం సానుకూలంగా స్పందించింది. ఎరువుల కొరత లేకుండా రాష్ట్రానికి సహకరిస్తామని తెలిపింది. ఈ మేరకు రాష్ట్ర అవసరాల మేరకు ఎరువులను సరఫరా చేయాలని కేంద్ర రసాయనాలు, ఎరువుల శాఖ మంత్రి జేపీ నడ్డా ఆదేశాలు జారీ చేశారు. యూరియాను సాగేతరాలకు మళ్లించకుండా చూడాలన్నారు. అన్ని జిల్లాలకు యూరియా పంపిణీ చేసేలా చూడాలని సూచించారు. అలాగే, రాష్ట్రంలో యూరియా వినియోగం పెరగడంపైనా నడ్డా ఆందోళన వ్యక్తం చేశారు. 2024–25లో యాసంగిలో యూరియా అమ్మకాలు 21శాతం పెరిగాయన్న ఆయన.. సేంద్రియ సాగు ప్రోత్సాహానికి కేంద్రం సహకారం అందిస్తుందన్నారు. ప్రణామ్ పథకం ద్వారా రాష్ట్రాలకు ప్రోత్సాహకాలు ఉంటాయని చెప్పారు. రైతులను ఈ దిశగా చైతన్యం చేయాలన్నారు. సేంద్రియ ఎరువుల ద్వారా సాగు విస్తీర్ణం పెరగాల్సి ఉందన్నారు. రసాయన ఎరువుల వాడకం తగ్గాల్సిన అవసరం ఉందన్నారు. అతిగా యూరియా వాడకం కూడా అనర్థాలకు దారి తీయగలదన్నారు.



# ప్రకృతి వ్యవసాయం మేలు

రాజకీయాల నుంచి తప్పుకున్నాక అదే నా ప్రాధాన్యం
హోంమంత్రి అమిత్ షా ఆసక్తికర వ్యాఖ్యలు

రాజకీయాల నుంచి తప్పుకున్నాక ఆధ్యాత్మికకార్యక్రమాలతో పాటు, ప్రకృతి వ్యవసాయంతో కాలం గడుపుతానని కేంద్ర హోం మంత్రి అమిత్ షా కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రజా జీవనం నుంచి వైదొలిగిన అనంతరం భవిష్యత్ ప్రణాళికపై స్పష్టత ఇచ్చారు. వేదాలు, ఉపనిషత్తులు చదవడంతో పాటు– ప్రకృతి వ్యవసాయంపై దృష్టిపెడతానని చెప్పారు.

2



# నేనూ కష్టపడి చదవి పైకి వచ్చా

### మీరూ తల్లిదండ్రులకు పేరు తెండి

### పుట్టినరోజు సందర్భంగా విద్యార్థులకు సైకిళ్లు పంపిణీ

### మోదీ గిఫ్ట్ అని పేర్కొన్న కేంద్రమంత్రి బండి సంజయ్

**కరీంనగర్ అక్షిత ప్రతినిధి :**

తల దించుకుని చదవండి.. తలెత్తుకునే స్థాయికి చేరండి అని విద్యార్థులను ఉద్దేశించి కేంద్రమంత్రి బండి సంజయ్ అన్నారు. మీ తల్లిదండ్రుల కష్టాన్ని గుర్తు పెట్టుకోండి, మీరు చదువులో పైకి వెళ్లాలి. నేనంటే అభిమానించే పిల్లలే నా గెలుపుకు ప్రధాన కారణం. 50 శాతం ఓట్లు వారి వల్లే వచ్చాయి. పిల్లలపై మీరు చూపుతున్న ప్రేమకి నేను ఏం ఇచ్చినా రుణం తీరదని తెలిపారు. కేంద్ర మంత్రి బండి సంజయ్ పుట్టినరోజు సందర్భంగా కరీంనగర్ అంబేద్కర్ స్టేడియంలో సైకిళ్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ప్రభుత్వ పాఠశాలల్లో 10వ తరగతి విద్యార్థులకు ఉచితంగా సైకిళ్లు పంపిణీ చేశారు. దేశ ప్రధాని నరేంద్ర మోదీ స్ఫూర్తిని తెలుపుతూ ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి బండి సంజయ్ మాట్లాడుతూ.. ఈ సైకిళ్లు మోదీ ఇస్తున్న గిఫ్ట్ అన్నారు.విద్యారంగానికి ఎనలేని ప్రాధాన్యతనిస్తున్న మోదీ సర్కార్ కు ఇది చిన్న ఉదాహరణ అని తెలిపారు. అలాగే, నేను మీలాగే పేదరికం నుంచి వచ్చిన వాడినే.. తిండికి ఇబ్బందులు పడ్డ రోజులు నాకు ఉన్నాయి. కానీ, మా తల్లిదండ్రులు ఎంతో కష్టపడి మమ్మల్ని ఈ స్థాయికి తీసుకువచ్చారని భావోద్వేగం చెందారు. బండి సంజయ్ తమ ఎంపీ పదవిలో ఉన్నంత కాలం ప్రతి ఏటా టెన్త్ పిల్లలకు సైకిళ్లు అందిస్తానని హామీ ఇచ్చారు. అంతేకాదు, త్వరలోనే ప్రతి విద్యార్థికి 'మోదీ కిట్'ను అందిస్తానని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ.. సైకిల్ అనేది సెల్ఫ్ కాన్ఫిడెన్స్ కు ప్రతీక అని పేర్కొన్నారు. ఇక కార్యక్రమంలో కేంద్ర మంత్రిని ఎమ్మెల్సీ కొమరయ్య ఘనంగా సత్కరించారు. రాబోయే నెల రోజుల్లోనే కరీంనగర్ పార్లమెంట్ పరిధిలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు సైకిళ్ల పంపిణీ పూర్తి చేయనున్నట్లు- బండి సంజయ్ తెలిపారు.

# పారదర్శకంగా మైనింగ్ ప్రక్రియ

### మైనింగ్ ఆదాయంపై పూర్తి అకౌంటబులిటీ

### కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి వ్యాఖ్య

**న్యూఢిల్లీ, అక్షిత ప్రతినిధి :**

ప్రధానమంత్రి నరేంద్రమోదీ తీసుకున్న చర్యల ద్వారా మైనింగ్ పక్రియ మొత్తం పారదర్శకంగా జరుగుతోందని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి వ్యాఖ్యానించారు. మైనింగ్ ద్వారా వచ్చే ప్రతి పైసకు అకౌంటబిలిటీ ఉంటుందని ఉద్ఘాటించారు. గతంలో ఇల్లీగల్ మైనింగ్ జరిగేదని విమర్శించారు. బుధవారం ఢిల్లీలో డిస్టిక్ మినరల్ ఫౌండేషన్ వర్క్‌షాప్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కేంద్రమంత్రి కిషన్ రెడ్డి హాజరయ్యారు. ఈ వర్క్‌షాప్‌లో దేశవ్యాప్తంగా గనులు ఉన్న జిల్లాల కలెక్టర్లు, ఆయా రాష్ట్రాల గనుల శాఖ అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కిషన్‌రెడ్డి మీడియాతో మాట్లాడారు. మైనింగ్ ద్వారా రాష్ట్ర ప్రభుత్వాలకు ఆదాయం పెరుగుతోందని చెప్పుకొచ్చారు. మైనింగ్ మంత్రిత్వ శాఖ ద్వారా డిస్టిక్ మినరల్ ఫౌండేషన్ ఏర్పాటు- చేశామని వెల్లడించారు. డిస్టిక్ మినరల్ ఫౌండేషన్‌కు వచ్చే ఫండ్ మైనింగ్ ప్రభావిత ప్రాంతాల్లో అభివృద్ధి కోసం ఉపయోగిస్తామని వివరించారు. డిస్టిక్ మైనింగ్ ఫౌండేషన్‌కు కలెక్టర్లు చైర్మన్లుగా వ్యవహరిస్తారని తెలిపారు కిషన్‌రెడ్డి. మూడు రోజుల క్రితం వరకు తెలంగాణలో కూడా మంత్రులే డిస్టిక్ మైనింగ్ ఫౌండేషన్‌కు చైర్మన్లుగా ఉండేవారని కిషన్‌రెడ్డి గుర్తుచేశారు. తెలంగాణ ప్రభుత్వం డిస్టిక్ మైనింగ్ ఫౌండేషన్‌కు కలెక్టర్లను చైర్మన్లుగా నియమిస్తూ ఆదేశాలు ఇచ్చిందని తెలిపారు. డీఎంఎఫ్‌లో ఎమ్మెల్యేలు, ఎంపీలు భాగస్వాములుగా ఉంటారని స్పష్టం చేశారు. మైనింగ్ ప్రాంతాల అభివృద్ధిలో కీలక పాత్ర కలెక్టర్లదేనని ఉద్ఘాటించారు. డిస్టిక్ మినరల్ ఫౌండేషన్ స్థాపించి పదేళ్లు అయ్యిందని కిషన్‌రెడ్డి పేర్కొన్నారు.

# నమీబియా పర్యటనలో మోదీ

### ఆ దేశ అత్యున్నత పురస్కారం ప్రదానం

**న్యూఢిల్లీ, అక్షిత ప్రతినిధి :**

నమీబియా పర్యటనలో భాగంగా ప్రధాని నరేంద్ర మోదీ ఆ దేశ అత్యున్నత పౌర పురస్కారాన్ని అందుకున్నారు. 'ఆర్డర్ ఆఫ్ ది మోస్ట్ ఏన్షియంట్ వెల్‌విట్షియా మిరాబిలిస్' పురస్కారాన్ని



నమీబియా అధ్యక్షురాలు నెతుంబో నంది-ద్వైత్వా బుధవారం ప్రధాని మోదీకి అందజేశారు. ఈ అవార్డు అందుకున్న తొలి భారతీయ నేత మోదీ కావడం విశేషం. 2014లో అధికారం చేపట్టినప్పటి నుంచి మోదీకి ఇది 27వ అంతర్జాతీయ పురస్కారం. ఐదు దేశాల పర్యటనలో భాగంగా చివరిదైన నమీబియాలో ప్రధాని మోదీ ప్రస్తుతం పర్యటిస్తున్నారు. ప్రధాని హోదాలో ఆ దేశాన్ని సందర్శిస్తుండటం ఇదే మొదటిసారి. ఇక్కడ పర్యటిస్తున్న మూడో భారత ప్రధాని కూడా ఆయనే. ఈ క్రమంలోనే నమీబియా అధ్యక్షురాలితో ద్వైపాక్షిక చర్చలు నిర్వహించారు. ఆరోగ్య సంరక్షణ, ఇంధనం తదితర రంగాల్లో సహకారాన్ని బలోపేతం చేసుకునేందుకు ఇరుదేశాలు నాలుగు ఒప్పందాలపై సంతకం చేశాయి. ఈ నెల 2 నుంచి ప్రధాని మోదీ ఐదు దేశాల పర్యటన ప్రారంభించిన విషయం తెలిసిందే. ఇప్పటికే ఘనా, ట్రినిడాడ్ అండ్ టొబాగో, అర్జెంటీనా, బ్రెజిల్ దేశాల్లో పర్యటించారు. ద్వైపాక్షిక భాగస్వామ్యాన్ని పెంపొందించేందుకు ఆయా దేశాల నేతలతో చర్చలు జరిపారు. బ్రెజిల్‌లోని రియో వేదికగా నిర్వహించిన బ్రిక్స్ సదస్సులో పాల్గొన్నారు. ప్రస్తుత పర్యటనలో అర్జెంటీనా మినహా మిగతా నాలుగు దేశాల అత్యున్నత పురస్కారాలను అందుకోవడం విశేషం.



# తెలంగాణ హక్కులను తాకట్టు పెట్టం

### ములాఖత్‌లతో కృష్ణా జలాల వాటాకు తిలోదకాలు

### జగన్‌తో అంటకాగి ప్రయోజనాలు దెబ్బతీసిన కేసీఆర్

### బేసిన్లు లేవు..భేషజాలు లేవంటూ కొంపముంచిన గులాబీ బాస్

### ఉత్తమ్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్‌లో సిఎం రేవంత్ వ్యాఖ్యలు

### పదేళ్లలో ప్రాజెక్టులు పూర్తి చేయకపోవడంతోనే సమస్యలన్న ఉత్తమ్

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**



గత పదేళ్లలో కేసీఆర్ అనుసరించిన విధానాల వల్ల తెలంగాణకు నీటి వాటాల్లో తీరని నష్టం జరిగిందని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. కేసీఆర్ నిర్ణయాలు కృష్ణా పరివాహక ప్రాంతాల రైతులకు మరణ శాసనంగా మారాయి. జగన్‌తో అంటకాగడం వల్ల పరయోజనాలు దెబ్బతీసారని అన్నారు. మాజీ సీఎంలు కేసీఆర్, జగన్ అనుబంధం ఎలాంటిదైనా తెలంగాణకు తీరని నష్టం జరిగిందని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. తెలంగాణ ప్రజలకు మరణశాసనం రాసే అధికారం కేసీఆర్‌కు ఎవరూ ఇవ్వలేదని చెప్పారు. గత ప్రభుత్వం వాదించి ఉంటే హైదరాబాద్‌కు తాగునీరు సాధించేవాళ్లమని అన్నారు. కృష్ణా జలాల అంశంపై మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఇచ్చిన పవర్ పాయింట్ ప్రజంటేషన్‌కు సీఎం హాజరై మాట్లాడారు. బేసిన్లు లేవు.. భేషజాలు లేవని కేసీఆర్ గతంలో అన్నారు. గోదావరి నుంచి 3వేల టీఎంసీలు సముద్రంలో కలుస్తున్నాయని చెప్పారు. గోదావరి, కృష్ణా, పెన్నా బేసిన్ వరకు నీళ్లు తరలించు కోవచ్చన్నారు. రాయలసీమను రతనాల సీమ చేస్తామన్నారు. జగన్‌కు సూచనలతో పాటు టెండర్లు, జీవోలు ఇచ్చేలా సహకరించారు. ఉమ్మడి కోటా నుంచి హైదరాబాద్‌కు తాగునీరు జలాలను వేరు చేయాల్సి ఉంది. మిగిలిన జలాలను పరివాహక ప్రాంతాలకు పంపకాలు చేసి ఉంటే బాగుండేది. తుంగభద్ర, కృష్ణా, బీమా జలాలు తొలుత గద్వాలకు వస్తాయి. తెలంగాణకు వచ్చిన వెంటనే ఒడిసి పట్టుకోవాల్సి ఉంది. వెంటనే పాలమూరు-రంగారెడ్డి, నల్గొండ ఇతర ప్రాంతాలకు తరలించాలి. తెలంగాణ వదిలితేనే ఏపీ ప్రాజెక్టులకు నీళ్లు వెళ్తాయి. రాష్ట్రానికి వచ్చినప్పుడు వదిలేసి ఏపీ నుంచి తిరిగి వచ్చాక చివరకు తీసుకునేలా చేశారు. రాయలసీమకు వెళ్లిన జలాలను ఏపీ ఒడిసి పట్టుకుంటోంది. జూరాల నుంచే తెచ్చుకుంటే ఏపీ జలాలను కొల్లగొట్టే అవకాశం ఉండేది కాదు. ప్రాజెక్టుల్లో రాష్ట్రానికి వాటా వస్తే తక్కువ ధరకు విద్యుత్ దక్కేదని రేవంత్‌రెడ్డి అన్నారు. గత పదేళ్లలో కొన్ని ప్రాజెక్టుల నిర్మాణం పూర్తి చేసి ఉంటే కృష్ణా జలాల్లో తెలంగాణకు న్యాయం జరిగేదని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. కానీ, గత ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించిందని విమర్శించారు. ఈ మేరకు రాష్ట్రంలోని నీటిపారుదల ప్రాజెక్టుల అంశంపై ప్రజాప్రతినిధులకు ప్రజాభవన్‌లో మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి పవర్‌పాయింట్ ప్రజెటేషన్ ఇచ్చారు. దీనికి సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ- సీఎం భట్టి విక్రమార్క, పలువురు మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఇతర ప్రజాప్రతినిధులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఉత్తమ్ మాట్లాడుతూ.. 1976లో బచావత్ ట్రైబ్యునల్ నీటి కేటాయింపులు చేసింది. మూడు రాష్ట్రాలకు 2130 టీఎంసీలు కేటాయించింది. ఉమ్మడి ఏపీ 811, కర్ణాటక 734, మహారాష్ట్రకు 585 టీ-ఎంసీలు కేటాయించింది. బచావత్ ట్రిబ్యునల్ తర్వాత కేంద్రం ఆమోదం లేకుండా ఉమ్మడి ఏపీలో ప్రాజెక్టులు చేపట్టారు. ఎస్ఎల్‌బీసీ, కల్వకుర్తి, నెట్టెంపాడు, డిండి, పాలమూరు-రంగారెడ్డి, కోయిల్‌సాగర్, క్యూసెక్కులకు పెంచారు. 2017లో రాయలసీమకు రోజూ 1.09 టీఎంసీలు తీసుకొనే సామర్థ్యాన్ని ఏపీ పెంచుకుందని ఉత్తమ్ అన్నారు. 2020లో పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ సామర్థ్యాన్ని 44వేల నుంచి 92వేల క్యూసెక్కులకు ఏపీ పెంచుకుంది. జగన్ హయాంలో గోదావరి, కృష్ణా జలాలపై ప్రగతి భవన్‌లో చర్చించారు. శ్రీశైలం నుంచి ఏపీకి అక్రమంగా కృష్ణా జలాల తరలింపునకు పునాదులు పడ్డాయి.







బీమా ప్రాజెక్టులు చేపట్టారు. ఉమ్మడి ఏపీలో 261 టీ-ఎంసీలతో ప్రాజెక్టులు చేపట్టినా పూర్తి చేయలేదు. ఈ ప్రాజెక్టులు గత పదేళ్లలో పూర్తి చేసి ఉంటే కృష్ణా జలాల్లో న్యాయం జరిగేదన్నారు. ఆల్మట్టి ప్రాజెక్టుపై ఉమ్మడి ఏపీ హయాంలో సుప్రీంకోర్టులో కేసు వచ్చింది. తెలంగాణకు 575 టీఎంసీలు ఇవ్వాలని బ్రిజేశ్‌కుమార్ ట్రైబ్యునల్ ముందు వాదనలు వినిపించాం. ఏపీకి 236 టీఎంసీలు ఇవ్వాలని - ట్రైబ్యునల్ ముందు తెలంగాణ వాదించింది. గత ప్రభుత్వం ఏపీకి 512, తెలంగాణకు 299 టీ-ఎంసీలు చాలని చెప్పింది. 2016లో అపెక్స్ కౌన్సిల్‌కు 66:34 శాతంపై లిఖితపూర్వకంగా రాసి ఇచ్చారు. 2025 మార్చిలో తెలంగాణకు 71శాతం కృష్ణా జలాలు ఇవ్వాలని లేఖ రాశాం. తెలంగాణ వచ్చిన తర్వాత కృష్ణా జలాల్లో ఎక్కువ అన్యాయం జరిగింది. మల్యాల సామర్థ్యాన్ని 3850 నుంచి 6300 రాయలసీమ లిఫ్ట్ పూర్తయితే శ్రీశైలం, సాగర్ అవసరాలపై వినాశన ప్రభావం ఉంటు-ంది. నాగార్జునసాగర్ ఆయకట్టు- పూర్తిగా ఎడారిగా మారే ప్రమాదం ఉంది. 2020లో ఏపీకి మేలు చేసేలా కుట్ర పూరిత చర్యలు చేపట్టారు. అపెక్స్ కౌన్సిల్ భేటీ-ని గత ప్రభుత్వం కుట్రపూరితంగా వాయిదా వేసింది. రాయలసీమ లిఫ్ట్ -టె-ండర్లు పూర్తయ్యాక అపెక్స్ కౌన్సిల్ భేటీ-కి హాజరయ్యారు. అపెక్స్ కౌన్సిల్ భేటీ-వాయిదా వేయక ముందే హాజరైతే బాగుండేది. రాయలసీమ టెండర్లపై కేంద్రం స్టే విధించేలా చర్యలు ఉండేవేమో. రాయలసీమ లిఫ్ట్ -టె-ండర్ల పక్రియ పూర్తికి గత ప్రభుత్వం సహకరించింది. 2019కి ముందే పాలమూరు పూర్తి చేసి ఉంటే రాష్ట్రానికి న్యాయం జరిగేదని ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు.


# పక్కృతి వ్యవసాయం మేలు

### రాజకీయాల నుంచి తప్పుకున్నాక అదే నా ప్రాధాన్యం

### హోంమంత్రి అమిత్ షా ఆసక్తికర వ్యాఖ్యలు

**న్యూఢిల్లీ, అక్షిత ప్రతినిధి :**

రాజకీయాల నుంచి తప్పుకున్నాక ఆధ్యాత్మికకార్యక్రమాలతో పాటు, ప్రకృతి వ్యవసాయంతో కాలం గడుపుతానని కేంద్ర హోం మంత్రి అమిత్ షా కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రజా జీవనం నుంచి వైదొలిగిన అనంతరం భవిష్యత్ ప్రణాళికపై స్పష్టత ఇచ్చారు. వేదాలు, ఉపనిషత్తులు చదవడంతో పాటు- ప్రకృతి వ్యవసాయంపై దృష్టిపెడతానని చెప్పారు. గుజరాత్, మధ్యప్రదేశ్, రాజస్థాన్ రాష్ట్రాల సహకార సంఘాల మహిళలతో మాట్లాడుతూ పలు ఆసక్తికర విషయాలు పంచుకున్నారు. రిటైర్మెంట్ తర్వాత వేదాలు, ఉపనిషత్తులు చదవడంతోపాటు-, ప్రకృతి వ్యవసాయానికే సమయాన్ని కేటాంచాలని నిర్ణయించుకున్నా. రసాయన ఎరువులతో పండించే పంటలతో వివిధ ఆరోగ్య సమస్యలు వచ్చే ప్రమాదం ఉంది. ప్రకృతి వ్యవసాయం వల్ల ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయి. శరీరాన్ని వ్యాధులకు దూరంగా ఉంచడంతోపాటు- వ్యవసాయ ఉత్పాదకతను పెంచుతుందని అమిత్ షా పేర్కొన్నారు. సహకార శాఖ మంత్రిగా తన ప్రయాణం ఎంతో అద్భుతంగా ఉందని



అమిత్ షా పేర్కొన్నారు. హోంశాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టినప్పుడు ముఖ్యమైన శాఖ ఇచ్చారని అందరూ అన్నారు. కానీ, సహకారశాఖ మంత్రి బాధ్యతలు అప్పగించినప్పుడు మాత్రం.. హోంశాఖ కంటే పెద్ద శాఖ ఇచ్చారని నేను భావించా. ఎందుకంటే ఈ శాఖ దేశంలోని రైతులు, పేదలు, గ్రామాలు, పశుసంపద కోసం పనిచేస్తుందని కేంద్ర మంత్రి వివరించారు.

# ఎస్ఆర్‌హెచ్, హెచ్‌సీఏ వివాదంలో బిగ్ ట్విస్ట్

### హెచ్‌సీఏ ప్రెసిడెంట్

### జగన్మోమన్రావు అరెస్ట్

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

ఎస్ఆర్‌హెచ్, హెచ్‌సీఏ వివాదంలో బిగ్ ట్విస్ట్ నెలకొంది. సీఐడీ హెచ్‌సీఏ ప్రెసిడెంట్‌తో పాటు మొత్తం బాడీని అదుపులోకి తీసుకుంది. గత ఐపీఎల్ మ్యాచుల సందర్భంగా ఎస్ఆర్‌హెచ్ హెచ్‌సీఏ మధ్య టికెట్ల వివాదం నెలకొన్న విషయం తెలిసిందే. మ్యాచ్ సందర్భంగా టికెట్స్ కేటాయించలేదని ఆరోపిస్తూ.. కార్పొరేట్ బాక్స్ కు తాళం వేసింది హెచ్‌సీఏ. ఈ ఘటనతో హైదరాబాద్ వదిలి పోతామని ఎస్ఆర్‌హెచ్ యాజమాన్యం వెల్లడించింది. ఈ ఘటనపై విజిలెన్స్ ఎంక్వయిరీకి ప్రభుత్వం ఆదేశించింది. హెచ్‌సీఏ ప్రెసిడెంట్, ఎస్ఆర్‌హెచ్ ఫ్రాంచైజీపై ఒత్తిడి తీసుకొని వచ్చినట్లు- విజిలెన్స్ అధికారులు నిర్ధారించారు. టికెట్ల కోసం ఎస్ఆర్‌హెచ్ యజమాన్యాన్ని ఇబ్బందులకు గురిచేసినట్లు- నిర్ధారణ అయ్యింది. ఎస్ఆర్‌హెచ్ యాజమాన్యం 10 శాతం టికెట్లను హెచ్‌సీఏకు ఫ్రీగా ఇస్తోంది. మరో 10 శాతం టికెట్లు- కావాలని యాజమాన్యంపై ఒత్తిడి తెచ్చినట్టు- విజిలెన్స్ నివేదికలో బట్టబయలైంది. ఫ్రీగా 10శాతం టికెట్లు- ఇచ్చే ప్రసక్తి లేదని ఎస్ఆర్‌హెచ్ తేల్చి చెప్పింది. ఓపెన్ మార్కెట్లో కొనుగోలు చేసుకునేందుకు అవకాశం ఇవ్వాలని జగన్మోహన్ రావు డిమాండ్ చేశారు. హెచ్‌సీఏ ద్వారా రిక్వెస్ట్ పెడితే టికెట్లు- ఇచ్చేందుకు ఎస్ఆర్‌హెచ్ ఒప్పుకుంది. తనకు వ్యక్తిగతంగా 10శాతంటికెట్లు- కావాలని జగన్మోహన్ డిమాండ్ చేశారు. ఇలా 30 శాతం టిక్కెట్లు- కావాలంటూ సన్‌రైజర్స్ హైదరాబాద్‌ను జగన్మోహన్ రావు బెదిరించినట్లు- తేలింది. వ్యక్తిగతంగా టికెట్లు- ఇచ్చే ప్రసక్తి లేదని ఎస్ఆర్‌హెచ్ తేల్చి చెప్పింది. టికెట్లు- ఇవ్వకపోవడంతో మ్యాచ్‌ల సందర్భంగా ఇబ్బందులకు గురిచేశారు. లక్నో మ్యాచ్ సందర్భంగా వీఐపీ గ్యాలరీలకు తాళాలు వేశారు. యాజమాన్యాన్ని తీవ్ర ఇబ్బందులకు గురి చేసినట్లు- విజిలెన్స్ నివేదికలో నిర్ధారణ అయ్యింది. దీంతో హెచ్‌సీఏపై చర్యలకు విజిలెన్స్ సిఫారసు చేసింది.

# దేశవ్యాప్త కార్మిక సమ్మెకు తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ సంపూర్ణ మద్దతు

### వరంగల్ జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు జక్కుల విజయ్ కుమార్, బోట్ల స్వామి దాస్

**వరంగల్, అక్షిత బ్యూరో:**





దేశవ్యాప్త సమ్మెలో భాగంగా కార్మిక సంఘాలు వివిధ రాజకీయ పార్టీలు చేస్తున్న దేశవ్యాప్త సమ్మెకు మద్దతుగా తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ తరపున వరంగల్ చౌరస్తాలో సిఐటియు, ఏఐటీయూసీ, ఆశ, అంగన్వాడి, మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులు చేస్తున్న సమ్మెకు సంఘీభావంగా వరంగల్ జిల్లాశాఖ తరపున వారికి సంఘీభావం తెలియజేస్తూ వారికి సంపూర్ణం మద్దతు తెలియజేశారు. ఈ సందర్భంగా వరంగల్ జిల్లా అధ్యక్షుడు జక్కుల విజయకుమార్ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా ప్రజలకు కార్మికులకు వ్యతిరేకంగా ఉన్న నల్ల చట్టాలను నాలుగు కార్మిక కోడ్లను రద్దు పరచాలని దేశవ్యాప్తంగా ఉన్నటువంటి కార్మికులు సామాన్య ప్రజల కోసం ప్రజా సంక్షేమ సౌకర్యాలు అమలుచేసి కనీస వేతనాలు అమలు చేయాలని అందులో భాగంగా జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలకు శాశ్వత పరిష్కారం చేయాలని కోరారు. ఈ సందర్భంగా తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ సభ్యులు కార్యదర్శి బొట్ల స్వామిదాస్ ఉపాధ్యక్షుడు వెల్ది రాజేందర్ జాయింట్ కార్యదర్శి భావండ్ల పెల్లి కిరణ్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు డాక్టర్ పాలడుగుల సురేందర్ సీనియర్ జర్నలిస్ట్ ఎండి సాదిక్ పాషా కార్మిక నాయకులు ఎండీ బషీర్,ఆరూరి కుమార్, ఆశ,అంగన్వాడి మున్సిపల్ కార్మిక, తదితర సంఘాల నాయకులు జర్నలిస్టు సంఘం బాధ్యులు పాల్గొన్నారు.

# 14న జరిగే సీఎం సభను విజయవంతం చేయాలి ..

### మండల పార్టీ అధ్యక్షులు నరేష్



**తిరుమలగిరి, అక్షిత ప్రతినిధి:**

తిరుమలగిరి మున్సిపల్ కేంద్రం లో జులై14న జరిగే రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సభను విజయవంతం చేయాలని తిరుమలగిరి మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు వై నరేష్ కోరారు. బుధవారం నాడు మండల పట్టణ మున్సిపల్ కేంద్రంలో తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేల్ ఆదేశానుసారంతో మీడియా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా రేషన్ కార్డుల పంపిణీ ప్రారంభోత్సవ బహిరంగ సభ ను నియోజకవర్గం పరిధిలోని తిరుమలగిరి మున్సిపల్ కేంద్రంలో నిర్వహిస్తున్నామని. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈనెల 14న తిరుమలగిరి మున్సిపల్ కేంద్రంలో జరిగే బహిరంగ సభను విజయవంతం చేయడానికి కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు ముఖ్య నాయకులు, కార్యకర్తలు, ప్రజలు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని ఆయన కోరారు. సభకు నియోజకవర్గ వ్యాప్తంగా అన్ని మండలాల నుండి సుమారు 50 వేల మందితో నిర్వహించేందుకు రంగం సిద్ధం చేస్తున్నామని. తిరుమలగిరి మండల పట్టణ కేంద్రం నుండి 10వేల నుండి 15వేల మందితో తరలివచ్చి సభ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అన్నారు. తిరుమలగిరి మండల పట్టణ కేంద్రం నుండి ప్రజా పాలనలో చేపట్టిన రేషన్ కార్డు కొరకు 1100 కుటుంబలు దరఖాస్తులు చేయగా 700 ల కుటుంబాలకు ప్రభుత్వ రేషన్ కార్డులు మంజూరైనాయి మిగిలిన కుటుంబాలకు విచారణ చేసి మంజూరు చేస్తారు. ఈ ప్రక్రియ నిరంతర పక్రియగా రాష్ట్ర వ్యాప్తంగా కొనసాగుతుంది అని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఎన్నికల హామీల భాగంగా నూతన రేషన్ కార్డుల మంజూరు తో పాటు పంపిణీ కార్యక్రమాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి చేతుల మీదుగా నిర్వహిస్తారు ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు పేరాల వీరేష్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ధరావతు జుమ్మిలాల్ నాయక్, జిల్లా నాయకులు సంకెపల్లి కొండల్ రెడ్డి, జిల్లా యువజన నాయకులు కందుకూరి అంబేద్కర్, మార్కెట్ మాజీ చైర్మన్ మూల అశోక్ రెడ్డి, తుంగతుర్తి నియోజకవర్గ మీడియా, ప్రెస్ క్లబ్ ఇన్చార్జి కందుకూరి లక్ష్మయ్య, వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ రాపాక సోమేశ్ , నియోజవర్గ మైనార్టీ సెల్ ఎండి ఆఫీజ్,మాజీ ఎంపిటిసి దుప్పల్లి అబ్బాస్, గిలకత్తుల రాము గౌడ్, రాములు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# సమ్మెకు మున్సిపల్ వర్కర్స్ ఎంప్లాయిస్ యూనియన్ సంపూర్ణ మద్దతు



**వరంగల్, అక్షిత బ్యూరో:**

బుదవారం దేశవ్యాప్త సమ్మె లో భాగంగా తెలంగాణ మున్సిపల్ వర్కర్స్, ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున కార్పోరేషన్ లో పని చేస్తున్న వివిధ విభాగాల కార్మికులు కేంద్ర ప్రభుత్వ%శీ% తీసుకొస్తున్న 4 లేబర్ కోడ్ లను రద్దు చేయాలని కనీస వేతనం 26 వేలు ఇవ్వాలని కార్మికులందరిని పర్మనెంట్ చేయాలని సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని పెద్ద ఎత్తున నినాదాలు చేశారు దహన సంస్కరణలకు 30వేలు ఇవ్వాలని కోరారు. ఈ ర్యాలీ వరంగల్ రైల్వే స్టేషన్ నుండి చౌరస్తా వరకు కొనసాగింది. ఈ ర్యాలీ లో మున్సిపల్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి జన్ను ప్రకాశ్ నాయకులు ఓరుగంటి జీవన్ కుమార్ సింగారం కృష్ణా కుమ్మరి అశోక్ ,సాంబయ్య,సుమన్, శ్రీను, అశోక్, రామక్రిష్ణ,హరీష్, దాసు, బొజ్జ రాజు భిక్షపతి మధు ప్రశాంత్ శనిగరం శ్యామ్ హరినాథ్ కవిత సుజాత వనమాల పద్మ రాధా అధిక సంఖ్యలో కార్మికులు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలను తిప్పి కొట్టండి.

### నాలుగు లేబర్ కోడులను రద్దు చేయాలి. పని గంటలు పెంచిన జీవో ,282 జీవోను రద్దు పరచాలి.

**నేరేడుచర్ల అక్షిత ప్రతినిధి.**





బుధవారం దేశవ్యాప్త సమ్మెలో భాగంగా పాలక వీడు మండల కేంద్రంలో సిఐటియు ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ, కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసనగా ప్రదర్శన మరియు రాస్తారోకో తాసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి, అనంతరం తాసిల్దార్ కార్యాలయంలో డిమాండ్స్ తో కూడిన వినతి పత్రాన్ని అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా నాయకులు కందగట్ల అనంత ప్రకాష్ మాట్లాడుతూ... కేంద్ర ప్రభుత్వం రైతాంగ కార్మిక వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్నదని ఆయన విమర్శించారు కుదించి, నాలుగు లేబర్ కోడ్ గా చట్టం తీసుకురావడానికి ప్రయత్నిస్తుందని, కార్మిక హక్కులను కాలరాసే ఈ చట్టాన్ని ఉపసంహరించుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. కార్మికుల హక్కు అయినా సంఘం పెట్టే హక్కు లేకుండా చేయాలని ప్రయత్నిస్తుందని ఆయన అన్నారు. అంతేకాకుండా కేంద్ర ప్రభుత్వం కార్మికుల యొక్క పనిగంటలు 12 గంటలకు పెంచే చట్టం చేసిందని,దానిని రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం 10 విధానాన్ని జీవో 282 జారీ చేసిందని ఆ జీవో ను వెంటనే ఉపసంహరించుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. అంతేకాకుండా ఉపాధి హామీ చట్టానికి తూట్లు పొడిచే ప్రయత్నం చేస్తూ చట్టాన్ని నిర్వీర్యం చేయాలని చూస్తున్నదని, ఆ ప్రయత్నం విరమించుకోవాలని డిమాండ్ చేశారు అంతేకాకుండా భవన నిర్మాణంగ, కార్మికులు, అంగన్వాడీలు, ఆశాలు, ఔట్సోర్సింగ్ కాంట్రాక్టు ఉద్యోగుల, మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలను పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు, సిఐటియు నాయకులు టి వెంకటేశ్వర్లు,మాతంగి ఏసురత్నం,భవన నిర్మాణ రంగం మండల అధ్యక్షులు వేముల రామయ్య ,కార్యదర్శి నాగరాజు, షేక్ అబ్దుల్ రహీం,మీసాల మహేష్, నాయకులు మాజీ ఎంపీటీసీ దొంగల వెంకటయ్య,పురుషోత్తం రెడ్డి,వడ్డే సైదయ్య ,మల్లారెడ్డి,ఆర్లపూడి వీరభద్రం,నన్నెపంగు రమేష్,తదితరులు పాల్గొన్నారు.

# సార్వత్రిక సమ్మె, బంద్‌కు సంపూర్ణ మద్దతు తెలిపిన బారాస



**వరంగల్, అక్షిత బ్యూరో:**

కేంద్ర ప్రభుత్వం 4 కార్మిక నల్ల చట్టాలను తీసుకొచ్చి కార్మికుల హక్కులను కాలరాస్తున్న తీరుకు నిరసనగా దేశవ్యాప్తంగా అన్ని కార్మిక సంఘాలు ఇచ్చిన సార్వత్రిక సమ్మె పిలుపునకు భారత రాష్ట్ర సమితి పార్టీ, భారత రాష్ట్ర సమితి కార్మిక విభాగం సంపూర్ణ మద్దతు ఇచ్చింది. ఈ నేపథ్యంలో బుదవారం ఖాజీపేట పార్టీ సీనియర్ నాయకులు ఆధ్వర్యం లో ఖాజీపేట చౌరస్తా నుండి హన్మకొండ జిల్లా పార్టీ కార్యాలయం వరకు బారి బైకు ర్యాలీ నిర్వహించారు. నిరసనకు మద్దతుగా నుండి హన్మకొండ పార్టీ కార్యాలయం వరకు పలు షాప్ లను బందు చేయించారు. ఈ కార్యక్రమం లో పార్టీ రాష్ట్ర నాయకుడు నార్లగిరి రమేష్,47 వ డివిజన్ కార్పొరేటర్ సంకు నర్సింగ్,62 వ డివిజన్ అద్యక్షులు పాలడుగుల శివకుమార్,సోనీ, బారాస నాయకులు దువ్వ కనకరాజు, నయం జుబేర్,వెనిశెట్టి రఘు,కొంతం మల్లేష్,అబ్జల్, దువ్వ నరేష్ , పావని, విజయ , కుమార్, అనిల్, తదితరులు పాల్గొన్నారు.

# సార్వత్రిక సమ్మెలో పాల్గొన్న వామపక్ష కార్మిక సంఘాలు

**ఆలేరు, అక్షిత ప్రతినిధి :ఆత్మకూర్ (ఎం)**

ఆత్మకూరు మండల కేంద్రంలోనీ చౌరస్తాలో కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా సార్వత్రిక సమ్మెలో వామపక్ష కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వివిధ కార్మిక సంఘాల మరియు వామపక్ష పార్టీల నాయకులు మాట్లాడుతూ...దేశ సంపదను కార్పొరేట్లకు కట్టబెట్టేందుకే బీజేపీ ప్రభుత్వం కార్మిక చట్టాలను మారుస్తూ, ప్రజా వ్యతిరేక విధానాలను




అవలంబిస్తోందని విమర్శించారు. దేశ వ్యాప్తంగా 44 కోట్ల మంది కార్మికులు బీజేపీ ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ సార్వత్రిక సమ్మె చేస్తున్నారని తెలిపారు. పండించిన పంటలకు గిట్టుబాటు ధరల చట్టం చేయాలని, అధిక ధరలు తగ్గించాలని, ఉపాధి హామీ చట్టం రక్షణకు, మహిళలపై జరుగుతున్న దాడులు ఆపాలని డిమాండ్ చేస్తూ అన్ని వర్గాల ప్రజలు సమ్మెలో భాగస్వామ్యం అయ్యారు అన్నారు. వ్యవసాయ రంగంలోకి కార్పొరేట్ శక్తులను తీసుకురావడం కోసం మోడీ ప్రభుత్వం మూడు నల్ల చట్టాలను తీసుకొచ్చిందని విమర్శించారు. సమాన పనికి సమాన వేతనం కల్పించాలని అన్నారు. కనీస వేతనం 26000 ఇవ్వాలని డిమాండ్ చేశారు. అసంఘటిత, సంఘటిత రంగ కార్మికులకు సంక్షేమ బోర్డుని ఏర్పాటు చేయాలనీ అన్నారు. వ్యవసాయ ఉత్పత్తులకు మద్దతు ధరను కల్పించాలని అన్నారు. 282 జీవో ను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. రానున్న రోజుల్లో దేశాన్ని కాపాడేందుకు కార్మికులు, కర్షకులు ఏకమై పోరాటాలు నిర్వహించాలని అన్నారు.

# స్వాతంత్ర ఉద్యమ స్ఫూర్తితో కార్మిక వ్యతిరేక విధానాలపై ఉద్యమించాలి

### సిపిఎం మాజీ కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు

### రామన్నపేటలో సిపిఎం సిఐటియు ప్రజా సంఘాల ఆధ్వర్యంలో దేశవ్యాప్త సమ్మె

**రామన్నపేట అక్షిత ప్రతినిధి**








స్వాతంత్రోద్యమ స్ఫూర్తితో కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన కార్మిక వ్యతిరేక నిరంకుశ చట్టాల రద్దుకై కార్మిక లోకమంతా తిరగబడాలని సిపిఎం మాజీ కేంద్ర కమిటీ సభ్యులు మాజీ ఎమ్మెల్సీ చెరుపల్లి సీతారాములు పిలుపునిచ్చారు. దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె సందర్భంగా రామన్నపేట సిపిఎం సిఐటియు ప్రజా సంఘాల ఆధ్వర్యంలో జరిగిన సమ్మె కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం మూడోసారి అధికారంలోకి వచ్చి కార్పొరేట్లకు లబ్ధి చేకూర్చే విధంగా పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను మారుస్తూ నాలుగు లేబర్ కోట్లుగా రూపొందించి ఎనిమిది గంటల పని విధానాన్ని 12 గంటలకు పెంచి కార్మికుల శ్రమను దోచుకోవాలన్న కుట్ర చేస్తుందని అన్నారు. శ్రమ దోపిడీకి వ్యతిరేకంగా కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ దేశవ్యాప్తంగా అనేక కార్మిక సంఘాల ఆధ్వర్యంలో స్వాతంత్ర పోరాటాన్ని తలపించేలా కోట్లాదిమంది కార్మికులు సమ్మెలో పాల్గొనడం జరుగుతుందని అన్నారు. సమాన పనికి సమాన వేతనం ఇవ్వకుండా సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు ప్రకారం అసంఘటిత కార్మికులకు కనీస వేతనం 26,000 ఇవ్వకుండా,ఆరోగ్య భద్రత కల్పించకుండా కార్మికుల సంక్షేమమే మా ప్రభుత్వ ధ్యేయమంటూ వట్టి మాటలు చెబుతూ కార్మికులకు రాజ్యాంగబద్ధంగా మేలు చేసే చట్టాలను నిర్వీర్యం చేసి ఆదాని అంబానీలకు లబ్ధి చేకూర్చే కోడ్ ను తీసుకురావడం హేయమైన చర్య అని, బిజెపి ప్రభుత్వానికి కార్మికులు తగిన బుద్ధి చెప్పాలని అన్నారు. మోడీ ప్రభుత్వం తీసుకువచ్చిన నిరంకుశ చట్టాలను తెలంగాణ రాష్ట్రంలో 8 గంటల పని విధానానికి స్వస్తి చెప్పి 10 గంటల పని విధానానికి రేవంత్ ప్రభుత్వం ఆజ్యం పోయడం తగదని అన్నారు. కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక ప్రజల వ్యతిరేక విధానాలపై అన్ని వర్గాల కార్మికులు ప్రజలు భాగస్వామ్యమై సంఘటితంగా పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు జల్లెల పెంటయ్య,మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు గొరిగే సోములు, జిల్లా కమిటీ సభ్యులు వనం ఉపేందర్,బల్గూరి అంజయ్య, మండల కార్యదర్శి వర్గ సభ్యులు బోయిని ఆనంద్, కందుల హనుమంతు, కల్లూరి నాగేష్, మండల కమిటీ సభ్యులు గన్నబోయిన విజయభాస్కర్, గాదె నరేందర్,బావండ్లపల్లి బాలరాజు,మీర్ ఖాజా అలీ,నాగటి ఉపేందర్, మేడి గణేష్, తొలుపునూరి శ్రీనివాస్,ఆవనగంటి నాగేష్, గ్రామపంచాయతీ యూనియన్ జిల్లా అధ్యక్షుడు బందెల బిక్షం, నకిరేకంటి రాము, అంగన్వాడీ యూనియన్ మండల అధ్యక్షురాలు గురుకు లలిత, గ్రామపంచాయతీ కార్మికుల మహిళా కన్వీనర్ మంచాల రేణుక, నాయకులు గాదె కృష్ణ,మునికుంట్ల లెనిన్, గంటెపాక శివకుమార్,పుట్టల ఉదయ్ కుమార్,శానగొండ రామచంద్రం తదితరులు పాల్గొన్నారు.

www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY

# నెహ్రూ-మహలనోబిస్ వ్యూహంపై దాడి ఇప్పుడెందుకు?

## సంపాదకీయం...

**దేశ ఆర్థిక వ్యవస్థ ప్రభుత్వ నియంత్రణలో 1950 దశకం నుండి దాదాపు 1990 వరకూ నడిచింది. ఈ కాలంలో అమలు జరిగిన ఆర్థిక వ్యూహాన్ని నెహ్రూ-మహలనోబిస్ వ్యూహం అంటారు. ఇప్పుడు ఆ వ్యూహాన్ని మోడీ బృందం మాత్రమే గాక కాంగ్రెస్ లోపల, వెలుపల ఉన్న నయా ఉదారవాద సమర్థకులు సైతం దుమ్మెత్తిపోస్తున్నారు. ఒక పక్క నయా ఉదారవాద వ్యవస్థ అంతకంతకూ లోతుగా సంక్షోభంలో కూరుకుపోతోంది. ఆ విధానాల పట్ల ఉన్న భ్రమలు క్రమక్రమంగా తొలగిపోతున్నాయి. కాని మరొకవైపు ఆ నయా ఉదారవాద విధానాలను సమర్థించేవారు వాటి ఫలితంగా దేశంలో వచ్చిన మార్పులు అంతకు పూర్వపు కాలంతో (అంటే 1950-1990) పోల్చుకుంటే చాలా ఘనమైనవంటూ చెప్పుకునే పనిలో పడ్డారు. ఈ క్రమంలో అంతకు పూర్వం అమలైన విధానాలను, అంటే ప్రభుత్వ నియంత్రణలో దేశ ఆర్థిక వ్యవస్థ నడిచినప్పటి విధానాలను ఎంతగా ఆడిపోసుకుంటే అంతగా ప్రస్తుత ప్రభుత్వానికి అది అంత అనుకూలంగా ఉపయోగపడుతుంది. నెహ్రూ-మహలనోబిస్ ఆర్థిక విధానాన్ని నయా ఉదారవాదులు విమర్శించడానికి పూనుకోక మునుపే వామపక్షాలు ఆ వ్యూహాన్ని విమర్శించాయి.**

ఐతే ఆ విమర్శల ప్రాతిపదిక పూర్తిగా భిన్నమైనది. వామపక్షాలు నెహ్రూ విధానాలపై చేసిన విమర్శలకు, ఇప్పుడు నయా ఉదారవాదులు చేస్తున్న విమర్శలకు మధ్య తేడాను గుర్తించడం చాలా ముఖ్యం. నెహ్రూ విధానాలు ఏ మేరకు వలసపాలన కాలం నాటి విధానాలనుండి విడగొట్టుకోడానికి ప్రయత్నించాయో ఆ మేరకు వామపక్షాలు సమర్థించాయి. బ్రిటిష్ పెట్టుబడిదారులకు చౌకగా ముడి సరుకులు సరఫరా చేయడం, బ్రిటన్‌లో ఉత్పత్తి అయిన సరుకులను కొనుగోలు చేసే మార్కెట్‌గా ఉపయోగపడడం, చౌకగా కార్మికులను సరఫరా చేయడం-ఈ మూడు రకాలుగా మన ఆర్థిక వ్యవస్థ వలస పాలన కాలంలో వారి దోపిడీకి తోడ్పడింది. స్వతంత్రం వచ్చిన తర్వాత ఆ పద్ధతి నుండి విడగొట్టుకుని మన దేశం స్వంతంగా సరుకుల ఉత్పత్తి సామర్థ్యాన్ని పెంచుకోడానికి ప్రయత్నించడం, స్వావలంబన సాధించే దిశగా సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంపొందించుకోవడం, వృద్ధిని సాధించడంలో కీలక పాత్ర పోషించేలా ప్రభుత్వ రంగాన్ని అభివృద్ధి చేయడం, ఖనిజ సంపదను జాతీయం చేయడం, బ్యాంకులను, ఇన్సూరెన్స్ రంగాన్ని జాతీయ ంచేయడం, కీలక రంగాల్లోంచి సామ్రాజ్యవాదుల పెట్టుబడులను తప్పించడం వంటి విధానాలు అమలులోకి వచ్చాయి. ఈ చర్యలలో ప్రతీ ఒక్కదానినీ నయా ఉదారవాద దృక్పథం కలిగివున్నవారు వ్యతిరేకిస్తూ వచ్చారు. ఈ చర్యలన్నింటినీ వామపక్షాలు బలపరుస్తూ వచ్చాయి. దేశీయంగా మార్కెట్ వృద్ధిని ఏ విధంగా సాధించాలన్న విషయంలో వామపక్షాలు నెహ్రూ వ్యూహాన్ని విమర్శిస్తూ వచ్చాయి. భారతదేశం వంటి దేశాల్లో దేశీయ మార్కెట్ (కొనుగోలు శక్తి) వృద్ధి చెందడం అనేది ఇక్కడ వ్యవసాయం అభివృద్ధి చెందడం మీద ఆధారపడి వుంటుంది. ఎంత వేగంగా దేశీయ మార్కెట్ వృద్ధి చెందుతుందో అంత విజయవంతంగా మొత్తం ఆర్థిక వ్యూహం అమలౌతుంది. వ్యవసాయం అభివృద్ధి చెందడం అనేది భూ సంస్కరణలు విస్తృతంగా అమలు అమలు కావడం మీద ఆధారపడి వుంటుంది. కాని నెహ్రూ వ్యూహం భూస్వాముల చేతుల్లో కేంద్రీకరించబడిన భూమిని అలాగే కొనసాగిస్తూ దేశీయ మార్కెట్‌ను అభివృద్ధి చేయాలన్న దృక్పథంతో ఉంది. కనీసం సాగుదార్ల హక్కులనైనా పరిరక్షించే ఆలోచన ఆ వ్యూహంలో లేదు. అందువలన వ్యవసాయాభివృద్ధి పరిమితంగానే జరుగుతుందని, దేశీయ మార్కెట్ వృద్ధికి అది ప్రతిబంధకంగా మారుతుందని వామపక్షాలు వాదిస్తూ వచ్చాయి. దేశీమ మార్కెట్ వృద్ధి వేగంగా జరగకపోతే వలస పాలన నాటి అవశేషాలు-అంటే, పేదరికం, అవిద్య, వెనుకబాటుతనం - అదేమాదిరిగా కొనసాగుతాయని వామపక్షాలు వాదించాయి. వాస్తవానికి జరిగిందదే. వాస్తవ సాగుదార్ల హక్కులను పరిరక్షిస్తే అది ఎంత బలమైన ప్రభావాన్ని చూపిస్తుందో తెలియాలంటే బెంగాల్‌లో వామపక్ష సంఘటన ఆధ్వర్యంలో అమలైన "ఆపరేషన్ బర్గా" అనుభవాలను చూడాలి. అక్కడ అమలైన భూసంస్కరణల ఫలితంగా దేశంలోకెల్లా వ్యవసాయ రంగంలో అత్యధిక వృద్ధిరేటు 1980-1990 నాటికి బెంగాల్ నమోదు చేసింది. ఇంత ముఖ్యమైన భూసంస్కరణలను నెహ్రూ వ్యూహం నిర్లక్ష్యం చేసింది. ఆ వైఫల్యాన్నే వామపక్షాలు విమర్శిస్తూ వచ్చాయి. నెహ్రూ ఆర్థిక వ్యూహాన్ని నయా ఉదారవాదులు విమర్శించేది పూర్తిగా విభిన్నమైన ప్రాతిపదిక మీద. ఇందులో వాళ్ళ మేధోపరమైన చేతివాటం (కపటత్వం) కనిపిస్తుంది. నెహ్రూ వ్యూహం దేశ ఆర్థిక వ్యవస్థను అంతర్ముఖంగా, ముడుచుకుని పోయేలా చూస్తుందని, తక్కిన ప్రపంచం ఏ విధంగా వేగంగా అభివృద్ధి చెందిందో దానిని పట్టించుకోలేదని నయా ఉదారవాదులు విమర్శిస్తారు. తూర్పు ఆసియా దేశాల అనుభవాల నుండి నేర్చుకోవాలని, ఆ దేశాలు చాలా ఎక్కువ వృద్ధిరేట్లు సాధించాయని, నెహ్రూ వ్యూహాన్ని అనుసరించే బదులు ఆ దేశాలు అనుసరించిన వ్యూహాన్ని అమలు చేసివుంటే మన దేశం కూడా వేగంగా అభివృద్ధి సాధించి వుండేదని వారంటారు. ఇంతకూ వారు చెప్పే ఆ వ్యూహం ఏమిటి? దేశ ఆర్థిక వ్యవస్థ లోకి వెలుపలి నుంచి సరుకులను, సేవలను, ద్రవ్య పెట్టుబడితో సహా పెట్టుబడులను స్వేచ్ఛగా అనుమతించడం, వాటి ప్రవేశం కోసం ప్రభుత్వం తన ద్రవ్య లోటును అతి తక్కువ స్థాయిలో ఉండేట్టు చేయడం, పెట్టుబడిదారులకు అనుకూలమైన వాతావరణాన్ని ఏర్పరచడం కోసం కార్మికుల వేతనాలను తక్కువ స్థాయిలో ఉండేలా చేయడం, కార్మికులు సమ్మెలకు దిగకుండా నిరోధించడం నయా ఉదారవాదుల వ్యూహం. నయా ఉదారవాదుల వాదన సిద్ధాంతపరంగా బూటకం. అంతేకాక, వాళ్ళు తూర్పు ఆసియా దేశాల అనుభవాలను సైతం తప్పుగా వ్యాఖ్యానిస్తున్నారు. ఈ మధ్య జరిగిన పరిశోధనలు తూర్పు ఆసియా దేశాల అభివృద్ధి నయా ఉదారవాద విధానాల ఫలితంగా వచ్చినది కాదని తేల్చింది. అక్కడ ప్రభుత్వం ఆర్థిక వ్యవస్థలో జోక్యం చేసుకోకుండా, పెట్టుబడిదారులకు పూర్తి స్వేచ్ఛనిచ్చి, పెట్టుబడులను, సరుకులను యథేచ్ఛగా అనుమతించినట్టు చెప్పేది వాస్తవం కాదని ఆ పరిశోధనలు నిర్ధారించాయి. నయా ఉదారవాదుల సిద్ధాంతం ప్రతీ దేశమూ ఒక "చిన్న దేశంగానే" ఉన్నట్టు పరిగణిస్తుంది. ప్రతీ దేశమూ ఎంత కావాలనుకుంటే అంత సరుకులను ఎగుమతి చేసుకోవచ్చునని భావిస్తుంది.





## మహిళల శక్తి సంబరాలు





**తెలకపల్లి జులై 09 ( అక్షిత న్యూస్ )**

నాగర్ కర్నూలు జిల్లా తెలకపల్లి మండలంలో మహిళా సమైక్యలో , మరియు మండలంలోని అన్ని గ్రామ సంఘాలలో మహిళా శక్తి సంబరాలు చేసుకోవడం జరిగింది. శక్తి సంబరాలలో గ్రామాలలో మిగిలి ఉన్న నిరుపేద పేద మహిళను పేద మహిళలను మహిళా సంఘం లో చేర్చాలి. మహిళలకు న్యూ ఎంటర్ప్రైజెస్ పెట్టించాలి ఎగ్జిస్టింగ్ ఎంటర్ప్రైజెస్ కు లోన్ ఇవ్వాలి మరియు శ్రీనిధి లోన్లు అందరికీ అందేలా చేయాలి బ్యాంకు లోన్లు ఇప్పించాలి వడ్డలేని రుణాలు ఇవ్వాలి మరియు మహిళలకు క్యాంటీన్లు మహిళా బజార్లు అర్హులకు కేటాయించారు మహిళా సంఘం సభ్యులు మరణిస్తే లోను బీమా కింద రెండు లక్షల రుణమాఫీ చేయాలి మరియు ప్రమా దవశాత్తు మరణిస్తే 10 లక్షల బీమా ఇస్తున్నాం మరియు మహిళా సంఘ సభ్యులు లకు యూనిఫామ్ స్టిచ్చింగ్ కూడా ఇచ్చి వారిని ఆర్థికంగా ప్రభుత్వం ఆదుకోవాలి అని కోరారు కార్యక్రమంలో ఏ.పి.యం. చంద్రయ్య, శ్రీనిధి మేనేజర్ నాగరాజు,సి సి నర్సిమ్మ,అధ్యక్షులు కాశమ్మ ,వి ఓ ఏ లు అధ్యక్షులు,కార్యదర్శులు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## భర్తతో గొడవ పడి ఉరివేసుకున్న మహిళ రెండు రోజుల చికిత్స అనంతరం మృతి

**దబ్బుల గొడవే కారణమా ?**

**సరిత మృతి కేసులో పేట్ బషీరాబాద్ పోలీసులు దర్యాప్తు ప్రారంభం**

**అక్షిత న్యూస్ / పేట్ బషీరాబాద్ :**

జీడిమెట్ల సమీపంలోని సుబాష్‌నగర్‌లో ఓ గృహిణి భర్తతో జరిగిన కుటుంబ కలహాల నేపథ్యంలో మనస్తాపానికి గురై ఉరివేసుకుని మృతి చెందిన విషాద ఘటన చోటు చేసుకుంది. మృతురాలు పరమ్ సరిత (38) కూలీగా పనిచేస్తుండగా, ఆమె భర్త పరమ్ శ్రీకాంత్ తో డబ్బుల విషయంలో తరచూ గొడవలు జరుగుతున్నట్లు సమాచారం.

ఈ నెల 6వ తేదీన మధ్యాహ్నం సమయంలో మరోసారి డబ్బు విషయంలో తీవ్ర వాగ్వాదం చోటుచేసుకుంది. తీవ్ర మనోవేదనకు గురైన సరిత తన గదిలోకి వెళ్ళి తలుపు వేసుకొని ఫ్యాన్‌కు చీరతో ఉరివేసుకుని ఆత్మహత్యాయత్నం చేసింది. విషయం గమనించిన భర్త తలుపు పగలగొట్టి ఆమెను వెంటనే మల్లారెడ్డి హాస్పిటల్‌కు తరలించాడు. అక్కడ ప్రాథమిక చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం అక్కడి వైద్యులు గాంధీ ఆసుపత్రికి సూచించగా భర్త అక్కడికి తరలించి వైద్యం చేయిస్తున్నాడు . అయితే చికిత్స పొందుతున్న సరిత బుధవారం మధ్యాహ్నం 12 గంటల సమయంలో మృతి చెందినట్లు వైద్యులు ప్రకటించారు. మృతురాలికి భర్త శ్రీకాంత్, ఇద్దరు పిల్లలు ఉన్నారు. ఆమె మృతితో కుటుంబంలో తీవ్ర విషాదం నెలకొంది.

## దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో కదం తొక్కిన కార్మిక లోకం...!

### ప్రిస్టియన్ గ్రౌండ్... నుండి నెహ్రూ పార్కు..కామాక్షి ఫంక్షన్ హాల్ వరకు...నాలుగు లేబర్ కోడ్ లు రద్దు చేయాలని...? కార్మిక మహా ప్రదర్శన...!!

### నాలుగు లేబర్ కోడ్ లు రద్దు చేయకుంటే మోడీ గద్దె దిగాల్సిందే...!!!

### కార్మిక సంఘాల నేతల హెచ్చరిక...!!!!

**జనగామ, అక్షిత ప్రతినిధి:**

కేంద్ర కార్మిక సంఘాల పిలుపుమేరకు... దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో భాగంగాసిఐటియు, ఏఐటీయూసీ, బిఆర్ టియు, ఐఎన్ టియుసి జాడు కార్మిక సంఘాల ఆధ్వర్యంలో... జనగామ పట్టణం ప్రిస్టియన్ గ్రౌండ్ నుండి నెహ్రూ పార్కు కామాక్షి ఫంక్షన్ హాల్ వరకు... భారీ నిరసన మహా ప్రదర్శనలో కార్మిక లోకం కదం తొక్కారు... కేంద్ర బిజెపి ప్రభుత్వం తీసుకొచ్చిన కార్మిక వ్యతిరేక చట్టాలు నాలుగు లేబర్ కోడ్ లు వెంటనే రద్దు చేయాలని... మోడీ ప్రభుత్వ విధానాలను నిరసిస్తూ... నినాదాలు చేశారు.

కార్మిక వ్యతిరేక విధానాలు విడనాడకుంటే నరేంద్ర మోడీని గద్దె దించుతామని, కార్మిక లోకం గర్జించింది... ర్యాలీ అనంతరం కామాక్షి ఫంక్షన్ హాల్ లో దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె బహిరంగ సభ జరిగింది. ఈ సభకు సిఐటియు జిల్లా అధ్యక్షులు రాపర్తి రాజు, బి ఆర్ టి యు జిల్లా అధ్యక్షులు వేముల నర్సింగం, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి ఆకుల శ్రీనివాస్, అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా ఏఐటీయూసీ జిల్లా గౌరవ అధ్యక్షులు సిహెచ్ రాజారెడ్డి, సిఐటియు రాష్ట్ర కమిటీ సభ్యులు యాటల సోమన్న లు మాట్లాడుతూ... దేశంలో బిజెపి ప్రభుత్వం స్వాతంత్రం పూర్వమే కార్మిక వర్గం బ్రిటిష్ ప్రభుత్వం పై పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దుచేసి... ఈ దేశంలో పెట్టుబడిదారులకు..కార్పొరేట్ శక్తులకు..కార్మికులను కట్టు బానిసలుగా మార్చే కార్మిక వ్యతిరేక చట్టాలను నాలుగు లేబర్ కోడులను తీసుకురావడం సిగ్గుచేటని..తీవ్రంగా మండిపడ్డారు. ఈ కార్మిక వ్యతిరేక విధానాలను బిజెపి ప్రభుత్వం ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే బీజేపీ పాలిత రాష్ట్రాల్లో 8 గంటల పని దినాన్ని 12 గంటలకు పెంచి కార్మికులను శ్రమ దోపిడీ చేస్తున్నారని అన్నారు. కనీస వేతనం నెలకు 26000 ఇవ్వాలని కార్మిక సంఘాలు ఏళ్ల తరబడి ప్రభుత్వం పై పోరాడుతున్న... ప్రభుత్వానికి చీమకుట్టినట్లు కూడా లేదని విమర్శించారు. కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ కార్మికులను స్కీం వర్కర్లను పర్మినెంట్ చేయాలని అన్నారు. అసంఘటిత రంగ కార్మికులకు సామాజిక భద్రత చట్టం చేయాలని... నెలకు 9000 పెన్షన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఎనిమిది గంటల పనిని 10 గంటలకు పెంచే జీవో 282ను... తక్షణమే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. కేంద్ర బిజెపి ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడులు రద్దు చేసే అంతవరకు అన్ని రంగాల్లో పనిచేస్తున్న ఉద్యోగ కార్మికులందరూ ఉద్యమించాల్సిన అవసరం ఎంతైనా ఉందని పేర్కొన్నారు. భవిష్యత్తులో మరిన్ని సమరశీల పోరాటాలకు ఐక్య ఉద్యమాలకు సిద్ధం కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి సుంచు విజేందర్, జనగామ ఆటో డ్రైవర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు జేరుపోతుల కుమార్, ఐఎన్టీయూసీ ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు శ్రీదేవి, బి ఆర్ టి యు జిల్లా నాయకురాలు టి. రాధ, ఏఐటీయూసీ నాయకులు చామకూరి యాకుబ్, మరి కుక్కల సాయిలు, ,రైతు సంఘం జిల్లా కార్యదర్శి భూక్య చందు నాయక్, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు సోప్పరి సోమయ్య, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు పి ఉపేందర్, వృత్తి సంఘాల రాష్ట్ర నాయకులు బూడిద గోపి, భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు జోగు ప్రకాష్ తాంద్ర ఆనందం, బి ఆర్ టి యు నాయకులు రంగమ్మ, వీఆర్ఏల జేఏసీ జిల్లా అధ్యక్షులు చింత శివ, మున్సిపల్ యూనియన్ నాయకులు తిప్పారపు ప్రసాద్, పెద్దగల సుధాకర్, ఏఐటీయూసీ జిల్లా నాయకులు మోటే సిద్దిరాములు, కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి బోట్ల శేఖర్, పల్లెర్ల లలిత, బి ఆర్ టి యు నాయకులు రమాదేవి, మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు రామ్ దయాకర్, రేష్మ, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి దాసగొని ససుమ్మ,ర్మిక సంఘాలు ప్రజాసంఘాల నాయకులు రామావతు మీట్య నాయక్, నాయకులు బోడిదే ప్రశాంత్, కచ్చగల వెంకటేష్, బొట్ల వెంకటేష్, బొట్ల ప్రశాంతి, అనిల్ , గంగారబోయిన మల్లేష్, రాజ్, ధరావత్ మహేందర్, భునాద్రి వెంకటేష్, బోట్ల నాగరాజు తో పాటు వందలాదిమంది వివిధ రంగాలకు కార్మికులు పాల్గొన్నారు.







www.aakshitha.com
People's voice
అక్షిత
AKSHITHA NATIONAL DAILY జాతీయ దినపత్రిక

## ఆట



# గిల్ ను ఊరిస్తున్న పలు రికార్డులు

**అక్షిత ప్రతినిధి :**

ఇంగ్లాండ్?తో టెస్టు సిరీస్?లో టీమ్ఇండియా కెప్టెన్ శుభ్?మన్ గిల్ అదరగొడుతున్నాడు. ఈ పర్యటనలో పరుగుల వరద పారిస్తున్నాడు. తొలి టెస్టు టెస్టులో సెంచరీతో రాణించిన గిల్, ఎడ్జ్‌బాస్టన్ మ్యాచ్?లో ఏకంగా రెండు ఇన్నింగ్స్?ల్లో భారీ శతకాలతో అదరగొట్టాడు. ఇందులో ఓ డబుల్ సెంచరీ (263 పరుగులు) ఉంది. ఇక రానున్న మూడు టెస్టుల్లోనూ ఇదే జోరు కొనసాగిస్తే, గిల్ 95 ఏళ్ల రికార్డ్ బ్రేక్ చేసే ఛాన్స్ ఉంది.తొలి రెండు టెస్టుల్లోనే గిల్ 500 పరుగుల మార్క్ దాటేశాడు. నాలుగు ఇన్నింగ్స్?ల్లో 146.25 సగటుతో 585 రన్స్ చేశాడు. ఇందులో మూడు సెంచరీలు ఉండడం విశేషం. దీంతో సిరీస్?లో అత్యధిక పరుగులు బాదిన బ్యాటర్?గా టాప్?లో కొనసాగుతున్నాడు. ఈ నేపథ్యంలో గిల్ అరుదైన రికార్డ్ బ్రేక్ చేసి, చరిత్ర సృష్టించే అవకాశం ఉంది. ఓ టెస్టు సిరీస్?లో ఓ ప్లేయర్ బాదిన అత్యధిక పరుగులు 974. ఆస్ట్రేలియా లెజెండరీ క్రికెటర్ డాన్ బ్రాడ్‌మన్ 1930లో యాషెస్ సిరీస్‌లో ఇంగ్లాండ్?పై 974 పరుగులు చేశాడు. అలాగే ఈ సిరీస్‌లో బ్రాడ్‌మన్ మొత్తం 4 సెంచరీలు సాధించాడు. గత 95 ఏళ్ల నుంచి టెస్టు సిరీస్?లో అత్యధిక పరుగులు నమోదు చేసిన రికార్డ్ బ్రాడ్?మన్ పేరిటే కొనసాగుతూ వస్తోంది. అయితే ప్రస్తుత సిరీస్?లో ఈ రికార్డ్ బ్రేక్ చేసేందుకు గిల్?కు మంచి ఛాన్స్ ఉంది.మరో 390 పరుగులు సాధిస్తే, గిల్ బ్రాడ్?మన్ రికార్డ్ బ్రేక్ చేస్తాడు. అలాగే ఇంకో 425 రన్స్ స్కోర్ చేస్తే, టెస్టు సిరీస్?లో 1000 పరుగుల మార్క్ అందుకున్న తొలి బ్యాటర్?గా చరిత్ర సృష్టిస్తాడు. ప్రస్తుతం గిల్ ఉన్న ఫామ్?కు ఈ పరుగులు చేయడం పెద్ద కష్టమేమీ కాదు. మరి రానున్న మూడు టెస్టుల్లో గిల్ ప్రదర్శన ఎలా ఉండనుందో చూడాలి! అలాగే టెస్టు సిరీస్?లో అత్యధిక సెంచరీలు బాదిన భారత బ్యాటర్?గానూ రికార్డ్ క్రియేట్ చేసే ఛాన్స్ గిల్ ముంగిట ఉంది. ఈ లిస్ట్?లో మాజీ క్రికెటర్ సునీల్ గావస్కర్ 4 సెంచరీలతో టాప్?లో ఉన్నాడు. గిల్ ఈ సిరీస్?లో ఇప్పటికే మూడు సెంచరీలు బాదేశాడు. ఇంకో రెండు శతకాలు నమోదు చేస్తే ఈ రికార్డు సైతం బ్రేక్ చేస్తాడు.

# ఇది జస్ట్ హనీమూన్ పీరియడ్

## రాబోయే మూడు టెస్టుల్లో అసలు ప్రెజర్ మొదలవుతుంది

## ప్రతి మ్యాచ్‌తో కెప్టెన్సీ మరింత టఫ్‌గా మారుతుంది

## భారత మాజీ కెప్టెన్ సౌరవ్ గంగూలీ



**అక్షిత ప్రతినిధి :**

ఇంగ్లాండ్ సిరీస్‌తో టీమిండియా టెస్ట్ కెప్టెన్‌గా శుభ్‌మన్ గిల్ స్టార్టింగ్ జర్నీ అదిరిపోయింది. రెండు మ్యాచ్‌ల్లో, నాలుగు ఇన్నింగ్స్‌ల్లో 2 సెంచరీలు, ఒక డబుల్ సెంచరీ సాధించాడు. కెప్టెన్సీ స్కిల్స్‌తో కూడా ఇంప్రెస్ చేశాడు. కానీ, భారత మాజీ కెప్టెన్ సౌరవ్ గంగూలీ మాత్రం ఓ వార్నింగ్ ఇచ్చాడు. గిల్ ప్రస్తుతం "హనీమూన్ పీరియడ్"లో ఉన్నాడని, కానీ అసలైన సవాళ్లు ముందున్నాయని చెప్పాడు. తన 53వ బర్త్‌డే (జులై 8) సందర్భంగా ఈడెన్ గార్డెన్స్‌లో మాట్లాడుతూ.. గిల్ పెర్ఫార్మెన్స్‌ను దాదా మెచ్చుకున్నాడు. కానీ కెప్టెన్‌గా అతడికి అసలైన పరీక్షలు ఇంకా మొదలు కాలేదన్నాడు. కెప్టెన్‌గా బాధ్యతలు తీసుకున్న రెండు మ్యాచ్‌ల్లోనే గిల్ టెరిఫిక్ పెర్ఫార్మెన్స్‌తో చెలరేగాడు. ఇప్పటికే మూడు సెంచరీలు (ఒక డబుల్ సెంచరీతో కలిపి) బాది, 146.25 యావరేజ్‌తో 585 రన్స్ చేశాడు. ఎడ్జ్‌బాస్టన్ టెస్టులో అతను కొట్టిన 269, 161 పరుగుల స్కోర్లు.. భారత్ 336 రన్స్ భారీ తేడాతో గెలవడానికి, సిరీస్‌ను 1-1తో సమం చేయడానికి కీలకంగా మారాయి. ఈ దెబ్బతో, ఒక టెస్ట్ మ్యాచ్‌లో హయ్యెస్ట్ రన్స్ చేసిన ఇండియన్ బ్యాటర్‌గా గిల్ కొత్త రికార్డు క్రియేట్ చేశాడు. రాహుల్ ద్రవిడ్ 2002లో ఇంగ్లాండ్‌లో నెలకొల్పిన 602 రన్స్ రికార్డును బ్రేక్ చేయడానికి గిల్‌కు కేవలం 18 పరుగులే కావాలి. గిల్ ఫామ్ చూసి, లెజెండరీ క్రికెటర్ డాన్ బ్రాడ్‌మన్ తో పోలుస్తున్నారు. ఆస్ట్రేలియా దిగ్గజం బ్రాడ్‌మన్ 1936-37 యాషెస్ సిరీస్‌లో కెప్టెన్‌గా 810 రన్స్ చేశాడు. సిరీస్‌లో ఇంకా మూడు టెస్టులు మిగిలున్నాయి. 88 ఏళ్ల నాటి ఆ రికార్డును బ్రేక్ చేయాలంటే గిల్ ఇంకో 225 రన్స్ చేయాలి. ఇలాంటి ఫీట్స్ చాలా రేర్, కానీ ఇంతటి ప్రెజర్‌లో ఇదే ఫామ్ కొనసాగించడం ఈజీ కాదని గంగూలీ గుర్తుచేశాడు. గిల్ ఫామ్‌ను మెచ్చుకున్న గంగూలీ, ఈ జర్నీ ఎప్పుడూ ఇంత స్మూత్‌గా ఉండదని చెప్పాడు. "కెప్టెన్‌గా ఇది తనకు హనీమూన్ పీరియడ్ లాంటిది. కానీ, రాబోయే మూడు టెస్టుల్లో అసలు ప్రెజర్ మొదలవుతుంది" అన్నాడు. అంచనాలు పెరిగేకొద్దీ ప్రతి మ్యాచ్‌తో కెప్టెన్సీ మరింత టఫ్‌గా మారుతుందని గంగూలీ అభిప్రాయపడ్డాడు.భారత క్రికెట్‌లో టాలెంట్‌కు అస్సలు లోటు ఉండదని గంగూలీ అన్నాడు. ఒకరి తర్వాత మరొకరు ఎప్పుడూ ముందుకొస్తారని చెప్పాడు. "గావస్కర్, కపిల్, సచిన్, ద్రవిడ్, కుంబ్లే లాంటి లెజెండ్స్ తర్వాత మనకు కోహ్లీ వచ్చాడు. ఇప్పుడు గిల్, జైస్వాల్, ఆకాశ్ దీప్, ముఖేశ్, సిరాజ్ ఉన్నారు. ప్రతి జనరేషన్‌లో ఇలాంటి హీరోలు ఉంటారు" అని గంగూలీ చెప్పుకొచ్చాడు. రోహిత్ శర్మ, కోహ్లీ, అశ్విన్ వంటి సీనియర్ల ప్లేస్‌ను కొత్త కుర్రాళ్లు ఎంతో కాన్ఫిడెన్స్‌తో రీప్లేస్ చేస్తున్నారని మెచ్చుకున్నాడు.ఎడ్జ్‌బాస్టన్‌లో భారీగా గెలిచినంత మాత్రాన రిలాక్స్ అవ్వొద్దని గంగూలీ వార్నింగ్ ఇచ్చాడు. "ఇంకా సిరీస్ 1-1తోనే ఉంది. మరో మూడు మ్యాచ్‌లు ఆడాలి. లార్డ్స్‌లో టీమిండియా ఫ్రెష్‌గా స్టార్ట్ చేయాలి" అని అన్నాడు. కన్సిస్టెంట్‌గా ఆడటమే అసలు ఛాలెంజ్ అని, ఒక్క గేమ్‌తో సిరీస్ గెలవలేమని, ప్రతీ టెస్టు కొత్త ప్రెజర్‌ను తెస్తుందని గుర్తుచేశాడు.ఫ్యూచర్‌లో టీమిండియా హెడ్ కోచ్ అవుతారా అని అడిగితే, గంగూలీ వ్యూహాత్మకంగా ఆన్సర్ ఇచ్చాడు. ఆ ఆలోచన ఉందని చెబుతూనే.. "ఎవరైనా ఏదైనా కోరుకోవచ్చు, కానీ రియాలిటీ వేరు. చూద్దాం. దీని గురించి అప్పుడే మాట్లాడలేం" అని ముగించాడు.




# టాటా హిటాచీ 'షిన్‌రాయి ప్రైమ్ సీఈవీ 5' ఆవిష్కరణ

**రాజమండ్రి, జూలై 9 అక్షిత ప్రతినిధి :**

భారత నిర్మాణ పరికరాల పరిశ్రమలో ప్రముఖంగా ఉన్న టాటా హిటాచీ తాజాగా నూతన తరహా బ్యాక్హో లోడర్ 'షిన్‌రాయి ప్రైమ్ సీఈవీ 5'ను రాజమండ్రిలోని హెూటల్ మంజీర సరోవర్ ప్రీమియర్లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా టాటా హిటాచీ జనరల్ మేనేజర్ (మార్కెటింగ్) సిద్ధార్థ్ చతుర్వేది మాట్లాడుతూ ఈ యంత్రాన్ని వినియోగదారుల పెరుగుతున్న అవసరాలను దృష్టిలో పెట్టుకొని తయారు చేశామన్నారు. టాటా హిటాచీ నూతన ఆవిష్కరణలతో పాటు వినియోగదారుల కేంద్రీత దృష్టి కోణానికి ఇది నిదర్శనమన్నారు. ఆధునిక టెలీమాటిక్స్ సాంకేతికతతో ఈ బ్యాక్హో లోడర్ అధిక ఉత్పాదకత, తక్కువ నిర్వహణ ఖర్చులు, స్మార్ట్ యంత్ర నిర్వహణను అందిస్తుందన్నారు. షిన్‌రాయి ప్రైమ్ ఇది ఒక ఉత్పత్తి మాత్రమే కాదని, ఇది నమ్మకం, విలువలకు నిదర్శనమన్నారు. షిన్‌రాయి ప్రైమ్ సీఈవీ 5లో ఎంతో శక్తివంతమైన జపనీస్ ఇంజన్ కలదన్నారు. అద్భుతమైన హైడ్రాలిక్ సిస్టమ్, లోతుగా తవ్వడం కోసం, ఎక్కువ దూరం చేరుకోవడం కోసం పొడవైన 2.47 మీటర్ల బ్యాక్హో బూమ్, ఇన్‌సైట్ టెలీమాటిక్స్ సదుపాయం, ఆపరేటర్ల భద్రత కోసం ఆర్ఓపీఎస్, ఎఫ్ఓపీఎస్ క్యాబిన్, బురద ప్రాంతాల్లో పని చేసేందుకు వీలుగా ప్యారలలోగ్రామ్ డబుల్ సిలిండర్ లోడర్ ఆర్మ్ డిజైన్ ఉన్నాయన్నారు. అత్యుత్తమ ఇంధన సామర్థ్యాన్ని, తక్కువ ఆర్పీఎం వద్ద అధిక టార్క్‌ను అందిస్తుందన్నారు.

ఇది నిబంధనలకు అనుగుణంగా తక్కువ ఉద్గారాలతో పని చేస్తుందన్నారు. ఈ యంత్రం అధిక నాణ్యత గల స్టీల్‌తో, రోబోటిక్ వెల్డింగ్ సాంకేతికతతో తయారు చేయబడిందన్నారు. కఠినమైన పరిస్థితులకు కూడా అనువుగా ఉంటుందన్నారు. వినియోగదారులకు టాటా హిటాచీ జెన్యూన్ స్పేర్ పార్ట్స్, గోదాములు, క్షేత్ర పరీక్ష వాహనాల ద్వారా వేగవంతమైన ఆఫ్టర్ సేల్స్ సేవలు కలవన్నారు. వినియోగదారులు తమ వ్యాపారంలో ముందుండేలా చేయడమే తమ లక్ష్యమన్నారు. దీనిని వివిధ రంగాల కోసం ప్రత్యేకంగా రూపొందించామన్నారు. నిర్మాణం, క్వారీల పని, వ్యవసాయం, ట్రెంచింగ్ వంటి అనేక అవసరాల కోసం ఉపయోగించవచ్చున్నారు. దీర్ఘకాలిక మెంటెనెన్స్, తక్కువ ఆపరేటింగ్ ఖర్చులతో ప్రత్యేకంగా నిలుస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఖాతాదారులు, టాటా హిటాచీ సీనియర్ మేనేజ్‌మెంట్ సభ్యులు, అధికారిక డీలర్ భాగస్వామి శ్రీ ధనలక్ష్మి ఆటో ఏజెన్సీస్ ప్రైవేట్ లిమిటెడ్ సభ్యులు పాల్గొన్నారు.





www.aakshitha.com
People's voice
అక్షిత
AKSHITHA NATIONAL DAILY జాతీయ దినపత్రిక

## బిజినెస్..

# 'ప్రభుత్వం సహకరిస్తేనే చిప్‌ల యూనిట్'

**ఖైరతాబాద్, అక్షిత ప్రతినిధి :**

ప్రభుత్వం సహకరిస్తే దేశీయంగా సెమీకండక్టర్ల ఉత్పత్తి కేంద్రాన్ని తెలుగు రాష్ట్రాల్లో ప్రారంభిస్తామని సదరన్ సిలికాన్ టెక్నాలజీ కంపెనీ డైరెక్టర్లు హర్ష్ మాలు, తాహెర్ అలీ తెలిపారు. హైదరాబాద్‌లో మీడియా సమావేశంలో మాట్లాడుతూ..సెమీకండక్టర్లలో వినియోగించే పలుగు రాళ్ళ (క్వార్ట్జ్) ఖనిజం మన దేశంలో పుష్కలంగా లభిస్తున్నప్పటికీ దీనిని వినియోగించుకునే అవకాశం లేకుండా పోయిందని, ఈ టెక్నాలజీ ఇక్కడ లేకపోవడంతో ముడిసరుకును చైనాకు ఎగుమతి చేస్తున్నారని తెలిపారు. పాలక ప్రభుత్వాలు సహకరిస్తే తెలుగు రాష్ట్రాల్లోనే చిప్ తయారు చేసేందుకు సిద్ధంగా ఉన్నామని ఆయన ప్రకటించారు.



## నాగిల్ల శ్రీరామ శర్మ ఆకస్మిక మృతి తీరని లోటు



**చేర్యాల, అక్షిత ప్రతినిధి:**

నాగిల్ల శ్రీరామ శర్మ ఆకస్మిక మృతి తీరని లోటు, అంకిత భావంతో ఉపాధ్యాయ వృత్తిలో రాణించిన స్వర్గీయ నాగిల్ల శ్రీరామ శర్మ 78, మన మధ్య లో లేక పోవడం చాలా బాధాకరం అని మాజీ సర్పంచ్ వెలగల లావణ్య రఘువీర్ అన్నారు. గురువారం చేర్యాల మండలం ఆకునూరు గ్రామంలో రిటైర్డ్ టీచర్ నాగి ల్ల శ్రీరామ శర్మ అకాల మరణంతో ఏర్పాటు చేసిన సంతాప సభలో రఘువీర్ మాట్లాడుతూ 40 సంవత్సరాల సుదీర్ఘ వుద్యోగ జీవితం లో బడీ, పిల్లలు తప్ప మరో ప్రత్యామ్నాయం లేదని ఆయన తెలిపారు. బడిలో చక్కటి తెలుగు ను శర్మ సార్ నేర్పిన ఘనత ఆయనకే దక్కింది అని మాజీ మండల అధ్యక్షులు తోకల ఉమారాణి పేర్కొన్నారు. ధూళి మిట్ట, చేర్యాల పెద్దమ్మ గడ్డ స్కూల్ అలాగే ఆకునూరు, పాఠశాల లో దాదాపు 12 సంవత్సరాల కు పనిచేసిన శర్మ సార్ బడికి లీవ్ అనేది తెలియదని ఆకునూరు స్కూల్ హెడ్ మాస్టర్ అయోధ్య సర్ అన్నారు. శర్మ సార్ మృతి తీరని లోటని, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ సంతాప సభలో మాజీ సర్పంచ్ రామరెడ్డి, జాక్ చైర్మన్ చక్ర దారి, సూర్యం, మాజీ ఎంపిటిసి కనకయ్య, యువజన నాయకులు ఎస్ వెంకటేష్ యాదవ్, మధు యాదవ్, మహేష్ ప్రసాద్, కాంగ్రెస్ మహిళా సంఘం అధ్యక్షురాలు తోల్ల రాజేశ్వరి, అహ్మద ఘోరి, కుటుంబ సభ్యులు అభిషేక్ నాగిల్ల, మరియు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన ఎస్ఐ ని సన్మానించిన బిజెపి శ్రేణులు

**చేర్యాల, అక్షిత ప్రతినిధి:**



బిజెపి చేర్యాల మండల అధ్యక్షుడు వడ్లకొండ సంజీవులు గౌడ్ ఆధ్వర్యంలో చేర్యాల పోలీస్ స్టేషన్ కి ఇటీవల నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఎస్ఐ వేముల నవీన్ కి స్వాగతం పలుకుతూ శాలువతో సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి సిద్దిపేట జిల్లా ఉపాధ్యక్షులు బూరుగు సురేష్ గౌడ్, సీనియర్ నాయకులు పోతుగంటి రామదాస్, ముచ్చంతుల సిద్ధారెడ్డి, కాశెట్టి పాండు, మన్నె సత్య వర్ధన్, ఉప్పల నాగరాజు, అయితరాజు, ఉదయ ప్రకాష్,మండల ప్రధాన కార్యదర్శి తౌట బాలరాజు, నాయకులు మడికొండ శ్రీనివాసరావు, మూసిని బాబు, మాచర్ల ప్రవీణ్ గౌడ్, పోలోజు రవి చారి, బీజేవైఎం మండల ప్రధాన కార్యదర్శి యాసరేని లక్ష్మీపతి, బీజేవైఎం సిద్దిపేట జిల్లా కార్యదర్శి పొన్నబోయిన అనిల్ కుమార్, నాయకులు సయ్యద్ షాదుల్లా పాల్గొన్నారు.

## జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డిని పరామర్శించిన... భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి....

**జనగామ, అక్షిత ప్రతినిధి:**



బుధవారం రోజున జనగామ నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డిని... ప్రమాదవశాత్తు జారిపడి యశోద ఆసుపత్రిలో చికిత్స పొందిన అనంతరం... తన నివాసంలో కలసి పరామర్శించిన భువనగిరి పార్లమెంటు సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి... ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి త్వరగా కోలుకోవాలని ఆ దేవుడిని ఆకాంక్షించారు.

## తిమ్మారెడ్డిపల్లి లో ఘనంగా ఇందిరా మహిళ శక్తి సంబరాలు...

**కొండపాక / కుకునూరు పల్లి మండలం అక్షిత ప్రతినిధి**

సిద్దిపేట జిల్లా కొండపాక మండలంలోని తిమ్మారెడ్డిపల్లి గ్రామంలో బుధవారం రోజున గ్రామైక్య సంగం అధ్యక్షుల అధ్యక్షతన తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టినటువంటి ఇందిరా మహిళ శక్తి సంబరాలు ప్రత్యేక సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా గ్రామ కార్యదర్శి మల్లారెడ్డి గారు మరియు మహిళా లీడర్లు హాజరైనారు ఈ సమావేశంలో క్లస్టర్ సిసి కే .యాకూబ్ మాట్లాడుతూ "ఇందిరా మహిళా శక్తి "సంబరాల్లో భాగంగా గ్రామాలలో గ్రామ సంఘాల ఆధ్వర్యంలో ప్రత్యేక గ్రామ సంఘం సమావేశాలు ఏర్పాటు చేశారు ఇందులో భాగంగా మహిళలకు 18 సంవత్సరాల నుండి 59 సంవత్సరాల వరకు ఏ ఒక్క మహిళ ప్రభుత్వానికి ఒక్క రూపాయి చెల్లించకుండా "ప్రమాద బీమా "ద్వారా యాక్సిడెంట్ కింద మరణించిన మహిళకు 10 లక్షల రూపాయలు మరియు "లోను బీమా" కింద సాధారణ మరణానికి మహిళకు 2 లక్షల వరకు లోన్ బీమా తెలంగాణ ప్రభుత్వము అందిస్తుంది అదేవిధంగా మహిళలు ఆర్థిక అభివృద్ధి చెందుటకు "ఎంటర్ప్రైజెస్" కింద మరియు "పిఎం ఎఫ్ఎం ఈ "స్కీం కింద ఒక లక్ష రూపాయల యూనిట్ కు 35 శాతం కేంద్ర ప్రభుత్వం ద్వారా సబ్సిడీ అందజేయనున్నారు ఆర్థికంగా మహిళలు బాగు పడుటకు ప్రభుత్వాలు చేయూత అందిస్తున్నారు ఈ సమావేశంలో వివో అధ్యక్ష కార్యదర్శులను సన్మానించుకోవడం



జరిగింది మరియు గ్రామ కార్యదర్శి గారిని మహిళా సంఘాల లీడర్లను వివో ఏ లను గ్రామ సంఘం వారు ఘనంగా సత్కరించారు ఈ సమావేశంలో గ్రూపు లీడర్లు, , సి ఎ నాగలక్ష్మి, అంగన్వాడి టీచర్ పద్మ, వివో లీడర్లు చింతల నవిత, రేనా గ్రూప్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# హక్కులను సాధించుకోవాలంటే పోరాటాలే సరైన మార్గం

**-సిఐటియు జిల్లా నాయకులు షేక్ బషీరుద్దీన్**

**-కనీస వేతన చట్టాన్ని అమలు చేయాలి**

**-కెవిపిఎస్ డివిజన్ కార్యదర్శి కొమ్ము శీను**

**ఖమ్మం /అక్షిత బ్యూరో :**



హక్కులు సాధించుకోవాలంటే పోరాటాల తప్ప కార్మికులకు వేరే మార్గం లేదని పోరాడితే పోయేదేమీ లేదు బానిస సంకెళ్లేనని సెంటర్ ఆఫ్ ఇండియన్ ట్రేడ్ యూనియన్ జిల్లా నాయకులు షేక్ బషీరుద్దీన్ కార్మికులకు పిలుపునిచ్చారు.దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో భాగంగా తిరుమలయపాలెం మండలంలో సమ్మెను విజయవంతం చేశారు. అనంతరం మండల కేంద్రంలో భారీ ర్యాలీని నిర్వహించారు. ఈ ర్యాలీ మండలంలోని ఎమ్మార్వో ఎండిఓ ఆఫీసులో మీదుగా సెంటర్ వరకు చేరుకున్న తర్వాత ఖమ్మం బంగ్లా ప్రధాన రహదారిపై దాదాపు రెండు గంటలపాటు బెటాయించడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు మండల కార్యదర్శి వశపొంగు వీరన్న అధ్యక్షతన జరిగిన సభలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న షేక్ బషీరుద్దీన్ మాట్లాడుతూ ఈ సార్వత్రిక సమ్మె దేశవ్యాప్తంగా విజయవంతమైనట్లు ఆయన తెలియజేశారు. అత్యంత ఉత్సాహభరితంగా కార్మికుల సమ్మెలో పాల్గొన్నారని తమ హక్కుల కోసం పోరాటాలకు రావడానికి కార్మికుల సిద్ధమవుతున్నారని ఈ సమ్మె ద్వారా తెలుస్తుందని ఆయన అన్నారు. ఈ సమ్మె ముఖ్య డిమాండ్స్ నెరవేరేవరకు పోరాటాలు ఆగవని ఆయన ప్రభుత్వాన్ని హెచ్చరించారు. భవిష్యత్తులో ఇచ్చే పోరాటాల్లో కార్మికులు అందరూ పాల్గొని తమ హక్కుల సాధన కోసం కృషి చేయాలని ఆయన కార్మికులకు పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా కెవిపిఎస్ డివిజన్ కార్యదర్శి కొమ్ము శ్రీను మాట్లాడుతూ కార్మికులకు కనీస వేతనం రూ 26,000 ఇవ్వాలని డిమాండ్ చేశారు. అధిక ధరలను తగ్గించాలని పిఎఫ్ ఈఎస్ఐ సౌకర్యాలు కల్పించాలని ఆయన సందర్భంగా ప్రభుత్వాలు డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా సిఐటియు మండల కార్యదర్శి వసపొంగు వీరన్న మాట్లాడుతూ కార్మికుల పనిగంటలు పెంచే దానికి తీసుకువచ్చిన జీవో నెంబర్ 282 వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఆనాడు చికాగొ నగరంలో పోరాటం తో ఎనిమిది గంటల పని వచ్చిందని ఇప్పుడు ప్రభుత్వాలు దానికి మార్చి మళ్ళీ 10 గంటల పనిని తీసుకొస్తున్నారని ఇది కార్మికులకు సరైనది కాదని వెంటనే వెనక్కి తీసుకోపోతే భవిష్యత్తులో పెద్ద ఎత్తున పోరాటాలు చేస్తామని ప్రభుత్వం హెచ్చరించారు.ఈ సార్వత్రిక సమ్మె కార్యక్రమంలో అఖిలపక్ష నాయకులు సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా నాయకులు కమ్మ కోమటి నాగేశ్వరరావు ఏఐకేఎంఎస్ జిల్లా నాయకులు తిమ్మిడి హనుమంతరావు సిపిఐ ఎంఎల్ మండల కార్యదర్శి గొర్రెపాటి రమేష్ ఐద్వా జిల్లా నాయకురాలు సుగుణమ్మ ఎస్ఎఫ్ఐ డివిజన్ అధ్యక్షులు గాదే వరుణ్,పాల్గొని ఉపన్యాసం చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ నాయకులు షేక్ బషీర్, ఎన్ రాము అంగన్వాడీలు సారిక శ్వేత మధ్యాహ్న భోజనం పద్మ ఉపేంద్ర ఉప్పమ్మ ఆశాలు మోటమర్రి నాగేంద్ర లతా సైదమ్మ గ్రామ దీపికలు మెట్టు స్వరూప రాణి, రాంబాయి బిల్డింగ్ వర్కర్స్ పల్లి రమేష్, కోడి లింగయ్య హమాలీలు అశోక్ లింగయ్య, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు కొలిచలం స్వామి నెరసుల వెంకటేష్, రైతు సంఘం నాయకులు తుళ్లూరు నాగేశ్వరరావు, లింగస్వామి, నాయకులు పప్పుల ప్రసాద్ పప్పులు ఉపేందర్ తో పాటుగా మరో 400 మంది పాల్గొన్నారు.

## మన ఊరు- మన బడికి అందరూ సహకరించాలి



**చేర్యాల, అక్షిత ప్రతినిధి:**

చేర్యాల మండలంలోని కాశ గుడిసెల గ్రామ ప్రాథమిక పాఠశాల లో విద్యార్థుల తల్లితండ్రుల మరియు ఉపాధ్యాయుల సమావేశానికి తాజా మాజీ సర్పంచ్ షేక్ సమీర్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ మన పిల్లల కోసం మన ఊరు- మన బడిని కాపాడుకోవడానికి మనమందరం సహకరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రావణ్ , ఉపాధ్యాయులు నరేష్ , గ్రామ నాయకులు షేక్ ఇబ్రహీం, షేక్ ఖాసిం, రఫీయోద్దీన్ మరియు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొనడం జరిగింది.

## జీడిమెట్లలో హెచ్‌డీఎఫ్‌సీ ఏటీఎంలో చోరీ

**34 లక్షల నగదుతో దొంగల పరార్**

**కార్డన్ సర్చ్ అనంతరం కొద్ది గంటల్లోనే ఏటీఎం చోరీ**

**పోలీసులకు సవాల్ విసిరిన దొంగలు**

**అక్షిత న్యూస్ / గాజులరామరం :**

సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలోని జీడిమెట్ల పోలీస్ స్టేషన్ ప్రాంతంలో అర్ధరాత్రి జరిగిన భారీ దొంగతనం ఉలిక్కిపడేలా చేసింది. గాజులరామారం ప్రాంతంలోని మార్కండేయ నగర్లో ఉన్న హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకు ఏటీఎంలోకి దొంగలు చొరబడి, దాదాపు 34 లక్షల 71 వేల రూపాయల నగదుతో పరారయ్యారు. గురువారం తెల్లవారుజామున 3:45 గంటల సమయంలో నలుగురు దుండగులు ముఖాలకు ముసుగులు ధరించి రెండు బైకులపై వచ్చారు. తమ వెంట తెచ్చుకున్న గ్యాస్ కట్టర్ సాయంతో ఏటీఎంను ధ్వంసం చేసి నగదు ఇన్స్టాల్ చేసే బాక్స్‌ను తీసుకెళ్లారు. దాదాపు 45 నిమిషాల పాటు అక్కడే ఉన్న దుండగులు, అలారం మోగినా భయపడకుండా ఘటనా స్థలాన్ని ఖాళీ చేశారు. మంగళవారం రాత్రి అదే ప్రాంతంలో బాలానగర్ ఏసీపీ నరేష్ రెడ్డి ఆధ్వర్యంలో కార్డన్ సర్చ్ నిర్వహించారు. జీడిమెట్ల సీఐ గడ్డం మల్లేష్ నేతృత్వంలో 50 మందికి పైగా పోలీసులు వాహనాల తనిఖీలు, పూర్వ నేరస్తులకు కౌన్సిలింగ్, బెల్ట్ షాపుల్లో మద్యం వశపరచడం వంటి ప్రత్యేక చర్యలు చేపట్టారు. అయితే, కార్డన్ సర్చ్ ముగిసిన కొన్ని గంటలకే దొంగలు అదే ప్రాంతాన్ని టార్గెట్ చేయడం గమనార్హం. అలారం మోగడంతో ముంబయిలోని హెచ్‌డీఎఫ్‌సీ భద్రతా కేంద్రం స్పందించింది. వారు ఏటీఎం లొకేషన్‌ను గుర్తించి జీడిమెట్ల పోలీసులకు సమాచారం అందించారు. వెంటనే పెట్రోలింగ్ సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకున్నారు. అనంతరం డిటెక్టివ్ ఇన్స్పెక్టర్ కనకయ్య, సీఐ గడ్డం మల్లేష్, ఏసీపీ నరేష్ రెడ్డి, డీసీపీ సురేష్ కుమార్ సంఘటన స్థలాన్ని పరిశీలించారు. క్లూస్ టీం ఆధారాలు సేకరించేందుకు రంగంలోకి దిగింది.పోలీసుల అనుమానాల మేరకు, నిందితులు నగదు తీసుకున్న అనంతరం జీడిమెట్ల బస్సు డిపో వద్ద ఉపయోగించిన గ్యాస్ కట్టర్, ఖాళీ నగదు బాక్సులను పారేసి, అక్కడి నుంచి మెదక్ వైపు పారిపోయినట్లు భావిస్తున్నారు. ప్రస్తుతం సీసీ కెమెరాల ఫుటేజ్ ఆధారంగా ప్రత్యేక బృందాలు దర్యాప్తు చేపట్టాయి. ఈ ఘటన పోలీసు వ్యవస్థపై సవాలుగా మారింది. కేవలం కొన్ని గంటలకే కార్డన్ సర్చ్ చేసిన ప్రదేశంలోనే జరిగిన ఈ దొంగతనం సెక్యూరిటీ లోపాలను బట్టబయలు చేసాయి. దుండగులను త్వరలోనే పట్టుకుంటామని పోలీసులు తెలిపారు .







## బుద్ధుడుతో నా ప్రయాణం నాటకం కరపత్రం రిలీజ్

**ఖమ్మం /అక్షిత బ్యూరో :**



నేలకొండపల్లి లో దక్షిణ భారత దేశంలో ప్రసిద్ధి చెందిన బౌద్ధ స్తూపం వద్ద బుద్ధుడుతో నా ప్రయాణం నాటకం ప్రదర్శన కు సంబంధించిన కరపత్రం రిలీజ్ చేశారు. బుద్ధ సొసైటీ ఆఫ్ ఇండియా జిల్లా నాయకులు కట్టెకోల వెంకటేశ్వర్లు రియల్ ఎస్టేట్ సంఘం మండల అద్యక్షులుతెల్ల గొర్ల లింగస్వామి బొడ్డు బాబురావు పగటి కత్తుల ఈదయ్య చింతలపాటి భాస్కర్ గునగంటి రామూర్తి బెల్లంకొండ కనకారావు చిన్ని కృష్ణ షేక్ సైదా తదితరులు పాల్గొన్నారు. జులై 14 సాయంత్రం 6 గంటలకు భక్త రామదాస్ కళాక్షేత్రంలో బుద్ధుడుతో ప్రయాణం నాటకం ప్రదర్శితమవుతుందని నేలకొండపల్లి మండల వాసులు అత్యధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని కోరారు

## మంత్రి సీతక్క కి జన్మ దిన శుభాకాంక్షలు తెలిపిన దొంతి రవిశంకర్ ముదిరాజ్...

**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..**



తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి , స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి శ్రీమతి డి. అనసూయ సీతక్క జన్మదినాన్ని పురస్కరించుకొని ఆమెకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు దొంతి రవిశంకర్ ముదిరాజ్.ఈ సందర్భంగా దొంతి రవిశంకర్ మాట్లాడుతూ "సీతక్క ప్రజలతో మమేకమై నిరంతరం వారి కోసం పోరాడుతున్న శక్తివంతమైన నాయకురాలు. ఆమె జీవిత పోరాటం ఎంతోమందికి ప్రేరణగా నిలుస్తోంది. తెలంగాణ గ్రామీణాభివృద్ధికి ఆమె చేపడుతున్న కార్యాచరణలు ప్రశంసనీయం" అని అన్నారు.సామాజిక న్యాయం కోసం, గిరిజన హక్కుల పరిరక్షణ కోసం మరియు పల్లె అభివృద్ధి కోసం ఆమె నిరంతరం కృషి చేస్తోందని, ఆమె నాయకత్వం తెలంగాణకు అగ్రగామిగా నిలుస్తుందని అన్నారు. జన్మదినం సందర్భంగా సీతక్క ఆరోగ్యంగా, దీర్ఘాయుష్షుతో మరింత ప్రజాసేవ చేయాలని ఆకాంక్షించారు.పార్టీ శ్రేణులు, అభిమానులు, సామాజిక కార్యకర్తలతో కలిసి దొంతి రవిశంకర్ జన్మదిన శుభాకాంక్షలు తెలపడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

## ఈ నెల 11న ఖమ్మం లో జాబ్ మేళా

**-జిల్లా ఉపాధి అధికారిణి మాధవి**

**-రిలయన్స్ నిప్పాన్ లైఫ్ ఇన్సూరెన్స్ కంపెని ఉద్యోగాలకై జాబ్ మేళా నిర్వహణ**

**ఖమ్మం/అక్షిత బ్యూరో :**



జిల్లాలోని డిగ్రీ అర్హత గల నిరుద్యోగ యువతీ యువకులకు ప్రైవేట్ రంగం రిలయన్స్ నిప్పాన్ లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీలో రిలేషన్షిప్ మేనేజర్ ఉద్యోగాలు కల్పించుటకు జూలై 11న శుక్రవారం ఉదయం 10 గంటలకు మోడల్ కెరీర్ సెంటర్ (ప్రభుత్వ ఐటిఐ, టేకులపల్లి) ఖమ్మం నందు జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి అధికారిణి ఎన్. మాధవి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఎంపికైన వారికి వేతనం 20 వేల నుండి 50 వేల వరకు ఉంటుందని అన్నారు. ఖమ్మం జిల్లాలో ఖాళీగా ఉన్న మొత్తం 25 ఉద్యోగాల భర్తీకి గాను జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు విద్యార్హతల సర్టిఫికెట్ జిరాక్స్ కాపీలతో జాబ్ మేళాకు హాజరు కావాలని జిల్లా ఉపాధి అధికారిణి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY
www.aakshitha.com
సినిమా
CINEMA



# శివ విష్ణువుల ఏకాంశగా వీరమల్లు

పవన్‌కల్యాణ్ కథానాయకుడిగా రూపొందిన తొలి పాన్ ఇండియా ఫోక్లోర్ మూవీ 'హరి హర వీరమల్లు' ఈ నెల 24న విడుదల కానున్న విషయం తెలిసిందే. ఈ సినిమా కథ విషయంలో వినిపిస్తున్న రూమర్లకు చెక్ పెడుతూ, చిత్ర బృందం ఈ సినిమా కథకు సంబంధించిన ఓ ఆసక్తికరమైన అప్‌డేట్‌ని మంగళవారం విడుదల చేసింది. ఈ చిత్ర కథ.. నిజజీవితంలోని ఏ ఒక్క వీరుడి కథ ఆధారంగా తెరకెక్కింది కాదని, సనాతన ధర్మాన్ని పరిరక్షించే ఓ వీరుడి ప్రయాణాన్ని తెలిపే కల్పిత కథ ఇదని ప్రకటనలో పేర్కొన్నారు. 'ఈ చిత్ర బాధ్యతలను దర్శకుడు జ్యోతికృష్ణ చేపట్టిన తర్వాత కథలోని స్ఫూర్తినీ, సారాన్నీ అలాగే ఉంచుతూ కథ తీరుతెన్నుల్ని మాత్రం పూర్తిగా మార్చేశారు. పురాణాల ప్రకారం హరిహర పుత్రుడిగా అయ్యప్పను ఎలాగైతే వర్ణిస్తారో అలాగే 'హరిహర వీరమల్లు' పాత్రను కూడా శివ విష్ణువుల ఏకాంశగా దర్శకుడు జ్యోతికృష్ణ మలిచారు. అందులో భాగంగానే విష్ణువాహనం అయిన గరుడపక్షిని సూచించే డేగను ఈ చిత్ర కథలో కీలకం చేశారు. అలాగే కథానాయకుడు వీరమల్లు చేతిలో శివుణ్ని సూచించే ఢమరుకం చేర్చారు. ధర్మసంస్థాపన కోసం అరుదెంచిన శివ విష్ణువుల అవతారంగా ఇందులో 'హరిహర వీరమల్లు' కనిపిస్తాడు.' అని ప్రకటనలో పేర్కొన్నారు. నిధి అగర్వాల్ కథానాయికగా నటించిన ఈ చిత్రంలో బాబీడియోల్, అనుపమ్‌ఖేర్, సత్యరాజ్ ఇతర పాత్రధారులు. ఈ చిత్రానికి మాటలు: సాయిమాధవ్ బుర్రా, సంగీతం: ఎం.ఎం.కీరవాణి, సమర్పణ: ఎ.ఎం.రత్నం, నిర్మాత: ఎ.దయాకర్‌రావు, నిర్మాణం: మెగా సూర్య ప్రొడక్షన్స్.



# వివాదాల్లో నయనతార డాక్యుమెంటరీ

అగ్ర నటి నయనతార డాక్యుమెంటరీ 'నయనతార: బియాండ్ ది ఫెయిరీటేల్'కి విడుదలైన నాటినుంచి అడుగడుగునా అవాంతరాలే. విఘ్నేశ్ శివన్ దర్శకత్వంలో ధనుష్ నిర్మించిన 'నానుమ్ రౌడీ దాన్' చిత్రంలోని నయనతార సన్నివేశాలను ఈ డాక్యుమెంటరీలో భాగం చేయడంతో కొన్ని నెలల క్రితం నిర్మాత ధనుష్ కోర్టును ఆశ్రయించిన విషయం తెలిసిందే. ఆ వేడి ఇప్పుడిప్పుడే చల్లారుతున్న తరుణంలో మళ్లీ అగ్గి రాజేస్తూ.. 'చంద్రముఖి' సినిమా కాపీరైట్స్ పొందిన ఏబీ ఇంటర్నేషనల్ సంస్థ ఈ డాక్యుమెంటరీపై మద్రాసు కోర్టును ఆశ్రయించింది. డాక్యుమెంటరీలో 'చంద్రముఖి' సినిమాలోని కొన్ని సన్నివేశాలను ఉపయోగించారని, అందుకు పరిహారంగా 5కోట్ల రూపాయలు చెల్లించాలని ఏబీ ఇంటర్నేషనల్ సంస్థ మద్రాసు హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. దీనిని సోమవారం విచారించిన కోర్టు.. డాక్యుమెంటరీ నిర్మాణ సంస్థ డార్క్ స్టూడియోకీ, అలాగే నెట్‌ఫ్లిక్స్‌కీ రెండు వారాల్లో వివరణ ఇవ్వాలని ఉత్తర్వులు జారీ చేసింది.





# అందుకే ట్యాగ్ తీసేయమన్నా!

విజయ్ దేవరకొండ 'కింగ్డమ్' ఈ నెల 31న ప్రేక్షకుల ముందుకురానుంది. రిలీజ్ డేట్ అనౌన్స్‌మెంట్‌తో పాటు విడుదల చేసిన ప్రోమో రోమాంచిత యాక్షన్ ఘట్టాలతో ఆకట్టుకుంది. ఈ సినిమాపై ఇప్పటికే పాజిటివ్ బజ్ నెలకొని ఉండటంతో విజయ్ అభిమానులు హిట్ పక్కా అంటున్నారు. ఈ నేపథ్యంలో ప్రమోషన్స్‌ను మొదలు పెట్టారు విజయ్ దేవరకొండ. తాజాగా ఓ ఆంగ్ల పత్రికకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన ఆసక్తికరమైన విషయాలను వెల్లడించారు. ప్రస్తుతం తన పేరు ముందు ఎలాంటి ట్యాగ్ లేదని, 'లైగర్' సమయంలో 'ది విజయ్ దేవరకొండ' అనే ట్యాగ్ పెట్టుకోవడం వల్ల ఎన్నో విమర్శల్ని ఎదుర్కోవాల్సి వచ్చిందన్నారు. "లైగర్' ప్రమోషన్స్‌లో చిత్రబృందం నా పేరు ముందు 'ది' అనే పదాన్ని జోడించింది. అది చాలా కొత్తగా అనిపించడంతో ఓకే చేశా. ఆ తర్వాత దీనిపై చాలా విమర్శలొచ్చాయి. దాంతో ఆ ట్యాగ్‌ను తీసివేయాలని మా టీంను కోరాను.



# సోషల్ మీడియాకు విరామం!

సోషల్‌మీడియాలో బాగా యాక్టివ్‌గా ఉండే కథానాయికల్లో శృతిహాసన్ ఒకరు. తన ఎక్స్ (ట్విట్టర్) ఖాతా ద్వారా ఆమె అభిమానులతో ఎక్కువగా టచ్‌లో ఉంటుంది. తరచుగా చిట్‌చాట్‌లు నిర్వహిస్తూ కెరీర్‌తో పాటు ఎన్నో పర్సనల్ విషయాలను పంచుకుంటుంది. అయితే ఏమైందో ఏమో కానీ ఈ భామ కొద్ది రోజుల పాటు సోషల్‌మీడియాకు దూరంగా ఉండాలని నిర్ణయించుకుంది. ఇదే విషయాన్ని ఎక్స్ ఖాతా ద్వారా వెల్లడించింది. కొన్ని రోజుల పాటు సోషల్‌మీడియాకు పూర్తిదూరంగా ప్రశాంతంగా ఉండాలని కోరుకుంటున్నానని ఆమె తెలిపింది. ఆర్టిస్టు శంతను హజారికాతో బ్రేకప్ చేసుకున్న తర్వాత శృతిహాసన్ సోషల్‌మీడియాకు కాస్త దూరంగా ఉంటున్నది. ప్రస్తుతం సినిమాలతో పాటు మ్యూజిక్ ఆల్బమ్స్ మేకింగ్‌పై దృష్టి పెడుతున్నది.

# ఓటమి శాశ్వతం కాదన్న

సినిమాలో భాగం అవ్వడం గర్వంగా ఉంది. ఒక క్లాసిక్ సినిమాకు ఉండాల్సిన క్వాలిటీస్ ఈ సినిమాలో ఉన్నాయి. ఇది ప్రతి ఒక్కరికీ కనెక్ట్ అయ్యే కథ. చూసిన వారంతా బావుందని మెచ్చుకుంటుంటే ఆనందం ఉంది. ఈ సినిమా చూసిన ప్రతి కొడుకు తెరపై తన తండ్రిని చూసుకుంటున్నాడు. ప్రతి తండ్రీ తన కొడుకును చూసుకుంటున్నాడు. ఇందులో నేను పోషించిన ప్రభు పాత్ర చాలా విషయాలు నేర్పింది. ఓటమి అనేది పర్మినెంట్ కాదని ఈ సినిమా ద్వారా దర్శకుడు శ్రీగణేష్ చెప్పాడు. అతని రైటింగ్ అద్భుతం. తెలుగు రాష్ట్రాల్లో ఫ్యామిలీ ఆడియన్స్ నుంచి స్పందన అద్భుతంగా ఉంది. శరత్‌కుమార్, దేవయాని లేకపోతే ఈ సినిమా లేదు. ప్రతి ఇంట్లో ఉండే తల్లిదండ్రుల్ని వారు కళ్లకు కట్టారు. ఈ సినిమాను విడుదల చేసిన మైత్రీ మూవీమేకర్స్‌కు థ్యాంక్స్ చెబుతున్నా' అని హీరో సిద్ధార్థ్ అన్నారు. ఆయన కథానాయకుడిగా రూపొందిన చిత్రం '3%దీఎఖ%'. శ్రీగణేశ్ దర్శకుడు. శరత్‌కుమార్, దేవయాని, మీతా రఘునాథ్, చైత్ర, యోగిబాబు కీలక పాత్రధారులు. ఇటీవలే సినిమా విడుదలైంది.





# ది న్యూ ఇండియన్ టైమ్స్ మీడియా

అవార్డ్సది న్యూ ఇండియన్ టైమ్స్ విజువల్ సంస్థ గత ఏడేళ్లుగా మీడియాలోని వివిధ విభాగాలకు అవార్డులను అందిస్తున్నది. ఈ ఏడాది పురస్కారాలను ఆగస్ట్ 23న బెంగళూరులో ప్రదానం చేస్తామని ది న్యూ ఇండియన్ టైమ్స్ విజువల్ మీడియా సీఈఓ రఘుభట్ తెలిపారు. ఈ సందర్భంగా మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ అవార్డుల కోసం తెలుగు, కన్నడ, తమిళం, మలయాళ భాషల నుంచి నామినేషన్లను స్వీకరిస్తున్నామని, ప్రతీ మీడియా ఛానల్ దరఖాస్తులు అందజేయొచ్చని పేర్కొన్నారు. సినిమా ఇండస్ట్రీకి ఐఫా, సైమా వంటి అవార్డుల ఉన్నట్లే.. మీడియాకి కూడా అదే స్థాయిలో గుర్తింపునివ్వాలనే లక్ష్యంతో ఈ అవార్డులను ప్రారంభించామని మార్కెటింగ్ హెడ్ ఖుషీ తెలిపారు.

# కార్మికుల హక్కులను కాలరాస్తున్న కేంద్ర ప్రభుత్వం..

కేంద్రం. అసంఘటిత రంగ కార్మికుల్ని ఆదుకోవాలి కార్మికుల పై పని భారం తగ్గించాలి..

కాంట్రాక్టు కార్మికులు ఉద్యోగులను పర్మినెంట్ చేయాలి..సిఐటియు.




**మేడ్చల్,అక్షిత బ్యూరో :**

దేశవ్యాప్త సార్వతిక సమ్మెలో భాగంగా నిజాంపేట్ కార్పొరేషన్ పరిధి బాచుపల్లి ఏరియాలో సిఐటియు ఆధ్వర్యంలో కార్మికులు ఉద్యోగుల సమ్మె ర్యాలీ బాచుపల్లి మండల ఆఫీస్ నుండి చౌరస్తా మరియు పిఎస్ మీదుగా మున్సిపల్ వార్డు ఆఫీసు వరకు భారీగా ర్యాలీ నిర్వహించారు ఈ సందర్భంగా సిఐటియు జిల్లా నాయకులుఎం. చంద్రశేఖర్, మున్సిపల్ యూనియన్ కార్యదర్శి ఎన్ ఎల్లమ్మ అంగన్వాడి యూనియన్ సెక్టార్ నాయకురాలు భాగ్యలక్ష్మి మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక ప్రజా వ్యతిరేక విధా నాలను సమ్మె విజయవంతం చేయడం ద్వారా ప్రతిఘటించామన్నారు. మున్సిపల్ కార్మికులను, అంగన్వాడి టీచర్స్ అండ్ వర్కర్స్ పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. కనీస వేతనం 26,000 నిర్ణయించి అమలు చేయాలన్నారు రిటైర్మెంట్ బెనిఫిట్స్ కల్పించాలని గ్రాడ్యుటీ పెన్షన్ సౌకర్యం ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. మున్సిపల్ కార్మికులకు ఇచ్చే పనిముట్లు సకాలంలో అందజేయాలని స్త్రీ పురుషులకు ఇచ్చే రైన్ కోట్స్ వెంటనే ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. వేతనాలు మొదటి వారంలో ఇస్తామని వాగ్దానం చేసి అమలు చేయటం నిర్లక్ష్యం చేస్తున్నారన్నారు. అంగన్వాడీలకు పని భారం తగ్గించి వారికి పని భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం ప్రమాదకరమైన నాలుగు లేబర్ కోడ్స్ ను వెంటనే రద్దు చేయాలని మరియు దశాబ్దాలుగా పోరాడి సాధించుకున్న హక్కులను కార్మిక చట్టాలను యధావిధిగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ నాయకులు యూనియన్ నాయకులు నరసింహా శ్రీను లక్ష్మి మరియు ఏఐటియుసి నాయకులు పి.శ్రీనివాస్, యాదయ్య, ఏ సి టి యు నాయకులు పి దస్తగిరి పాల్గొని సందేశాన్ని ఇచ్చారు.

# అంగన్వాడీలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలి

**నాంపల్లి, అక్షిత న్యూస్:**




రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో అంగన్వాడీలకు ఇచ్చిన హామీలను నెరవేర్చి తమకు న్యాయం చేయాలని అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ ఏఐటీయూసీ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు యడమ సుమతమ్మ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ అట్లూరి శాంత కుమారి కోరారు. బుధవారం ఏఐటీయూసీ రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపు మేరకు నాంపల్లి మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తాసిల్దార్ కు వినతి పత్రం అందజేసి వారు మాట్లాడారు. అంగన్వాడి టీచర్స్ హెల్పర్స్ గ్రామాల్లో ప్రజలకు అందుబాటులో ఉంటూ అనేక ప్రభుత్వ కార్యక్రమాలతో పాటు చిన్నారులకు పోషకాహారాన్ని అందిస్తూ విద్యాబుద్ధులు నేర్పుతున్నారని వారికి కనీస వేతనం 18 వేల రూపాయలను కేటాయించి ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని కోరారు. మా హక్కుల కోసం గత ప్రభుత్వంలో సమ్మె నిర్వహించగా నాటి ప్రభుత్వం మాపై అక్రమ కేసులు బనాయించిందని ఆ కేసులను వెంటనే ఉపసంహరించుకునేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని అన్నారు. అద్దె భవనాలలో నడుస్తున్న సెంటర్లకు వెంటనే అద్దెను చెల్లించాలని ప్రభుత్వం ఇస్తున్న డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు పిఎఫ్ ఈఎస్ఐ లను కూడా అమలు చేయాలని కోరారు. తిన్నావారులకు నాణ్యమైన ఆహారాన్ని అందించేందుకు నాణ్యమైన సరుకులను సలహార చేసి మౌలిక వసతులతో కూడిన అంగన్వాడీ సెంటర్లను ఏర్పాటు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి సుదనబోయిన రమేష్, సహాయ కార్యదర్శి రాజు, ఏఐటీయూసీ నాయకులు యాదమ్మ, స్వరాజ్యం, ఇందిరా, స్వప్న, కవిత, ప్రసన్న, సునీత, సరస్వతి, నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# గ్రంథాలయ సెస్ చలానా చెల్లించాలి

## స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్

**నల్గొండ, అక్షిత ప్రతినిధి :**

గ్రంథాలయ సెస్ కింద వసూలు చేసిన మొత్తాన్ని క్రమం తప్పకుండా ఎప్పటికప్పుడు ప్రభుత్వ చలానా చెల్లించాలని స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్ మున్సిపల్ కమిషనర్లు, పంచాయతీ అధికారులను ఆదేశించారు.బుధవారం తన ఛాంబర్ లో గ్రంథాలయ సెస్ వసూలు, వినియోగంపై నిర్వహించిన సమీక్ష లో ఆయన మాట్లాడుతూ మున్సిపాలిటీలు, గ్రామపంచాయతీలు



వసూలు చేసే ఆస్తిపన్ను కు అదనంగా గ్రంథాలయ సెస్ లెవీని వసూలుచేసి గ్రంథాలయ సంస్థకు జమ చేయాల్సి ఉందని, ప్రభుత్వ ఆదేశాల ప్రకారం ఈ సెస్ మొత్తాన్ని ఎప్పటికప్పుడు ప్రభుత్వం నిర్దేశించిన ప్రకారం జమ చేయాలని ఆదేశించారు. దీని ద్వారా గ్రంథాలయాల అభివృద్ధికి కావాల్సిన పుస్తకాలు, భవనాల నిర్మాణం, విద్యుత్ బిల్లులు, వేతనాల చెల్లింపు, తదితర అవసరాలకు వినియోగించడం జరుగుతుందని తెలిపారు.ఈ సమావేశంలో జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి బి. బాలమ్మ,జిల్లాలోని అందరు మున్సిపల్ కమిషనర్లు, ఆడిట్ అధికారి, జిల్లా పంచాయతీ అధికారి హాజరయ్యారు.

# హెల్త్ కార్డులు, ఇంటి స్థలాలకై కృషి







## జర్నలిస్టుల సమస్యలను సీఎం దృష్టికి తెస్తా

### జగిత్యాల జిల్లా టీయూడబ్ల్యూజే సభలో మంత్రి అడ్లూరి లక్ష్మణ్

**జగిత్యాల, అక్షిత ప్రతినిధి :**

జర్నలిస్టుల కష్టాలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి, వాటి పరిష్కారానికి గాను టీయూడబ్ల్యూజే సంఘానికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ హామీ ఇచ్చారు. బుధవారం నాడు జగిత్యాల పట్టణంలోని సుమంగళి ఫంక్షన్ హాలులో జరిగిన తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం (టీయూడబ్ల్యూజే) జగిత్యాల జిల్లా తృతీయ మహా సభకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధిగా వృత్తి ధర్మాన్ని నిర్వర్తించే జర్నలిస్టుల సంక్షేమానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆయన అన్నారు. ముఖ్యంగా టీయూడబ్ల్యూజే కోరుతున్న జర్నలిస్టుల హెల్త్ కార్డులు, ఇంటి స్థలాలు, ఇళ్ల మంజూరీకి తాను ప్రత్యేక కృషి చేస్తానని మంత్రి భరోసా ఇచ్చారు. జర్నలిస్టులకు, ప్రభుత్వానికి మధ్య స్నేహ పూర్వక సంబంధాలుంటేనే ప్రజలకు మేలు జరుగుతుందన్నారు. టీయూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షులు కే. విరాహత్ అలీ మాట్లాడుతూ ఏ ప్రభుత్వం నుండి కూడా ఏనాడూ జర్నలిస్టులు గొంతెమ్మ కోరికలు ఆశించలేదని, కేవలం తమ జీవితాలకు భరోసాను ఆశించినట్లు ఆయన స్పష్టం చేసారు. వృత్తిలో మానసిక ఒత్తిళ్లకు గురయ్యే జర్నలిస్టుల కోసం ఆరోగ్య పథకాన్ని ప్రవేశ పెట్టాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉంటుందన్నారు. అలాగే ఏళ్ళ తరబడి ఆర్థిక కష్టాల మధ్య దుర్భర జీవితాలు కొనసాగిస్తున్న జర్నలిస్టుల ఇంటి స్థలాలు, ఇళ్ల కోరికను తీర్చాలని విరాహత్ అలీ కోరారు. ఇంకా ఈ సభలో జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్, కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ కుమార్, మాజీ మంత్రి, కరీంనగర్ ఎమ్మెల్సీ ఎల్. రమణ, టీయుడబ్ల్యూజే రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే. రాంనారాయణ, ఐజేయు జాతీయ కార్యవర్గ సభ్యులు నగునూరి శేఖర్, మహారాష్ట్ర స్టేట్ వర్కింగ్ జర్నలిస్ట్స్ యూనియన్ అధ్యక్షుడు గుండారి శ్రీనివాస్, జిల్లా పరిషత్ మాజీ చైర్ పర్సన్ వసంత, మాజీ మున్సిపల్ చైర్మన్ జ్యోతి, టీయుడబ్ల్యూజే రాష్ట్ర ఉపాధ్యక్షుడు బుర్ర సంపత్ కుమార్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సురేందర్ కుమార్, ఎలగందుల రవీందర్, కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు గాండ్ల శ్రీనివాస్ లతో పాటు దాదాపు 400మంది జర్నలిస్టులు హాజరయ్యారు.

# సర్వే డబ్బులు చెల్లించాలి

**మిర్యాలగూడ, జూలై 9 అక్షిత ప్రతినిధి :**



మిర్యాలగూడ పట్టణంలోని సమగ్ర కుటుంబ నిర్వహించిన తాలూకు డబ్బులు వెంటనే చెల్లించాలని కోరుతూ అంగన్వాడి టీచర్స్ హెల్పర్స్ యూనియన్(సిఐటియు) ఆధ్వర్యంలో బుధవారం స్థానిక మున్సిపల్ కమిషనర్ జీ. శ్రీనివాస్ కు వినతిపత్రం బుధవారం సమర్పించారు. సర్వేకు ముందు ఒకొక్క టీచర్ కురాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో సర్వే నిర్వహించిన అంగన్వాడి టీచర్స్ కు పది వేల రూపాయల చొప్పున ఇస్తామని చెప్పారని వారన్నారు. అన్ని జిల్లాల్లో చెల్లించారని వారు పేర్కొన్నారు. సంవత్సరాలు గడిచిన నేటి వరకు చెల్లించలేదని వెంటనే చెల్లించాలని వారు కోరారు. కార్యక్రమంలో యూనియన్ జిల్లా కమిటి సభ్యులు ఇంద్రపల్లి సైదమ్మ, ఎం.ప్రమీల, డి.రాణి, ఎం.లింగమ్మ, జి.ఝాన్సీరాణి, సునీత, ఎం.నాగమణి, ఏ.మంగమ్మ, ధనలక్ష్మి, భారతి జూలకంటి మల్లీశ్వరిలు పాల్గొన్నారు.

# ప్రైవేటు పరం చేయాలన్న ఆలోచన విరమించాలి

**మిర్యాలగూడ, జూలై 9 అక్షిత ప్రతినిధి :**

విద్యుత్ సంస్థలను ప్రైవేటు పరం చేయవద్దని విద్యుత్ శాఖ అధికారులు, ఉద్యోగుల జెఏసీ పిలుపు మేరకు బుధవారం స్థానిక విద్యుత్ శాఖ డివిజన్ కార్యాలయం ముందు అధికారులు, సిబ్బంది నిరసన ప్రదర్శన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం విద్యుత్ శాఖను ప్రైవేటు పరం చేయాలన్న ఆలోచన విరమించాలని కోరారు. ఉద్యోగ కార్మిక విధానాలను కేంద్ర ప్రభుత్వం విడనాడాలన్నారు. కార్యక్రమంలో డివిజనల్ ఇంజనీర్ శ్రీనివాసాచారి, అడిషనల్ డివిజనల్ ఇంజనీర్ కె.రవికుమార్, ఎఇలు రవీందర్ రెడ్డి, అమర్ సింగ్, నవీన్, ఉద్యోగ సంఘాల నాయకులు కే.విజయకుమార్, రాజేశ్వరరావులున్నారు.




# పేదలకు వరం ఇందిరమ్మ ఇల్లు

**మండలంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి శంకుస్థాపన**

**గడిచిన ప్రభుత్వంలో ఇండ్లు కట్టించలేదు..**

**ఇందిరమ్మ రాజ్యంలో పార్టీలు లేవు ప్రతి పేద వారికి మేలు చేయడమే లక్ష్యం..**

**ముఖ్యమంత్రికి మీ ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలి**

**నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం**

**రామన్నపేట అక్షిత ప్రతినిధి**

పేదలకు వరం ఇందిరమ్మ ఇల్లు అని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. బుధవారం మండలంలోని సిరిపురం, కుమ్మాయిగూడెం, మండల కేంద్రం దుబ్బాక మునిపంపుల పల్లివాడ



ఎన్నారం కుంకుడుపాముల గ్రామాలలో మంజూరైన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రతి ఇల్లు లేని పేదవారికి ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చే లక్ష్యంతో కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుందని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం తెలిపారు. ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను కచ్చితంగా నిలబెట్టుకుంటుందని వెల్లడించారు.రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించేందుకు ప్రతి కార్యకర్త, నాయకుడు ఒక సైనికునిలా పని చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో వలిగొండ రామన్నపేట మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మండల పార్టీ అధ్యక్షులు సిరిగిరెడ్డి మల్లారెడ్డి, సింగిల్ విండో చైర్మన్ నంద్యాల బిక్షం రెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు గంగుల వెంకట్ రాజిరెడ్డి, జినుకల ప్రభాకర్,పున్న రమేష్, పున్న జగన్ మోహన్,తిమ్మాపురం మహేందర్ రెడ్డి, గోదాసు పృథ్వి, ఎండి రెహాన్,అప్పం లక్ష్మీ నర్సు,మదూరి జ్యోతి, బొడ్డు సురేందర్ రావు, ఎండి జమీరుద్దీన్, జెల్లా వెంకటేష్,కూనూరు సాయి కుమార్ గౌడ్, ఎండి అక్రమ్, బొక్క జయ చందర్ రెడ్డి తదితరులు ఉన్నారు.



Edited, Printed, Published & Owned by Mathangi Guruvaiah, and Printed at Spoorthi Publications, H.No.7-1059/1, Bangarugadda, Miryalaguda, Nalgonda District - Telangana, and Published at H.No.7-1059/1,Bangarugadda, Miryalaguda, Nalgonda District - Telangana. Editor : Mathangi Guruvaiah, Email : akshithadaily@gmail.com, Cell: 9000556444 RNI NO.APTEL/2011/37073

## వాటర్ ట్యాంకుకు కనెక్షన్ ఇప్పించాలి



వార్త 8లో

www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY

తెలంగాణ దిక్సూచి

గురువారం, 10 జూలై 2025 పేజీలు : 8

# మూడు రకాలుగా విభజించాలి

## భూ భారతి దరఖాస్తుల పరిశీలన ..కలెక్టర్ ఇలా త్రిపాఠి



వార్త 2లో



## కుత్బుల్లాపూర్ తాసిల్దార్‌ను కలిసిన ఎమ్మార్పీఎస్ నాయకులు..

వార్త 8లో



## నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలి

వార్త 8లో

## సమ్మెలో అన్ని ట్రేడ్ యూనియన్ల కార్మికులు

### మిర్యాలగూడలో కార్మికుల భారీ ర్యాలీ



వార్త 8లో

# ఆగస్టు 15 లోగా పరిష్కరించాలి

## భూ భారతి దరఖాస్తుల పరిశీలన కలెక్టర్ విజయేందిర బోయి



వార్త 2లో



## పల్లాను పరామర్శించిన పలివెల బిఆర్ఎస్ నాయకులు

వార్త 8లో

# మూడు రకాలుగా విభజించాలి

## భూ భారతి దరఖాస్తుల పరిశీలన కలెక్టర్ ఇలా త్రిపాఠి






**నల్గొండ, అక్షిత ప్రతినిధి :**

భూ భారతిపై వచ్చిన దరఖాస్తులన్నింటిని 3 రకాలుగా విభజించుకుని పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి రెవెన్యూ అధికారులకు సూచించారు. సాదాబైనామాలు, తిరస్కరణకు గురైనవి, అంగీకరించిన దరఖాస్తులుగా మూడు భాగాలుగా విభజించుకోవాలని, ప్రతిరోజు ఈ వివరాలన్నింటినీ స్ప్రెడ్ షీట్లో పంపించాలని చెప్పారు.బుధవారం జిల్లా కలెక్టర్ నల్గొండ జిల్లా, నార్కెట్పల్లి మండల తహసిల్దార్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి మీ సేవ ద్వారా తహసిల్దార్ కార్యాలయానికి నూతన రేషన్ కార్డులకై వచ్చిన యూనిట్లు,కొత్త దరఖాస్తుల వివరాలను ఆర్ఐ లాగిన్ తో పరిశీలించారు. అలాగే రేషన్ కార్డులపై తహసీల్దార్ కార్యాలయంలో తీసుకొన్న చర్యలు పరిశీలించారు. భూ భారతి పై ఎన్ని దరఖాస్తులు వచ్చాయని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె తహసిల్దార్ ,ఆర్ ఐలకు భూ భారతి దరఖాస్తుల పరిశీలన, పరిష్కారంపై సూచనలు చేశారు. అంతకు ముందు జిల్లా కలెక్టర్ మీ-సేవ కేంద్రానికి వెళ్లి మీ- సేవ కేంద్రానికి ధ్రువపత్రాల కోసం వచ్చిన దరఖాస్తులు, రేషన్ కార్డులకై వచ్చిన దరఖాస్తులు , పెండింగ్లో ఉన్న దరఖాస్తులు పరిశీలించారు. అంతేకాక ప్రభుత్వం నిర్దేశించిన ధరల ప్రకారమే ఫీజులు తీసుకోవాలని మీ-సేవ ఆపరేటర్ ను ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు వెళ్లి విద్యార్థుల చదువు, సౌకర్యాలు, పరిశుభ్రత, తదితర అంశాలను పరిశీలించారు. కాగా ఇక్కడ నాలుగు తరగతి గదులకు మరమ్మతులు అవసరమని గుర్తించి వాటిని ఆధునీకరించాలని ఆదేశించారు. అలాగే బాలురు, బాలికలకు మరుగుదొడ్లు మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు. ఆ తర్వాత జిల్లా కలెక్టర్ రైతు మిత్ర ట్రేడర్స్ ఎరువుల దుకాణాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి అన్ని రకాల ఎరువులను ఆన్లైన్లోనే అమ్మాలని, ఆఫ్ లైన్ లో అమ్మవద్దని యాజమాన్యాన్ని ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గోడౌన్ ను సైతం తనిఖీ చేశారు . ప్రభుత్వం నిర్దేశించిన ధరల ప్రకారమే ఎరువులు అమ్మాలని ,లేనట్లయితే కఠిన చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ హెచ్చరించారు. నల్గొండ ఆర్డీవో వై. అశోక్ రెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి శ్రవణ్,డి ఈ ఓ భిక్షపతి,డి ఎస్ ఓ వెంకటేశం, మత్స్య శాఖ ఏడి చరిత, నార్కెట్ పల్లి తహసిల్దార్ వెంకటేశ్వరరావు, తదితరులు జిల్లా కలెక్టర్ వెంట ఉన్నారు.

## ఆగస్టు 15 లోగా పరిష్కరించాలి

### భూ భారతి దరఖాస్తుల పరిశీలన

### కలెక్టర్ విజయేందిర బోయి



**మహబూబ్ నగర్, అక్షిత ప్రతినిధి :**

భూ భారతి రెవెన్యూ సదస్సులలో భూ సమస్యలపై వచ్చిన దరఖాస్తులను ఆగస్టు 15 లోగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి అధికారులను ఆదేశించారు.భూత్పూర్ మండలం తహసీల్దార్ కార్యాలయాన్ని బుధవారం ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. రెవెన్యూ దరఖాస్తులను పరిశీలించారు. తహశీల్దార్ కార్యాలయంలో భూ భారతి రెవెన్యూ సదస్సులలో వచ్చిన దరఖాస్తులు పరిష్కారంపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భూత్పూర్ మండలంలో జరిగిన రెవెన్యూ సదస్సులలో 635 మంది భూ సమస్యలకు సంబంధించి దరఖాస్తు చేసుకోగా వాటిలో 310 మందికి నోటీసులు అందజేశామని తహశీల్దార్ వివరించారు.దరఖాస్తులలో మిస్సింగ్ సర్వే నెంబర్ , సాదా బైనామా, తదితర సమస్యలపై దరఖాస్తులు వచ్చాయని కలెక్టర్ కు వివరించారు తెలిపారు. దరఖాస్తులు విచారణ త్వరగా పూర్తి చేసి పరిష్కరించాలని సూచించారు. సమావేశంలో తహసీల్దార్ కిషన్, నాయబ్ తహసీల్దార్ గీత, ఆర్ఐ వెంకటేష్, రెవిన్యూ సిబ్బంది, ఉన్నారు.

## కార్మిక సంఘాల దేశ వ్యాపిత సార్వత్రిక సమ్మె విజయవంతం

### కార్మిక హక్కులను కాలరాస్తున్న నరేంద్రమోదీ ప్రభుత్వాన్ని గద్దె దించుతాం

### చెడే చంద్రయ్య సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు




**అడ్డగూడూరు, అక్షిత ప్రతినిధి**

కేంద్ర కార్మిక సంఘాలు జులై 9 శుక్రవారం తలపెట్టిన దేశ వ్యాపిత సార్వత్రిక సమ్మె విజయవంతం అయిందని, కార్మిక హక్కులను కాలరాస్తున్న నరేంద్రమోదీ ప్రభుత్వాన్ని గద్దె దించాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చేడ చంద్రయ్య పిలుపునిచ్చారు. అడ్డగూడూరు మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద ఏఐటియుసి ఆశా వర్కర్స్ కార్మికుల ఆధ్వర్యంలో నిరసన ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చెడే చంద్రయ్య సీపీఐ మండల కార్యదర్శి రేఖల శ్రీనివాస్ జిల్లా సమితి సభ్యులు ఉప్పుల శాంతికుమార్ సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా చెడే చంద్రయ్య మాట్లాడుతూ.. నరేంద్ర మోదీ ఆధ్వర్యంలోని కేంద్ర ప్రభుత్వం అనుసరించిన ఆర్థిక విధానాల కారణంగా, పేదరికం, అసమానతలు, ఆకలి, నిరుద్యోగం పెరిగాయన్నారు. మరొక వైపు కార్పొరేట్ కుటుంబాల ఆస్తులు, సంపద పెరిగాయని అన్నారు , కార్మికులు పోరాడి, అనేక త్యాగాలు చేసి సాధించుకున్న హక్కులన్నిటినీ రద్దు చేయడానికి నరేంద్రమోదీ ప్రభుత్వం కుయుక్తులు పన్నారన్నారు. రాజ్యాంగ స్ఫూర్తిని, సుప్రీంకోర్టు తీర్పులనూ, ఇంటర్నేషనల్ లేబర్ ఆర్గనైజేషన్ మార్గదర్శకాలన్నిటినీ భూస్థాపితం చేయడమే పనిగా మోడీ ప్రయత్నం చేస్తున్నారన్నారు. కార్మిక కోడ్ లు అమలులోకి వస్తే ఎనిమిది గంటల పనిదినం, కనీస వేతనాలు, సామాజిక భద్రత సంఘం పెట్టుకునే హక్కు సంఘాల రిజిస్ట్రేషన్లు-గుర్తింపు, సమిష్టి బేరసారాల హక్కు, సమ్మె హక్కు, ఆందోళనలు చేసే హక్కులు అన్నీ తీవ్రమైన ప్రమాదంలో పడిపోతాయని ఆవేదన వ్యక్తంచేశారు. కార్మిక వర్గ హక్కులపై జరుగుతున్న దాడిని ప్రజలంతా ప్రజాస్వామ్యం పై దాడిగా భావించాలన్నారు. బీఎన్ఎస్ (భారతీయ న్యాయ సంహిత) చట్టాలను పౌర హక్కులపై దాడికి ప్రయోగిస్తున్నారని. బీఎన్ఎస్ చట్టంలోని సెక్షన్ 111 ప్రకారం, కార్మికులు సంఘటితంగా తమ హక్కులను డిమాండ్ చేస్తే, దాన్ని సంఘటిత నేరంగా పరిగణించి, తీవ్రమైన జైలుశిక్షలు, పెనాల్టీలు విధిస్తున్నారని ధ్వజమెత్తారు.కేంద్ర ప్రభుత్వ ఈ చర్యలన్నీ కార్పొరేట్లు అంబానీ, ఆదానీ ల ప్రయోజనాల కోసమే,చట్టాల సంస్కరణలు తీసుకువస్తున్నారని ధ్వజమెత్తారు. .ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు చెడిపల్లి రవీందర్, ఏఐటియుసి నాయకులు సుధాకర్,తరుణ్ ఏఐఎస్ఎఫ్ నాయకులు చిప్పలపల్లి వంశీ ఉప్పుల వంశీ ఆశా వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షురాలు పసల మగ్దలీన,ప్రధాన కార్యదర్శి ,ఎడ్ల అమృత, సభ్యులు సిహెచ్ మంగమ్మ, సరిత, మహాలక్ష్మి , ఆశా కార్యకర్తలు దుర్గమ్మ మదనమ్మ నాగమణి,సుమతి, శైలజ, శ్రీదేవి,ఇందిర, పుష్పలత, సునీత, స్వరూప, సురాంబా, సుజాత, స్వప్న, శోభ, భాగ్య, నాగలక్ష్మి,మధుర, సువర్ణ,అశ్విని, కార్మికులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే పల్లా ను పరామర్శించిన బీఆర్ఎస్ నాయకులు

**చేర్యాల, అక్షిత ప్రతినిధి:**

ఇటీవల కాలుకు ఫ్యాక్చరై శస్త్ర చికిత్స అనంతరం హైదరాబాద్ లోని వారి నివాసంలో విశ్రాంతి తీసుకుంటున్న జనగామ ఎమ్మెల్యే డా.పల్లా రాజేశ్వర్ రెడ్డిని బుధవారం హైదరాబాద్ లోని మొయినాబాద్ లో ఆయన నివాసంలో చేర్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ సుంకరి మల్లేశం గౌడ్, చేర్యాల మండల మహిళా అధ్యక్షురాలు మీస పార్వతి సత్యనారాయణ, మండల ప్రధాన కార్యదర్శి కోతి దాసు, శనిగరం లక్ష్మణ్, శనిగరం రమేష్, జంగిటి బిక్షపతి, కడుదూరి వీరయ్య, రణం ప్రశాంత్, కోతి ఆంద్రయ్య, కూస మహేష్ రెడ్డి, మల్లమర్రి నవీన్, ముచ్చాల వంశీ, గోనెపల్లి మహేష్, బాపు శ్రీను, తాటికొండ చక్రధర్, ఎమ్మెల్యేను పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.



# పిడియస్‌యూ ఖమ్మం జిల్లా నూతన కమిటీ ఎన్నిక

## -అధ్యక్షులు లక్ష్మణ్,ప్రధాన కార్యదర్శిగా వెంకటేష్



**ఖమ్మం /అక్షిత బ్యూరో :**

ఖమ్మం జిల్లా పిడియస్ యూ నూతన జిల్లా అధ్యక్ష కార్యదర్శులుగా తిప్పారపు లక్ష్మణ్ ఒంగూరి వెంకటేష్ ఉపాధ్యక్షుల గా వినయ్ యశ్వంత్ సహాయ కార్యదర్శులుగా సాధిక్ చందు కోశాధికారి శశి కిరణ్ లతో పాటు జిల్లా కమిటీ బృందం 10 మంది సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నికైనట్లుగా పిడియస్ యూ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కాంపాటి పృథ్వీ బుధవారం ప్రకటించారు. పిడియస్ యూ ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం నిర్మాణ జనరల్ బాడీ సమావేశం జరిగిన సందర్భంగా జిల్లా నలుమూలల నుండి హాజరైన విద్యార్థి ప్రతినిధులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు. నూతనంగా ఎన్నికైన జిల్లా అధ్యక్ష కార్యదర్శులు లక్ష్మణ్ వెంకటేష్ లు మాట్లాడుతూ నేడు తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ విద్యా వ్యవస్థ అస్త వ్యస్తవ్యస్తంగా మారిపోయిందని రాష్ట్రంలో ప్రభుత్వ బడులలో ఒక్క ఉపాధ్యాయుడు మాత్రమే ఉండి నడుస్తున్న పాఠశాలలు కొనసాగుతున్నా కాంగ్రెస్ ప్రభుత్వం ఉపాధ్యాయుల సమస్యను పరిష్కరించలేకపోతుందని అంతేకాకుండా మరుగుదొడ్లు మంచినీటి సమస్య ఉన్నా ఏమాత్రం పట్టింపు లేకుండా వ్యవహరిస్తుందని తెలిపారు. రాష్ట్రంలో ఇంజనీరింగ్ అడ్మిషన్లు జరుగుతుంటే ప్రైవేటు విద్యాసంస్థలు విచ్చలవిడిగా డొనేషన్ లు తీసుకుంటూ విద్యార్థులను అనేక ఇబ్బందులకు గురి చేస్తున్నా ప్రభుత్వ అధికారులు పట్టించుకోవడంలేదని అన్నారు. రాష్ట్రంలో విచ్చలవిడిగా గురుకులాలను ఏర్పాటు చేసి గురుకులాల లో విద్యార్థులుఎదుర్కొనే సమస్యలను గాలికి వదిలేసారని అన్నారు. రాష్ట్రంలో ఫీజు రియంబర్స్మెంట్ సమస్యను నేటిక పరిష్కరించకుండా విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతున్నారని తెలిపారు.ఇప్పటికైనా విద్యార్థుల సమస్యలు పరిష్కరించి కాంగ్రెస్ చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని డిమాండ్ చేశారు.

# నేలకొండపల్లి సర్పంచ్ గా ఒక ఛాన్స్ ఇవ్వండి

## -అభివృద్ధి అంటే ఏమిటో చేసి చూపిస్తా
## -నా నేలకొండపల్లి అభివృద్దే నా ధ్యేయం
## -సర్పంచ్ ఆశావాహుడు కొడవటికంటీ శివయ్య

**ఖమ్మం /అక్షిత బ్యూరో :**

నేలకొండపల్లి సర్పంచ్ గా ఒక్క ఛాన్స్ ఇస్తే అభివృద్ధి అంటే ఏమిటో చేసి చూపిస్తానని నేలకొండపల్లి స్థానిక వాసి పూజారి కొడవటికంటీ శివయ్య కోరుతున్నారు. నేలకొండపల్లి గ్రామ వాసి స్థానిక పూజారి శివయ్య ఈసారి నేలకొండపల్లి మేజర్ గ్రామ పంచాయతీ బరిలో పోటీ చేసేందుకు ఆసక్తి చూపుతున్నారు. స్థానికుడిని ప్రజల సమస్యలు తెలిసిన వాడిని ప్రజల మధ్యలో తిరిగిన వాడిని నేలకొండపల్లి సర్పంచ్ గా ఒకే ఒక్కసారి అవకాశం ఇవ్వండి నా నేలకొండపల్లి ని ఎలా అభివృద్ధి చేయాలో చేసి చూపిస్తానని అంటున్నారు. ఈసారి నేలకొండపల్లి సర్పంచ్ బరిలో దిగటం ఖాయమని మా ప్రతినిధితో తెలిపారు. ప్రజలకు ఎలాంటి సమస్యలు వచ్చినా వెంటనే పరిష్కరిస్తానని బర్త్ డెత్ సర్టిఫికెట్స్ ఎలాంటి సర్టిఫికెట్స్ దరఖాస్తు చేసిన 48 గంటల్లో దరఖాస్తు దారుల ఇంటికి పంపిస్తానని ఇంటి నిర్మాణం అనుమతులు 24 గంటల్లో మంజూరు చేసేలా చూస్తానని గ్రామ



ప్రజలకు ఎలాంటి పారిశుద్ధ్యం డ్రైనేజీ సమస్య రాకుండా వెంటనే పరిష్కరిస్తానని గ్రామ ప్రజల కోసం ఉచితంగా వాటర్ ప్లాంట్ ఏర్పాటుచేసి మినరల్ వాటర్ సౌకర్యం కల్పిస్తానని నేలకొండపల్లిలో బస్టాండ్ తో పాటు పిఎస్సార్ సెంటర్ పాత బస్టాండ్ సెంటర్ల బస్సు షెల్టర్లు నిర్మిస్తానని గ్రామపంచాయతీలో నలువైపులా సెంట్రల్ లైటింగ్ సిస్టం అందుబాటులో తీసుకొస్తానని పాత బస్టాండ్ నుండి పెట్రోల్ బంక్ వరకు భక్త రామదాసు ధ్యాన మందిరం వైపు విశాలమైన రోడ్డు నిర్మాణం కోసం కృషి చేస్తానని ఎస్సీ కాలనీ ఎస్సీ బీసీ కాలనీలలో సీసీ రోడ్డు సైడ్లు డ్రైనేజీలు నిర్మాణం పూర్తి చేస్తానని హామీ ఇస్తున్నారు. నేలకొండపల్లిలో ఉన్న సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని అద్భుతమైన రీతిలో నిర్మించేలా చేసి ప్రజలకు అందుబాటులో తీసుకొచ్చే విధంగా ప్రయత్నం చేస్తానని తెలిపారు. నిత్యం ప్రజల మధ్యలో ఉంటూ నేలకొండపల్లిలో 14 వార్డులలో పర్యటించి ప్రజా సమస్యలు తీర్చుతానని తెలిపారు. నేను పుట్టిన నా నేలకొండపల్లి గ్రామాన్ని అభివృద్ధి చేయడానికి మాత్రమే సర్పంచ్ గా కావాలనుకుంటున్నానని ప్రభుత్వ సొమ్ము రూపాయి కూడా నాకు అవసరం లేదని కుల మతాలు వర్గ విభేదాలు లేకుండా మీ అందరి వాడిగా నాకు అవకాశం కల్పించాలని మా నేలకొండపల్లి వాసులకు సేవ చేసే అవకాశం కల్పించాలని కోరుతున్నారు.



# కేంద్రంలో బిజెపి ప్రభుత్వం..కార్మిక హక్కులను కాలరాస్తున్న పాలకులు..

## నాలుగు లేబర్ కోర్డు రద్దు చేయాలని కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలి..
## సిఐటియు దుండిగల్ మండల కన్వీనర్ బొడిగె.లింగస్వామి.

**మేడ్చల్, అక్షిత బ్యూరో :**




దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో భాగంగా బుధవారం.కేంద్ర బిజెపి ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలను అవలంబిస్తుందని పెట్టుబడిదారుల ప్రయోజనం కోసం కార్మిక వర్గాన్ని బలిచ్చేందుకు తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోర్సు రద్దు చేయాలని కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని అధిక ధరలను తగ్గించాలని సిఐటియు దుండిగల్ గండిమైసమ్మ మండల కమిటీ ఆధ్వర్యంలో... గండిమైసమ్మ చౌరస్తాలో ర్యాలీ రాస్తారోకో నిర్వహించారు.ఈ సందర్భంగా సిఐటియు మండల కన్వీనర్ బొడిగె .లింగస్వామి మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికులను కట్టు బానిసల్లాగా తయారు చేయడం కోసం కార్మిక చట్టాలను మారుస్తూ పెట్టుబడిదారులకు అనుకూలంగా ఉన్నారని ఈ పాలకులు కార్మికులకు వ్యతిరేకులని అన్నారు ఎనిమిది గంటల పని విధానాన్ని లేకుండా చేసి జీవో 282ను తీసుకొచ్చి 10: గ .డ్యూటీ చేయాలని కార్మికులను ఇబ్బందుల గురి చేసే విధంగా పెట్టుబడిదారుల లాభాల కోసం కార్మికులను బానిసలుగా చేయడం కోసం ప్రయత్నిస్తున్నారని తెలిపారు అదేవిధంగా వివిధ రంగాలలో పనిచేసే కార్మికులని ప్రభుత్వ ఉద్యోగులకు గుర్తించి పర్మినెంట్ చేయాలని కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇవ్వాలని పెన్షన్ సౌకర్యం కల్పించాలని కార్మికులపై పని భారం తగ్గించాలని డిమాండ్ చేశారు అదేవిధంగా ప్రభుత్వ రంగ సంస్థలను కాపాడాలని అసంఘటిత రంగ కార్మికుల్ని ఆదుకోవాలని భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు ఎస్ సత్యనారాయణ వీరమల్లు సత్యం నరసింహా ఎల్లయ్య సూరి పెంటేష్ శ్రీను రాధా అనిత హంస లలిత పద్మ స్వరూప పద్మావతి నవనీత తదితరులు పాల్గొన్నారు



# ప్రతి పేదవాడి ఇంటి కలను నెరవేర్చాలన్నదే కాంగ్రెస్ సంకల్పం

## మహాదేవుని శ్రీనివాస్ కొమురవెల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు



**కొమురవెల్లి అక్షిత న్యూస్:**

మండలంలోని మర్రి ముస్త్యాల గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులకు జనగామ డిసిసి అధ్యక్షులు కొమ్మూరి ప్రతాపరెడ్డిఆదేశాల మేరకు భూమి పూజ చేసిన కొమురవెల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహాదేవుని శ్రీనివాస్.ఈ సందర్భంగా మహాదేవుని శ్రీనివాస్ మాట్లాడుతూ గత పాలకులు పేదల ఇంటి కలను నిర్లక్ష్యం చేసినప్పటికీ, ప్రజల ఆకాంక్షలను గుర్తించి, ఈ రోజు మా ప్రజా ప్రభుత్వం ఆ కలను సాకారం చేస్తోంది అని పేర్కొన్నారు.రాష్ట్రంలోని కోటి పది లక్షల కుటుంబాలలో 93 లక్షల కుటుంబాలకు సంక్షేమ పథకాలను అందించగలగడం మాకు గర్వకారణం.ఇందిరమ్మ ఇళ్ల కోసం కేవలం మొదటి ఏడాదిలోనే రూ.22,500 కోట్లు ఖర్చు చేయడం దేశంలోనే ఓ రికార్డు.

ప్రతి పేద కుటుంబానికి ఇంటి కల నెరవేర్చేలా మొదటి దశలోనే నాలుగు లక్షల ఇళ్ల నిర్మాణం ప్రారంభించాం అని అన్నారు.పేద కుటుంబానికి రేషన్ బియ్యం, రూ.500 గ్యాస్, ఉచిత విద్యుత్, పెన్షన్లు, ఉపాధి హామీ, ఫీజు రీయింబర్స్‌మెంట్, ఆరోగ్యశ్రీ, రైతు రుణమాఫీ, మహిళలకు వడ్డీ లేని రుణాలు,ఇలా అనేక సంక్షేమ పథకాల ద్వారా ప్రజల జీవితాల్లో వెలుగులు నింపుతున్నాంఅనిఅన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజల అవసరాలే ప్రభుత్వ విధానాలుగామారుతున్నాయి. ఒక మనసున్న ప్రభుత్వం ఎలా ఉండాలో మా ప్రభుత్వం స్పష్టంగా చాటి చూపుతోంది అనిఅన్నారు.ఈకార్యక్రమంలో మండల కార్యదర్శి సార్ల లింగం, మండల కిసాన్ సెల్ అధ్యక్షులు బొచ్చు ఎల్లయ్య, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎరుపుల రాజు, కిరణ్, మండల కార్యదర్శి పంజాల మల్లేశం, సోషల్ మీడియా చింతల రమేష్ రాజ్, కిష్టంపేట సంపత్,మర్రి ముస్త్యాల గ్రామ అధ్యక్షులు తురాయి నవీన్ గౌడ్, పుల్లం బిక్షపతి గౌడ్, మండల ఆర్గనైజర్ సెక్రెటరీ జింగాని రవి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ వంగ కృష్ణారెడ్డి, మండల యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ వంగ ప్రసాద్ రెడ్డి, మంత్రి రాజు, మంత్రి శ్రీనివాస్, వంగ సంజీవరెడ్డి, పిన్నింటి రామిరెడ్డి, మంత్రి బిక్షపతి, రంగు ఐలేని గౌడ్, దువ్వల రమేష్ మరియు మర్రిముస్యాల గ్రామ నాయకులు పాల్గొన్నారు.

# పెట్టుబడిదారుల ప్రయోజనాల కోసమే లేబర్ కోడులు

## ప్రజా సంఘాల ఆధ్వర్యంలో కొమురవెల్లి లో నిరసన ప్రదర్శన

**కొమురవెల్లి అక్షిత న్యూస్:**

బుధవారందేశవ్యాప్తంగా నరేంద్ర మోడీ అవలంబిస్తున్న కార్మిక రైతాంగ ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా అన్ని కార్మిక రైతు సంఘాలు ఇచ్చిన దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో భాగంగా కొమురవెల్లి లో ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ చేశారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు తాడూరి రవీందర్ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బద్దిపడగ కృష్ణారెడ్డి వారు మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపిప్రభుత్వంపెట్టుబడిదారుల ప్రయోజనాల కోసం కార్మిక వర్గ హక్కుల్ని కాలరాస్తూ కార్మికులను కట్టు బానిసలు చేసే విధానాలు అమలు చేస్తుందనివారుమండిపడ్డారు. దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను పురస్కరించుకొని సిఐటియు ప్రజా సంఘాల ఆధ్వర్యంలో వారు మాట్లాడుతూ కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడులను తీసుకువచ్చి కార్మికులహక్కుల ను కాల రాస్తుందన్నారు. ఈ నాలుగు లేబర్ కోడులు కనుక అమలు అయితే కార్మికులకు సంఘం పెట్టుకునే హక్కు లేకుండా పోతుందన్నారు. అలాగే సమ్మె చేసే హక్కు లేకుండా పని గంటల పెంపు కార్మికులకు భద్రత లేకుండా పోతుందన్నారు. కేంద్ర బిజెపి ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలను ప్రతిఘటిస్తూ కార్మికులు ఐక్యంగా పోరాటం నిర్వహించాలన్నారు. దేశ ఆర్థిక వ్యవస్థకు మూల స్తంభాలైన ప్రభుత్వ రంగ సంస్థలను ధ్వంసం చేస్తూ ప్రభుత్వ రంగంలో కార్మికుల ఉద్యమంపై దాడి చేస్తుందని మండిపడ్డారు. ఒకవైపున ధరలు ఆకాశాన్ని అందుతాయి,మరోవైపున కార్మికుల హక్కులను కాలరాసేందుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రయత్నిస్తున్న అన్నారు. కార్మికులకు సమాన పనికి సమాన వేతనం. రైతుల పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలని రైతులకు ఎరువుల కొరత లేకుండా సరిపడ యూరియా అందించాలని అన్నారు. ఉపాధి హామీ కూలీలకు 200 రోజులు పని కల్పించి 600 రూపాయలు కూలి ఇవ్వాలని. ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం కాకుండా చూడాలన్నారు ఈ కార్యక్రమంలో మత్స్య కార్మిక సంఘం మాజీ జిల్లా డైరెక్టర్ తేలు ఇస్తారి,కెవిపిఎస్ జిల్లా అధ్యక్షుడు బక్కెల్లి బాలకిషన్, కెవిపిఎస్ మండలకార్యదర్శి కర్రోళ్ల ఎల్లయ్య,తాడూరి నరేష్ ఉల్లంపల్లి సాయిలు, సార్ల యాదయ్య, కానుగుల రాజు, ఎలక్ట్రానిక్ విద్యుత్ కార్మిక సంఘం సిహెచ్ నర్సింలు, సున్నం యాదగిరి, ఎస్ఎఫ్ఐ డివిజన్ తాడూరి భరత్ కుమార్,ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి లెనిన్ రాజ్, కానుగుల రాజు,సిఐటియు మండల కార్యదర్శి ఆరుట్ల రవీందర్, గ్రామ పంచాయితీ కార్మికుల సంఘం కార్యదర్శి తాడూరి రాజలింగం, రైతు సంఘం నాయకులు దాసరి బాలసామి,బాలరాజు,మేకల కృపాకర్, సార్ల నర్సింలు, పాకనాటి యాదగిరి,పుష్ప, తాడూరి పద్మ, నర్సింలు, ఏం రాజు, ఎల్లయ్య, నర్సింలు, కనకయ్య, తదితరులు పాల్గొన్నారు.



# మౌలిక వసతుల కల్పించాలి

## జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

## గీసుకొండ ప్రభుత్వ జూనియర్ కళాశాలను సందర్శించిన కలెక్టర్




**వరంగల్, అక్షిత బ్యూరో:**

ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మరమ్మతులు, మౌలిక సదుపాయాల కల్పన పనులు చేపట్టి త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆదేశించారు.బుధవారం గీసుకొండ మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలను కలెక్టర్ డాక్టర్ సత్య శారద సందర్శించి కళాశాలలో విద్యార్థుల సౌకర్యార్థం కావలసిన మౌలిక సదుపాయాలు, చేపట్టుటకుప్రతిపాదించిన మరమత్తులను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ సత్య శారద మాట్లాడుతూ విద్యార్థులకు ఏలాంటి ఇబ్బందులు కలగకుండా మంచి వాతావరణంలో విద్య బోధించాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం జిల్లాలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలల మరమ్మతులకు రూ.1.36 కోట్ల నిధులు మంజూరు కాగా, అందులో గీసుగొండ ప్రభుత్వ జూనియర్ కళాశాలకు 8.2 లక్షల రూపాయలు మంజూరు చేయడం జరిగిందని అన్నారు, ఆయా పనులను చేపట్టి వేగవంతంగా పూర్తి చేయాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. అనంతరం కలెక్టర్ కళాశాలలో విద్యార్థులకు గణితం సైన్స్, తెలుగు సబ్జెక్టులపై ప్రశ్నలు అడిగారు. విద్యార్థులను చదువులో రాణించటానికి ప్రోత్సహిస్తూ పలు సూచనలు చేశారు. ఏమైనా సమస్యలు ఉన్నాయని విద్యార్థులకు ఈ సందర్భంగా కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇంటర్మీడియట్ అధికారి శ్రీధర్ సుమన్, టిజీ ఈడబ్ల్యూఐడిసి అసిస్టెంట్ ఇంజనీర్ మురళీకృష్ణ, తహసిల్దార్ రియాజోద్దీన్ ప్రిన్సిపల్ శోభా దేవి తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ సరఫరాలో అంతరాయం

**రామన్నపేట అక్షిత ప్రతినిధి**

మండల పరిధిలోనీ లక్మాపురం గ్రామ 33/11%ఎజ% సబ్ స్టేషన్ లో అదనపు 33 ఫీడర్ ఏర్పాటు కోసం తేదీ 10.07.2025 గురువారం మధ్యాహ్నాం 1గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు లక్ష్మాపురం సబ్ స్టేషన్ పరిధిలోగల అన్ని గ్రామాలకు విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుంది కావున వినియోగదారులు సహకరించగలరని రామన్నపేట విద్యుత్ శాఖ ఏఈ ఎం. కోటేశ్వరరావు ఒక ప్రకటనలో తెలిపారు.



# కేంద్రంలోని మోడీ అనుసరిస్తున్న కార్మిక కర్షక ప్రజా వ్యతిరేక విధానాలను విడనాడాలి

## సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొలిశెట్టి యాదగిరిరావు

తిరుమలగిరి, అక్షిత ప్రతినిధి:



దేశవ్యాపిత సార్వత్రిక సమ్మె లో భాగంగా ఈరోజు తిరుమలగిరి మండల కేంద్రంలో కార్మికుల ప్రజాసంఘాల ప్రదర్శన సభ నిర్వహించడం జరిగింది . ఈ సభను ఉద్దేశించి సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొలిశెట్టి యాదగిరిరావు మాట్లాడుతూ కార్మిక వర్గం ఎన్నో త్యాగాలు పోరాటాలు చేసి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడలు తీసుకువచ్చి కార్మికులను బానిసలుగా చేసి కార్పొరేట్లకు యాజమాన్లకు లాభాలు తెచ్చిపెట్టే విధానాలను కేంద్రంలోని మోడీ ప్రభుత్వం ఉపసంహరించుకోవాలని కొలిశెట్టి యాదగిరిరావు డిమాండ్ చేశారు. ఈ కోడుల వల్ల కార్మికులు సమిష్టిగా బేరసారాలు ఆడే శక్తిని కోల్పోతున్నారని కార్మిక సంఘాలు ఏర్పాటు చేసుకోవడానికి అనేక ఆటంకాలు కల్పిస్తూ యజమానులకు అనుకూలంగా కార్మికులకు వ్యతిరేకంగా ఈ కోడులలో ఉన్నదని పేర్కొన్నారు కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ విధానాలను రద్దుచేసి కార్మికులను పర్మినెంట్ చేయాలని ప్రభుత్వసంస్థల ప్రైవేటు కర్ణను ఉపసంహరించుకోవాలని కార్మికులకు కనీస వేతనం నెలకు 26 వేల రూపాయలు నిర్ణయించాలని రైతులపై భారాలు మోపే నూతన ఎరువుల విధానం విద్యుత్ బిల్లులను ఆహార భద్రత చట్టం తీసుకొచ్చి రైతు పండించిన పంటకు గిట్టుబాటు ధర నిర్ణయించాలని వ్యవసాయ కార్మికుల వలసలను నిరోధించే ఉపాధ్యాయుని పథకాన్ని కి నిధులు పెంచి సంవత్సరానికి 200 రోజులు పని దినాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు పులుసు సత్యం, రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు గుమ్మడవెల్లి ఉప్పలయ్య, జిఎంపిఎస్ జిల్లా అధ్యక్షులు కడెం లింగయ్య, కడారి లింగయ్య, మిట్టపల్లి లక్ష్మి, వనం సోమయ్య, చిత్తలూరు సోమయ్య, అబ్రహం, పానుగంటి శ్రీను, మున్సిపల్ కార్మిక నాయకులు కందుకూరు సుధాకర్, నిర్మల ఎల్లమ్మ, పి డి ఎస్ యు రాష్ట్ర నాయకులు పోలెబోయిన కిరణ్, కెవిపిఎస్ జిల్లా సహాయ కార్యదర్శి దేవరకొండ పాల్గొన్నారు.

# తరగతికి ఒక ఉపాధ్యాయున్ని నియమించాలి

-విద్యారంగ పటిష్టతకు చర్యలు చేపట్టాలి

- టీఎస్ యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి తప్పెట్ల యాదగిరి



దుబ్బాక అక్షిత ప్రతినిధి:

ప్రభుత్వ విద్యారంగ పటిష్టతకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయఫెడరేషన్ (టీఎస్ యూటీఎఫ్) జిల్లా ప్రధాన కార్యదర్శి తప్పెట్ల యాదగిరి డిమాండ్ చేశారు. సంఘం సభ్యత్వ నమోదులో భాగంగా ఆయనప్రతినిధులతో కలిసి గురువారం రాయపోల్ మండలంలోని వీరారెడ్డిపల్లి,వీరనగర్, దొడ్లపల్లి, వడ్డేపల్లి,సయ్యద్ నగర్, రామారాం, గొల్లపల్లి, ఉదయపూర్, కొత్తపల్లి రాంసాగర్, ముంగిసపల్లి ఎస్సీ కాలనీ, మరియు చిన్న మాసాన్పల్లి పాఠశాలలను సందర్శించి సభ్యత్వకార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా యాదగిరి మాట్లాడుతూ ఈ విద్యాసంవత్సరంలో ప్రభుత్వం చేపట్టిన బడిబాట, టీఎస్ యూటీఎఫ్ చేపట్టినఎన్రోల్మెంట్ ప్రచారజాత ఫలితంగా రాష్ట్ర వ్యాప్తంగా లక్షకు పైగావిద్యార్థుల నమోదు జరిగిందన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలికవసతుల కల్పన, ప్రీప్రైమరీ తరగతుల నిర్వహణ, తరగతికి ఒకఉపాధ్యాయుడు ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు.పర్యవేక్షణాధికారులు డీఈవో, డిప్యూటీ ఈవో, ఎంఈవోల ఖాళీలను పదోన్నతుల ద్వారా భర్తీ చేసి పటిష్టమైన తనిఖీ యంత్రం గాని ఏర్పాటు చేయాలని కోరారు.కార్యక్రమంలో జిల్లా కార్యదర్శులు టి శివలింగం, ఎం రవీందర్, రాయపోల్ మండల అధ్యక్షులు పి శ్రీధర్, ఉపాధ్యక్షురాలు విజయ తదితరులు పాల్గొన్నారు.

# మియాపూర్ పోలీస్ స్టేషన్ సిఐ శివప్రసాద్ కు అభినందనల వెల్లువ...

శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..





మియాపూర్ పోలీస్ స్టేషన్ కు నూతనంగా సర్కిల్ ఇన్స్పెక్టర్ గా బదిలీ పై వచ్చిన శివ ప్రసాద్ కు స్త్రీ శక్తి మహిళా సంఘం అధ్యక్షురాలు సంగీత ఆధ్వర్యంలో బుధవారం మియాపూర్ పోలీస్ స్టేషన్ లో సిఐకు శాలువ కప్పి ఘనంగా సన్మా నించారు. ఈ సందర్భంగా కొత్తగా పదవి బాధ్యతలు చేపట్టిన తనకు ఈ ప్రాంత ప్రజలు స్థానిక నాయకులు నన్ను కలిసి సన్మానించడం ఆనందంగా ఉందని ఆయన తెలిపారు. అలాగే ఈ ప్రాంతంలోని ల్యాండ్ అండ్ ఆర్డర్ విషయంలో ఎంతటి వారైనా వారిపై ఉక్కు పాదం మోపేందుకు తన సిబ్బందితో తాను ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటామని,ఎలాంటి పరిస్థితుల్లోనైనా పోలీసులను మీ వారిగా గుర్తించి సమస్యాత్మక మైన విషయాన్ని, సమాచారంలను మాకు తెలియజేయాలని కోరారు. కొత్తగా వచ్చిన సి ఐ శివప్రసాద్ సన్మానించిన వారిలో శేరిలింగంపల్లి సీనియర్ జర్నలిస్టులు మారుతికుమాం ్,బండిరామకృష్ణ గౌడ్ లతో పాటు నాగమ్మ,బండారి సుశీల, సరోజనమ్మతో పాటు పలువురు మహిళలు హాజరైయ్యారు. బిజెపి నాయకులు.. శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని హఫీస్ పెట్ డివిజన్ ప్రెసిడెంట్ బిజెపి నాయకులు కైతలాపూర్ జితేందర్ , మియా పూర్ డివిజన్ ప్రెసిడెంట్ ఆకుల లక్ష్మణ్ ముదిరాజ్ ,రవి గౌడ్ , వ్యాపార వేత్తలు కలివేముల మనోహర్ గౌడ్, వీరమళ్ళ ప్రవీణ్ గౌడ్ లతో పాటు మరి కొంత మంది వివిధ పార్టీల కు చెందిన నాయకులు పోలీస్ స్టేషన్ కు వచ్చి సర్కిల్ ఇన్స్పెక్టర్ శివప్రసాద్ శాలువా లతో సన్మానించి, పూల బొకే లు అందించి మిఠాయిలను తినిపించారు.

# సి.ఐ ని మర్యాద పూర్వకంగా కలిసిన బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు వల్లెపు మాధవరావు

శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి.

మియాపూర్ స్టేషన్ హౌస్ ఆఫీసర్ గా పి. శివ ప్రసాద్ నూతనంగా బాధ్యతలు చేపట్టిన సందర్భంగా శేరిలింగంపల్లి మండల బి.సీ సంక్షేమ సంఘం అధ్యక్షులు వల్లెపు మాధవరావు మియాపూర్ పోలీస్ స్టేషన్ లో సీ.ఐ పి శివ ప్రసాద్ ను తన మిత్ర బృందం తో మర్యాదపూర్వకంగా కలసి శాలువాలతో సత్కరించి, పూల బొకే అందించి శుభాకాంక్షలు తెలుపడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎం శ్రీనివాస్ రెడ్డి. ఎస్ వినోద్ కుమార్ రెడ్డి. ఆర్ కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు,



# శ్రీ మల్లికార్జున స్వామి దేవాలయం నందు వనమహోత్సవ కార్యక్రమం

కొమురవెల్లి అక్షిత న్యూస్:

బుధవారంశ్రీ మల్లికార్జున స్వామి వారి దేవస్థానం వద్ద రాష్ట్ర ప్రభుత్వ ఆదేశం మేరకు కమిషనర్ఉత్తర్వుల ప్రకారం దేవాలయానికి చెందిన స్థలంలో రాజీవ్ రహదారి కమాన్ ప్రక్కన ఉద్యానవనం ఏర్పాటు చేయడమైనది. స్థానిక తహసిల్దారు దివ్య ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వాహణాధికారి ఎస్ అన్నపూర్ణఆధ్వర్యంలో 500 మొక్కలు నాటడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్థానిక ఎంపీడీవో శ్రీనివాసవర్మ, ఆలయ ఏఈవో శ్రీనివాస్, పర్యవేక్షకులు శ్రీరాములు సురేందర్ రెడ్డి, ఆలయ ప్రధాన అర్చకులు మహాదేవుని మల్లికార్జున్, ఎలక్ట్రికల్ ఏఈ భాస్కరరావు,ఆలయధర్మకర్తల మండలి సభ్యులు లింగంపల్లి శ్రీనివాస్, అంజిరెడ్డి, మోహన్ రెడ్డి, ఆలయ స్థానాచార్యులు పి మల్లయ్య,హనుమాన్ దేవాలయ పూజారి మధుసూదన్ శర్మ, వేద పండితులు,ఒగ్గు పూజల సంఘం అధ్యక్షులు బొద్దుల కనకయ్య,ఆర్ ఐ శ్రీనివాస్, మరియు ఆలయ సిబ్బంది, అర్చకులు, ఒగ్గు పూజారులు, సపాయి కార్మికులు, పాల్గొన్నారు.



# బహుజన వామపక్ష, కార్మిక సంఘాల జే.ఏ.సీ ఆధ్వర్యంలో ధర్నా....

## చిక్కడ్ పల్లి మెట్రో స్టేషన్ నుండి ఆర్టీసీ ఎక్స్ రోడ్డు వరకు ర్యాలీ..

### ..తుడుం అనిల్ కుమార్ అధ్యక్షులు..

**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..**

జూలై 9.2025 నాడు బహుజన ,వామ పక్ష, కార్మిక సంఘాల జే.ఏ.సీ ఆధ్వర్యంలో 4 లేబర్ కార్డులను రద్దు చేయాలి మరియు అసంఘటిత, సంఘటిత కార్మికులకు కనీస వేతనాలు,జి.ఓ.నం.282 రద్దుచేసి 8 గంటలు పని నిబంధనను కొనసాగించాలి. సమాన పనికి సమాన వేతనం మరియు అసంఘటిత కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని తదితర డిమాండ్లతో చిక్కడపల్లి మెట్రో స్టేషన్ నుండి ఆర్టీసీ ఎక్స్ రోడ్డు వరకు ర్యాలీ,ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎ.ఐ.సి.టి.యు రాష్ట్ర అధ్యక్షులు తుడుం అనిల్ కుమార్ మాట్లాడుతూ భారత బహుజన కార్మిక వర్గానికి రాజ్యాంగం కల్పించిన 44 రక్షణ చట్టాలను రద్దు చేసి కార్మిక వ్యతిరేక యాజమాన్య అనుకూల నాలుగు కోడ్ ల ను తెచ్చిన బిజెపి కేంద్ర ప్రభుత్వం అంబానీ, ఆదాని లాంటి స్వదేశీ, విదేశీ కార్పోరేట్ కంపెనీలకు లాభాల కోసం తెచ్చిన కార్మిక వ్యతిరేక 4 కోడ్ లను రద్దు చేయాలని,పబ్లిక్ రంగ సంస్థల ప్రైవేటీకరణను ఆపాలని,జి.ఓ.నం 282 ను రద్దు చేసి 8 గం:ల పనివిధానాన్ని కొనసాగించాలి. కనీస వేతనాలు మరియు ఉద్యోగ భద్రత, కనీస కార్మిక చట్టాలు అమలు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ సంస్థల్లోని ఔట్ సోర్సింగ్,కాంట్రాక్టు కార్మికులను పర్మినెంట్ చేయాలని ఆలోపు సుప్రీంకోర్టు తీర్పునసురించి కనీస వేతనం రూ 26 వేలు అమలు చేయాలని డిమాండ్ చేశారు.అసంఘటిత రంగ కార్మికుల సంక్షేమం కోసం సమగ్ర రక్షణ చట్టాలను చేయాలని డిమాండ్ చేయాలని,బిజెపి కేంద్ర ప్రభుత్వం తెచ్చిన నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని, జి.ఓ.నం.282 రద్దుచేసి 8 గంటలు పని నిబంధనను కొనసాగించాలి. కనీస వేతనం రూ,26000 వేలు అమలు చేయాలని,ఇ.పి.ఎఫ్ పెన్షన్,15000/-ఇవ్వాలని, బీడీ పరిశ్రమ పై కేంద్ర ప్రభుత్వం విధించినా,ఆంక్షలు ,జి,యస్, టీ,కోప్టా చట్టం ను రద్దు చేయాలని, అన్ని రంగాలలో ని






పరిశ్రమలలో, ప్రభుత్వ శాఖల్లో ఔట్ సోర్సింగ్, కాంట్రాక్టు, కార్మికులను పరిమినెంట్ చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో ఏ.ఐ.సి.టి.యు రాష్ట్ర కోశాధికారి కర్ర దానయ్య ,తాండ్ర కళావతి, ఎం రాజు, ఎండి మౌలానా,యాదగిరి ,టి యు సి ఐ జాతీయ రాష్ట్ర అధ్యక్షులు డి రాజేష్, కార్యదర్శి ఎం.డి ఖాసిం,లింగస్వామి బి.ఎల్.టి.యు రాష్ట్ర నాయకులు ,కె.హెచ్.పి.ఎస్ రాష్ట్ర అధ్యక్షులు కె.చంద్రశేఖర్,బి.ఎ.ఫ్.టి.యు నాయకులు ప్రసాద్,ఎ.ఐ.ఎఫ్.టి.యు రాష్ట్రఅధ్యక్షులు మల్లేష్,రాము,మంచాల వెంకటస్వామి టి యు జేఏసీ వైస్ చైర్మన్ బి లావణ్య టి యు జేఏసీ ప్రధాన కార్యదర్శి కందుల ధనలక్ష్మి మహిళ శాఖ ప్రధాన కార్యదర్శి,కంచర్ల బద్రి టీ.వీ.యు.వి అధ్యక్షులు కె హెచ్ పి ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చంద్రన్న ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. అసంఘటిత రంగ కార్మికుల సంక్షేమం కోసం సమగ్ర రక్షణ చట్టాలను చేయాలని డిమాండ్ చేయాలని,బిజెపి కేంద్ర ప్రభుత్వం తెచ్చిన నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని, కనీస వేతనం రూ,30,000,అమలు చేయాలని.ఇ, పి,ఎప్,పెన్షన్,15000/-ఇవ్వాలని, బీడీ పరిశ్రమ పై కేంద్ర ప్రభుత్వం విధించిన,ఆంక్షలు ,జి,యస్, టీ,కోప్టా చట్టం ను రద్దు చేయాలని, అన్ని ప్రభుత్వ శాఖల్లో ఔట్ సోర్సింగ్ కార్మికులను పరిమినెంట్ చేయాలని వారు డిమాండ్ చేశారు.

# మౌలిక వసతుల కల్పనకు సూక్ష్మ ప్రణాళిక నివేదికను అందజేయాలి

### వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్యశారద

**వరంగల్, అక్షిత బ్యూరో:**

వరంగల్ సూపర్ స్పెషాలిటీ నిర్మాణ పనులు త్వరగా పూర్తిచేసి ఆయా క్లినికల్ విభాగాల్లో వసతుల కేటాయింపునకు సంబంధించిన వివరాలతో కూడిన సూక్ష్మ ప్రణాళిక నివేదికను 15 రోజుల్లో సమర్పించాలని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద వైద్య అధికారులను ఆదేశించారు. బుధవారం వరంగల్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ లోనిసమావేశపు హాలులోవైద్యాధికారులు, ఆర్ అండ్ బి అధికారులు, నిర్మాణ సంస్థ ప్రతినిధులతో కలిసి జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద సమావేశమై నిర్మాణ పనులను, పీడియాట్రిక్స్, జనరల్ సర్జరీ రేడియాలజీ పాథాలజీ ఫోరెన్సిక్, అనిస్థీషియా బయో కెమిస్ట్రీ ఫారెన్సిక్ మెడిసిన్, తదితర క్లినికల్ విభాగాలకు భవనాలలో కేటాయించిన అంతస్తుల వారిగా గదులు, ఇంకను ఇతర విభాగాల ఏర్పాటు కొరకు కావలసిన గదులు, సంబంధిత క్లినికల్ విభాగాల కు అవసరమగు మౌలిక సదుపాయాలు తదితర అంశాలపై చర్చించారు.అనంతరం సూపర్ స్పెషాలిటీ భవనంలో ప్రాథమికంగా కేటాయించిన ఆసుపత్రిలోని వివిధ అంతస్తులలో వివిధ విభాగాల వైద్యాధికారులు, నిర్మాణ సంస్థ ప్రతినిధులతో కలెక్టర్ క్షేత్ర స్థాయిలో అంతస్తుల వారిగా ఆయా క్లినికల్ విభాగాలకు కేటాయించిన గదులను పరిశీలించి సమర్ధ వంతంగా నిర్వహించుటకు కావలసిన సదుపాయాల గురించి సూక్ష్మ ప్రణాళిక నివేదికను సమర్పిచాలని ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్యశారద మాట్లాడుతూ వివిధ క్లినికల్ విభాగాల కేటాయింపునకు కావలసిన అంశాలను తెలియజేస్తూ సూక్ష్మ ప్రణాళికను సిద్ధం చేసి ఉంచాలని ఆయా శాఖాధిపతులకు సూచించారు. త్వరగా సూక్ష్మ ప్రణాళికను సిద్ధం చేసినట్లయితే ఆయా శాఖలకు కేటాయించాల్సిన వనరులు, వసతులు కల్పించేందుకు



వీలవుతుందన్నారు. ఎంజీఎం ఆసుపత్రిలో పనిచేస్తున్న వివిధ పరికరాలను సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రికి తరలించాలన్నారు. దీనికితోడుగా అవసరమగు కొత్త పరికరాలు సంబంధిత శాఖ ద్వారా కొనుగోలు చేయనున్నట్లు తెలిపారు. సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో ఏ అంతస్తులో ఏయే విభాగాల్లో వసతులు ఉండాలో ఆ సూక్ష్మ ప్రణాళికలో ఉండాలన్నారు. సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో నివేదించే సూక్ష్మ ప్రణాళిక గురించి రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్తామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఎంజిఎం సుపరింటెండెంట్ కిశోర్, ఎల్ అండ్ టి అధికారి శరవరన్, జిల్లా ఆర్ అండ్ బి. అధికారి రాజేందర్, టీఎస్ ఎంఐడిసి డీఈ, ఆర్ఎంవోలు, వివిధ విభాగాల వైద్య శాఖాధిపతులు తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా ఇందిరా మహిళా శక్తి సంబరాలు

**రాయపోల్:**

రాయపోల్ మండల లోని అన్ని గ్రామాలలో గ్రామక్య సంఘాల ఆధ్వర్యంలో ఇందిరా మహిళ శక్తి సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఐకెపి ఎపిఎం కిషన్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయాలని సంకల్పంతో మహిళా సమాఖ్యలకు ఆర్టీసీ బస్సులు సోలార్ విద్యుత్ ప్లాంట్ పెట్రోల్ పంపులు మహిళా శక్తి క్యాంటీన్లు మొదలగు వాటి గురించి మహిళలకు వివరించారు. మహిళలు ఈ అవకాశాన్ని వినియోగించుకొని ఆర్థికంగా ఎదగాలని తెలిపారు. అనంతరం కళాబృందం ప్రభుత్వ పథకాల గురించి మహిళలకు పాటల ద్వారా వివరించారు .ఈ కార్యక్రమంలో సీసీలు కిష్టయ్య, రాజేశ్వరరావు, ప్రవీణ్ రవీందర్, రోజా, వివో ఏలు గ్రామ సంఘం అధ్యక్షురాలు, మహిళలు పాల్గొన్నారు.






# నేరేడుచర్ల ప్రభుత్వ కళాశాలకు పుస్తకాల బహుకరణ..

నేరేడుచర్ల అక్షిత ప్రతినిధి.

నేరేడుచర్ల పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు ఆ పాఠశాల అధ్యాపక బృందం గ్రంథాలయాన్ని ఏర్పాటు చేయగా, బుధవారం క్రాంతిని కేతన స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు న్యాయవాది సుంకర క్రాంతికుమార్,దివంగత మాజీ ఎమ్మెల్యే ఆరిబండి





లక్ష్మీనారాయణ జ్ఞాపిక గా పదివేల రూపాయల విలువ గల కాంపిటేటివ్ ఎగ్జామ్స్ పుస్తకాలను అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..ప్రభుత్వ కళాశాలలో మెరుగైన విద్య అందించేందుకు అధ్యాపకులు విశేష కృషి చేస్తున్నప్పటికీ వారు భవిష్యత్తులో స్థిరపడేందుకు కావలసిన కాంపిటేటివ్ పుస్తకాలు కూడా అవసరమని తెలిసి అందజేశామన్నారు. చదువుకోవ డానికి ఏ ఒక్కరికి ఇబ్బంది కలగకూడదని విద్యార్థులకు గత 20 సంవత్సరాలుగా వివిధ రకాలుగా స్వచ్ఛంద సంస్థల ద్వారా సహకారం అందిస్తూ వస్తున్నామని ముందు భవిష్యత్తులో కూడా కళాశాల అభివృద్ధిలో తమ వంతు సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపల్ వెంకటరమణ అధ్యక్షత వహించగా, మత్స్య సహకార సంఘం జిల్లా కోఆర్డినేటర్ పేరబోయిన వీరయ్య, రిటైర్డ్ హెచ్ఎం నందిగామ రత్నకుమార్, జింకల భాస్కర్, జంపాల శ్రవణ్, కాసాని నాగరాజు, అధ్యాపకులు సైదులు, ప్రణతి, జానకి రాములు అధ్యాపకులు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# ఖమ్మం జిల్లా ప్రజలకు గురు పౌర్ణమి శుభాకాంక్షలు

-మాజీ ఎంపీ నామ

ఖమ్మం/అక్షిత బ్యూరో :



బిఆర్ఎస్ మాజీ లోక్ సభ పక్ష నేత ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు గురు పౌర్ణమి సందర్భంగా ప్రజలకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా బుధవారం ఆయన మీడియాకు ఒక ప్రకటన విడుదల చేశారు. తల్లిదండ్రుల తర్వాత గురువు స్థానమే అత్యున్నతమని మనకు బుద్ధి, జ్ఞానం ఇచ్చే వారు గురువులేనని పేర్కొన్నారు.భారతీయ సంస్కృతిలో గురువు పాత్ర ఎంతో గొప్పదన్నారు.బాల్యంలో మన లక్ష్యాన్ని ఏర్పరచడంలో జీవన మార్గాన్ని చూపడంలో గురువు పాత్ర అమోఘమైనదని గుర్తుచేశారు. మంచి పౌరులుగా ఎదిగేందుకు నైతిక విలువలు అలవాటుకు గురువులు మార్గదర్శకులవుతారని తెలిపారు.విద్యార్థులు తమ గురువుల పట్ల గౌరవంతో ఉండాలని వారి మార్గదర్శకత్వాన్ని పాటించాలన్నారు. గురుపౌర్ణమి రోజున ప్రతి ఒక్కరూ తమకు జ్ఞానం ఇచ్చిన ఉపాధ్యాయులను స్మరించుకోవాలని, వారికి కృతజ్ఞతలు తెలపాలని అన్నారు.ప్రస్తుత కాలంలో మారుతున్న సాంకేతిక పరిజ్ఞానంతో పాటు నైతిక బోధన అవసరమని ఆయన అభిప్రాయపడ్డారు. సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర అత్యంత కీలకమని తెలిపారు. వారిని గౌరవించడమే మన సంస్కృతికి నిదర్శనమన్నారు.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఉపాధ్యాయ సంక్షేమం పట్ల మరింత శ్రద్ధ చూపాలని సూచించారు. ఈ గురు పౌర్ణమి రోజున మనకు విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులను స్మరించుకోవాలని వారి ఆశీర్వాదాలతోనే విజయ మార్గంలో ముందుకు సాగాలని నామ ఆకాంక్షించారు.

# భువనగిరి కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో రాస్తారోకో

### లింగ నిర్ధారణ అబార్షన్లు చేసిన వారి విడుదలను నిరసిస్తూ అదనపు కలెక్టర్ కి ఫిర్యాదు

యాదాద్రి భువనగిరి, అక్షిత ప్రతినిధి :



యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో మంగళవారం ప్రైవేట్ ఆస్పత్రిలో లింగ నిర్ధారణ మరియు అబార్షన్లు చేసిన ఘటనలో నేరస్తులను వెంటనే విడుదల చేసినందుకు బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన తెలుపుతూ రాస్తారోకో నిర్వహించారు. నిందితులకు వెంటనే శిక్షపడేలా చర్యలు తీసుకోవాలని ఇలాంటి సంఘటనలు భువనగిరి పట్టణంలో మళ్లీ జరగకుండా చూడాలని, నిందితులను కఠినంగా శిక్షించాలని నిందితులను కొంత మంది కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు భువనగిరి శాసనసభ్యులు కాపాడడం జరిగిందని ఆరోపిస్తూ నిరసన తెలపారు. ఇలాంటి చర్యలు మళ్ళీ పునరావృతం కాకుండా చూడాలని ఇలాంటి సంఘటనలు మళ్ళీ జరిగితే బిఆర్ఎస్ పార్టీ రానున్న రోజులలో పోరాటం చేస్తుందని హెచ్చరించారు. యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో అదనపు కలెక్టర్ వీరారెడ్డిని కలిసి కొన్ని ప్రైవేటు ఆసుపత్రులలో లింగ నిర్ధారణ మరియు అబార్షన్లు చేయడం జరుగుతుంది కావున ఆసుపత్రులను కలెక్టర్ మరియు అదనపు కలెక్టర్, డిహెచ్ఎంఓ పరిశీలించి ఆసుపత్రులపై తగు చర్యలు తీసుకోవాలని వినతి పత్రం ఇవ్వడం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ పట్టణ మరియు మండల నాయకులు, టిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# విజయవంతంగా కొనసాగుతున్న విశ్వబ్రాహ్మణ చైతన్య యాత్ర

శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..

విశ్వకర్మ నాలెడ్జ్ సెంటర్ ఆధ్వర్యంలో విశ్వ బ్రాహ్మణ చైతన్య యాత్ర పేరుతో హైదరాబాద్ ట్యాంక్ బండ్ శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి విగ్రహం దగ్గర నుండి శ్రీమద్విరాట్ వీరబ్రహ్మేంద్రస్వామి మఠం ,కందిమల్లపల్లి , ఆంధ్ర ప్రదేశ్ వరకు జరుగుతున్న పాదయాత్ర విజయవంతంగా సాగుతుంది,ఈ కార్యక్రమంలో నాల్గవ రోజు జరుగుతున్న పాదయాత్రలో విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ ఐక్య సంఘం పటాన్చెరు నియోజకవర్గ అధ్యక్షులు కంజర్ల కృష్ణమూర్తి చారి పాల్గొని కంజర్ల కృష్ణమూర్తి చారి ఫౌండేషన్ తరపున 5000 రూపాయలు సహాయం చేయడం జరిగింది. ఈ సందర్భంగా కంజర్ల కృష్ణమూర్తి గారు మాట్లాడుతూ విశ్వబ్రాహ్మణ చైతన్య యాత్ర పాదయాత్ర విజయవంతంగా జరగాలనీ, ఈ పాదయాత్ర ద్వారా విశ్వకర్మ ల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడానికి సమస్యల పరిష్కారానికి ఉపయోగపడుతుందని అన్నారు, అలాగే ఈ చైతన్య యాత్రకు ఎవరైనా పెద్దలు ఆర్థిక సహాయం చేయాలనుకుంటే విశ్వకర్మ నాలెడ్జ్ సెంటర్ వారిని సంప్రదించాలని కోరారు, విశ్వబ్రాహ్మణ చైతన్య యాత్ర విశ్వబ్రాహ్మణుల ఆర్థిక స్థావలంబనకు రాజకీయ సామాజిక సాధికారతకు కృషి చేసేందుకు విశ్వకర్మ నాలెడ్జ్ సెంటర్ ఈ పాదయాత్ర నిర్వహిస్తోంది. విశ్వబ్రాహ్మణుల ఆకలి చావులు ఆత్మహత్యలు ఇకపై ఉండకూడదు అంటే మనందరం సమిష్టిగా ఉమ్మడి కార్యాచరణను రూపొందించుకొని ప్రతి ఒక్క విశ్వబ్రాహ్మణుడికి లబ్ధి చేకూరేలా మనం ప్రభుత్వాలపై ఒత్తిడి తీసుకువచ్చి పూర్తిస్థాయిలో సంక్షేమ పథకాల అమలు జరిగేటట్లు ప్రతి నిరుపేద విశ్వబ్రాహ్మణుడికి న్యాయం జరిగేట్లు మనం పోరాటం చేయాల్సిన అవసరం ఉందని అన్నారు, అడుగడుగునా విశ్వబ్రాహ్మణులను రాజకీయ చైతన్య దిశగా నడిపించేందుకు. ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన విశ్వకర్మ నాలెడ్జ్ సెంటర్ యువజన విభాగం విశ్వనాధుల పుష్పగిరి, రాచకొండ రాజశేఖర్, బాల నరసింహా చారి, ఆంజనేయులు ఆచారి, గుగ్గిళ్ళ సతీష్ చారి, రంజిత్ చారి మరియు విశ్వకర్మ నౌలెడ్జ్ సెంటర్ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు, ఈ కార్యక్రమంలో, రాజేందర్ చారి, సునంద మరియు రాష్ట్ర వ్యాప్తంగా ఎందరో విశ్వకర్మ సోదరులు సోదరీమణులు పాల్గొంటున్నారు అని తెలిపారు.



# వాటర్ ట్యాంకుకు కనెక్షన్ ఇప్పించాలి

## కలెక్టర్ ఇలా త్రిపాఠి

**నల్గొండ, అక్షిత ప్రతినిధి :**



నల్గొండ మండలం, ముషంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు తాగునీటికి ఇబ్బంది కలగకుండా తక్షణమే తాగునీటి వాటర్ ట్యాంకుకు కనెక్షన్ ఇప్పించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదేశించారు. బుధవారం ఆమె ముషంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలో తాగు నీటికి ఇబ్బంది ఉందని తెలిసి కలెక్టర్ తాగునీటి సమస్యపై విద్యార్థులను, ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. ఇన్చార్జి హెడ్మాస్టర్ సైదిరెడ్డి తగు నీటి సమస్యను జిల్లా కలెక్టర్ కు వివరిస్తూ గతంలో ఉన్న మోటర్ పనిచేయడం లేదని, వేసవి సెలవుల్లో వాటర్ ట్యాప్ లు తీసుకెళ్లిపోయారని తెలుపగా, తక్షణమే మోటారుతో వాటర్ ట్యాంకుకు కనెక్షన్ ఇచ్చి నీటి సరఫరా చేయాలని ఆదేశించారు. అదేవిధంగా కుళాయిలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ తొమ్మిది ,పదవ తరగతి గదులకు వెళ్లి విద్యార్థులతో ముఖాముఖి మాట్లాడి మాథెమాటిక్స్ లో వారి విద్యా సామర్థ్యాలను పరిశీలించారు. జిల్లా కలెక్టర్ వెంట నల్గొండ ఎంఈఓ అరుంధతి, పాఠశాల ఉపాధ్యాయులు ఉన్నారు.

# సమ్మెలో అన్ని ట్రేడ్ యూనియన్ల కార్మికులు

## మిర్యాలగూడలో కార్మికుల భారీ ర్యాలీ

**మిర్యాలగూడ, జూలై 9 అక్షిత ప్రతినిధి :**

కార్మికుల సంక్షేమాన్ని నిర్వీర్యం చేసే 4 లేబర్ కోడ్లను వెంటనే రద్దు చేయాలని కార్మిక నేతలు డిమాండ్ చేశారు. దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో భాగంగా అన్ని కార్మిక సంఘాల ఆధ్వర్యంలో బుధవారం పరిశ్రమల, వివిధ సంస్థల్లో పని చేస్తున్న కార్మికులు పాల్గొన్నారు పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు. స్థానిక సుందరయ్య పార్క్ నుండి బస్టాండ్ రాజీవ్ చౌక్ మీదుగా సబ్ కలెక్టర్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు కార్మిక నేతలు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన కొత్త లేబర్ కోడ్లను వెంటనే రద్దు చేయాలన్నారు. గతంలో ఉన్న 29 కార్మిక చట్టాలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్మికుల సంక్షేమం కోసం కనీస వేతనం కోసం కార్మికులు బలమైన ఉద్యమాలు చేయాలన్నారు. దేశవ్యాప్త కార్మిక సమ్మెలో అన్ని కార్మిక సంఘాలు పాల్గొని విజయవంతం చేశారని చెప్పారు. కార్యక్రమంలో సిఐటియు రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు డబ్బికార్ మల్లేష్, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి డాక్టర్ మల్లు గౌతంరెడ్డి, హమాలి వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు తిరుపతి రామ్మూర్తి, రవి నాయక్, బావాండ్ల పాండు, పరశురాములు, పాదురు గోవర్ధన, పూలమ్మ, ఎఐకెఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు వస్కుల మట్టయ్య, సిపిఐ రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు బంటు వెంకటేశ్వర్లు, ఎఐటియుసి డివిజన్ కార్యదర్శి ఎండీ.సయాద్, ఐఎన్టియుసి రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ ఎన్.నాగయ్య, నాయకులు చాంద్ పాషా, శివ కుమార్, టిఎన్టియుసి నాయకులు అంజిబాబు, బిఆర్ఎస్కెవి నాయకులు డి. అంజయ్య, మీర్జా, అహ్మద్, గుణగంటి రామచంద్ర, బిఎం నాయుడు, మంద రాజు, లింగమయ్య, శ్రీను, అంగన్వాడి టీచర్స్ హెల్పర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి బొందు పార్వతి, నాయకులు రాధాబాయి, కరీమునిస్సాబేగం పాల్గొన్నారు.





# కుత్బుల్లాపూర్ తాసిల్దార్ ను కలిసిన ఎమ్మార్పీఎస్ నాయకులు..



**మేడ్చల్, అక్షిత బ్యూరో :**

కుత్బుల్లాపూర్ మండలం తాసిల్దార్ సుజాత ని మర్యాదపూర్వకంగా కలిసిన ఎమ్మార్పీఎస్ మేడ్చల్ జిల్లా నాయకులు.నూతన బాధ్యతలు చేపట్టిన ఎమ్మార్వో కి ఇకనైనా కుత్బుల్లాపూర్ లో ప్రభుత్వ భూములలో జరుగుతున్న కబ్జాలను అరికట్టాలని కబ్జాలకు పాల్పడే వారిని కఠినంగా చట్టపరమైన చర్యలు తీసుకోవాలని అలాగే ఈ విద్యా సంవత్సరం విద్యార్థులకు అవసరమైన కులం సర్టిఫికెట్ ఇన్కమ్ అలాగే అన్ని రకాల సర్టిఫికెట్లు త్వరితగతిన పూర్తిచేసి విద్యార్థులకు సహకరించగలరని కోరడమైనది వారు సానుకూలంగా స్పందించారు ఈ కార్యక్రమంలో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధికార ప్రతినిధి సిలువేరు శ్రీనివాస్ మాదిగ మేడ్చల్ జిల్లా ఎమ్మార్పీఎస్ ఉపాధ్యక్షులు రాస మల్ల యాదగిరి మాదిగ మట్ట నర్సింలు మాల బీఎస్పీ నాయకురాలు సాబేర బేగం బీసీ నాయకులు మురళి రజక దోర్నాల వెంకటేష్ పద్మశాలి రాము కిరణ్ తదితరులు పాల్గొన్నారు..

# నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలి

**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..**

కార్మికులను శ్రమదోపిడి చేయడానికి కేంద్ర ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్లను తీసుకువచ్చే కార్మికులను అనిచే ప్రయత్నం చేస్తుంది సమాన పనికి సమాన వేతనం ఇవ్వకుండా కార్మికుల పొట్ట కొడుతున్నారని 42 కార్మిక చట్టాలను రద్దు చేసే వాటి స్థానంలో నాలుగు కోట్లను తెచ్చి కార్మిక వర్గాన్ని అణిచివేతకు కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తుందని ఈరోజు నాలుగు లేబర్ కోట్లకు వ్యతిరేకంగా సార్వత్రిక సమ్మెను అన్ని కార్మిక రంగాలలో పనిచేస్తున్న కార్మికులందరూ అధిక సంఖ్యలో పాల్గొని చందానగర్ మున్సిపల్ ఆఫీస్ దగ్గరనుండి ర్యాలీలో ఐ ఎన్ టి యు సి, ఎ ఐ టి యు సి, సి ఐ టి యు సి కార్మిక నాయకుల , ఐ ఎన్ టి యు సి శేరిలింగంపల్లి జోన్ నాయకుల ఆధ్వర్యంలో మున్సిపల్ కార్మికులు అంగన్వాడీ కార్మికులు ఆశా వర్కర్లు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# పల్లాను పరామర్శించిన పలివెల బిఆర్ఎస్ నాయకులు

**మునుగోడు, అక్షిత ప్రతినిధి:**

బిఆర్ఎస్ పార్టీ రాష్ట్రనాయకులు జనగామ ఎమ్మెల్యే పల్ల రాజేశ్వర్ రెడ్డి తొంటి ఆపరేషన్ అనంతరంవిశ్రాంతి తీసుకుంటున్న సందర్భంగా పలివెల బిఆర్ఎస్ నాయకులుకలిసి వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని పరామర్శించారు వారిలోమాజీ సర్పంచ్ గజ్జల బాలరాజు గౌడ్,సీనియర్ నాయకులు పూల వెంకన్న ,మాస జగన్, పాలకూరి వెంకన్న , నాతి సురేష్ తదితరులు ఉన్నారు.